PRAJASAKTI Regd.No. 15795/68

సిటీ◆

ప్రజాశక్తి

ప్రతి అక్షరం ప్రజల పక్షం

Published from Vijayawada, Visakhapatnam, Kurnool, Tirupathi, Rajahmundry, Srikakulam, Ongole and Ananthapuramu

సంపుటి : 43 సంచిక : 252 | విజయవాడ, బుధవారం 17 ఏప్రిల్ 2024 | 10 + 8 పేజీలు వెల : 5.50

Vol No | Vijayawada, Wednesday 17 April 2024 | Rs

విద్వేషాలు రెచ్చగొడుతున్నారు

- మోడీపై చర్యలు తీసుకోండి
- ఎన్నికల సంఘానికి ఏచూరి లేఖ

9

వంద రోజుల్లో పారిస్ ఒలింపిక్స్

- ఏథెన్స్‌లో వెలిగిన విశ్వక్రీడల టార్చ్

8

ఎన్నికల ప్రణాళికను విడుదల చేస్తున్న సిపిఎం నేతలు

ప్రజల ఎజెండా కావాలి

- సిపిఎం ఎన్నికల ప్రణాళిక విడుదల
- బిజెపితో అంటకాగుతున్న టిడిపి, జనసేన, వైసిపిలకు 14 ప్రశ్నలు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

సార్వత్రిక ఎన్నికల్లో ప్రజల ఎజెండా చర్చనీయాంశం కావాలని, దాని కోసమే తమ పార్టీ పోరాడుతోందని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు అన్నారు. సిపిఎం కేంద్ర, రాష్ట్ర ఎన్నికల ప్రణాళికలను ఆయన పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వై.వెంకటేశ్వరరావు, వి.వెంకటేశ్వర్లు, రాష్ట్ర కమిటీ సభ్యులు దడాల సుబ్బారావు, జె.జయరాం, కె.హరికిషోర్‌తో కలిసి మంగళవారం విడుదల చేశారు. అనంతరం మాట్లాడుతూ రాష్ట్రంలో వైసిపి, టిడిపి, జనసేన పార్టీలు ప్రజల సమస్యలను ఎజెండా చేయడానికి సిద్ధంగా లేవన్నారు. ప్రజల మధ్య ఉద్రేకాలు రెచ్చగొట్టి రాళ్లేసుకునే సంస్కృతిని తీసుకొచ్చి కాలం గడుపుతున్నారని విమర్శించారు. రాష్ట్రానికి ద్రోహం చేసిన మతోన్మాద బిజెపితో వైసిపి, టిడిపి - జనసేన కూటమి అంటకాగుతున్నాయని విమర్శించారు. ఈ సందర్భంగా ఆ పార్టీలకు ఆయన 14 ప్రశ్నలు సంధించారు. వాటికి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ పార్టీలన్నీ రాష్ట్ర ప్రజలకు అరచేతిలో వైకుంఠం చూపిస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. సిఎఎపై రాష్ట్ర ప్రజల్లో తీవ్ర ఆందోళన నెలకొందని, బిజెపితో పొత్తులో ఉన్న టిడిపి, జనసేన దాన్ని వ్యతిరేకిస్తాయా, బలపరుస్తాయా అని ప్రశ్నించారు. ఈ అంశంపై రానున్న పార్లమెంటు సమావేశాల్లో నిలదీస్తాయో లేదో ప్రజలకు చెప్పాలన్నారు. వైసిపి కూడా సిఎఎకు మద్దతు ఇస్తోందన్నారు. వారి వైఖరిని కూడా స్పష్టం చేయాలన్నారు. కేంద్ర ప్రభుత్వం జమ్ముకాశ్మీర్ హక్కులను కాలరాస్తోందని, ఇండియా వేదిక పార్టీలు జమ్ముకాశ్మీర్ హక్కులను కాపాడతామని చెబుతున్నాయని తెలిపారు. ఇండియా వేదిక పార్టీలను బలపరచాలని ప్రజలను కోరారు. కేంద్ర పాలకులు ఎస్‌సి, ఎస్‌టి సబ్‌ప్లానును రద్దుచేశారని, కనీస మద్దతు ధరల చట్టాన్ని నీరుగార్చారని, కార్మిక హక్కులను కాలరాశారని, గిరిజన ప్రాంత ప్రజల హక్కులను నిర్వీర్యం చేశారని విమర్శించారు. ఇన్ని దుర్మార్గాలు చేస్తున్న బిజెపికి టిడిపి, జనసేన, వైసిపి ఎందుకు అంటకాగుతున్నాయో ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రశ్నించిన నాయకులపై ఇడి, సిబిఐ, ఐటి విభాగాలతో దాడులు చేయిస్తున్నాయని విమర్శించారు. పుల్వామా ఘటన వాస్తవాలను వెల్లడించిన సత్యపాల్ మాలిక్‌పై ఇడి కేసు నమోదు చేసిందని పేర్కొన్నారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వై.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్రానికి అన్యాయం చేసిన బిజెపి వెంట తిరుగుతున్న టిడిపి, జనసేన, వైసిపిని ఎందుకు గెలిపించాలో సమాధానం చెప్పాలన్నారు. ఉద్యోగులకు అన్యాయం చేస్తున్న సిపిఎస్ రద్దు విషయంలో మూడు పార్టీల వైఖరి ఏమిటో చెప్పాలన్నారు. విశాఖ ఉక్కును ప్రైవేటీకరిస్తున్నారని, షరతులు విధించి ఆస్తిపన్ను పెంచుతున్నారని, విద్యుత్ భారాలు మోపుతున్నారని మిగతా 7లో

దండకారణ్యంలో దమనకాండ

పోలీస్ కాల్పుల్లో 29 మంది మావోయిస్టులు మృతి • మృతుల్లో అగ్రనేత శంకరరావు?

దండకారణ్యం మరోసారి నెత్తురోడింది. మావోయిస్టుల ఏరివేత పేరుతో కేంద్రంలోను, రాష్ట్రంలోని బిజెపి ప్రభుత్వాలు సంయుక్తంగా చేపట్టిన ఈ ఆపరేషన్ పెద్దయెత్తున రక్తపాతానికి దారి తీసింది. గత కొంత కాలంగా ఈ ప్రాంతం ఎన్‌కౌంటర్లతో గజగజ వణుకుతోంది. దండకారణ్యం ఖాకీల అరణ్యంగా మారిపోయింది. కూంబింగ్ ఆపరేషన్లతో గిరిజనులపై నిర్బంధం తీవ్రతరమైంది. మరో మూడు రోజుల్లో ఇక్కడ పార్లమెంటు ఎన్నికలు జరగనున్న తరుణంలో 29 మంది మావోయిస్టులను ఎన్‌కౌంటర్ చేయడం గమనార్హం. మృతుల్లో మావోయిస్టు అగ్రనేత శంకరరావు కూడా ఉన్నట్లు ధ్రువీకరించని వార్తలను బట్టి తెలుస్తోంది. ఆయన తలపై రూ.25 లక్షల రివార్డు ఉంది. ఇది ఎన్‌కౌంటరేనని, బిఎస్ఎఫ్ ఇన్‌స్పెక్టర్‌తో సహా ముగ్గురు జవాన్లకు గాయాలయ్యాయని ఈ ఆపరేషన్ నిర్వహించిన భద్రతా దళాల అధికారులు చెబుతున్నారు. మావోయిస్టులను పట్టుకుని కాల్చేసి ఎన్‌కౌంటర్‌గా చిత్రిస్తున్నారని మానవ హక్కుల, పౌరసంఘాల కార్యకర్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

రాయ్‌పూర్: వరుస ఎన్‌కౌంటర్లతో దద్దరిల్లుతున్న దండకారణ్యంలో మంగళవారం మరో భారీ ఎన్‌కౌంటర్ చోటు చేసుకుంది. ఈ ఎన్‌కౌంటర్‌లో 29 మంది మావోయిస్టులు చనిపోయారు. ముగ్గురు జవాన్లకు గాయాలయ్యాయి. బస్తర్‌లో ఈ నెల 19న, కాంకేర్‌లో 26న పోలింగ్ జరగనుండగా ఎన్నికల బందోబస్తు కోసం 60 వేల మంది భద్రతా సిబ్బందిని ఈ ప్రాంతంలో మోహరించారు. ఇంటెలిజెన్స్ నివేదికల ఆధారంగా సరిహద్దు భద్రతా దళం (బీఎస్ఎఫ్), జిల్లా రిజర్వ్ గార్డ్ (డీఆర్‌జీ) బృందాలు సంయుక్తంగా గాలింపు చర్యలు చేపట్టాయని, కూంబింగ్ నిర్వహిస్తుండగా మావోయిస్టులు కాల్పులు జరిపారని, దీంతో తమ దళాలు ఎదురుకాల్పులు జరిపాయని బీఎస్ఎఫ్ ఇన్‌స్పెక్టర్ జనరల్ సుందర్‌రాజ్ తెలిపారు. ఆయన ఇక్కడ మీడియాతో మాట్లాడుతూ సంఘటనా స్థలాన్ని పరిశీలించగా 29 మంది మావోయిస్టుల మృతదేహాలు లభ్యమయ్యాయని చెప్పారు. ఎన్‌కౌంటర్ స్థలంలో పెద్ద ఎత్తున ఆయుధాలు, పేలుడు పదార్థాలు కూడా లభ్యమయ్యాయని తెలిపారు. ఎదురు కాల్పుల్లో గాయపడిన జవాన్లకు ప్రమాదమేమీ మిగతా 7లో

శంకరరావు (ఫైల్‌ఫొటో)

ఘోర రోడ్డు ప్రమాదం

- ఐదుగురు వలస కార్మికులు దుర్మరణం

• లోపలి పేజీలో..•

ఎంఎల్‌సి తోట త్రిమూర్తులుకు 18 నెలల జైలు

మరో ఎనిమిది మందికీ ఇదే శిక్ష • దళితులకు శిరోముండనం కేసులో 28 ఏళ్ల తరువాత తీర్పు

ప్రజాశక్తి- విశాఖ లీగల్ రిపోర్టర్, రామచంద్రపురం

డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా రామచంద్రాపురం మండలం వెంకటాయపాలెం గ్రామానికి చెందిన దళిత యువకులను బంధించి శిరోముండనం చేసిన, చిత్రహింసలకు గురి చేసిన కేసులో నేరం రుజువైంది. ఎంఎల్‌సి తోట త్రిమూర్తులు సహా తొమ్మిది మంది నిందితులకు 18 నెలలు జైలు శిక్షతో పాటు మొత్తంగా రూ.3.78 లక్షల జరిమానా విధిస్తూ విశాఖపట్నం జిల్లా షెడ్యూల్ తెగల, కులాల కేసుల విచారణ ప్రత్యేక న్యాయస్థానం న్యాయమూర్తి లాలం శ్రీధర్ మంగళవారం మిగతా 2లో

శిరోముండనం బాధితులు (ఫైల్ ఫొటో), కోర్టు నుంచి బయటకు వస్తున్న ఎంఎల్‌సి త్రిమూర్తులు

'అనన్య' విజయం

- పాలమూరు బిడ్డకు మూడో ర్యాంకు
- సివిల్స్‌లో మెరిసిన తెలుగు తేజాలు
- 2023 ఫలితాలు వెల్లడి
- ఆదిత్య శ్రీవాత్సవకు టాప్ ర్యాంక్

అనన్య రెడ్డి

మేరుగు కౌశిక్

న్యూఢిల్లీ : సివిల్స్‌లో ఈ ఏడాది కూడా తెలుగు తేజాలు మెరిశారు. తొలి ప్రయత్నంలోనే సొంత ప్రణాళికతో పట్టుదలతో పాలమూరు బిడ్డ దొనూరు అనన్య రెడ్డి టాప్ 10లో మూడో ర్యాంకు సాధించి సత్తా చాటారు. అలాగే నందల సాయికిరణ్ (27), మేరుగు కౌశిక్ (82) టాప్ 100లో చోటు దక్కించుకొని తెలుగు ఖ్యాతిని ఇనుమడింపజేశారు. వీరితో పాటు ఉభయ తెలుగు రాష్ట్రాలకు చెందిన పలువురు ఈ ఏడాది సివిల్స్‌లో విజయదుందుభి మోగించారు.

సివిల్ సర్వీసెస్ మెయిన్స్- 2023 ఫలితాలను కేంద్ర యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (యుపిఎస్‌సి) మంగళవారం ప్రకటించింది. ఆదిత్య శ్రీవాత్సవకు మొదటి ర్యాంక్, రెండో ర్యాంక్‌ను అనిమేష్ ప్రధాన్ సొంతం చేసుకోగా, మూడో ర్యాంక్‌ను మహబూబ్‌నగర్‌కు చెందిన దొనూరు అనన్య రెడ్డి సాధించారు. పరీక్షలు రాసిన అభ్యర్థులు యుపిఎస్‌సి వెబ్‌సైట్లో తమ ఫలితాలను చూసుకోవచ్చు. పరీక్షల ద్వారా మొత్తం 1,016 అభ్యర్థులను కేంద్ర ప్రభుత్వానికి చెందిన వివిధ సర్వీసులకు సిఫార్సు చేయడం జరుగుతుందని యుపిఎస్‌సి తెలిపింది. వీరిలో 115 మంది ఆర్థికంగా బలహీన వర్గాలు, 303 మంది ఒబిసి, 165 మంది ఎస్‌సి, 86 మంది ఎస్‌టి అభ్యర్థులు . మిగిలిన 347 మంది జనరల్ కేటగిరికి చెందినవారు. తొలి 25 ర్యాంకులు సాధించినవారిలో 10 మంది మహిళలు, 15 మంది పురుషులు. పీకే సిద్ధార్థ్ రామ్‌కుమార్ (4), రుహాని (5), సృష్టి దబాస్ (6), అన్‌మోల్ రాఠోర్ (7), ఆశీష్ కుమార్ (8), నౌషీన్ (9), ఐశ్వర్యం ప్రజాపతి (10) ర్యాంకుల్లో నిలిచారు.

సివిల్స్‌లో మెరిసిన తెలుగు తేజాలు వీరే..

దోనూరు అనన్య రెడ్డి మూడో ర్యాంకుతో సత్తా చాటగా.. నందల సాయికిరణ్ 27, మేరుగు కౌశిక్ 82, పెంకీసు ధీరజ్‌రెడ్డి 173, జి.అక్షయ్ దీపక్ 196, గణేశ్న భానుశ్రీ లక్ష్మీ అన్నపూర్ణ 198, నిమ్మనపల్లి ప్రదీప్ రెడ్డి 382, బన్న వెంకటేశ్ 467, కడుమూరి హరిప్రసాద్ రాజు 475, పూల ధనుష్ 480, కె.శ్రీనివాసులు 526, నెల్లూరు సాయితేజ 558, కిరణ్ సాయింపు 568, మర్రిపాటి నాగభరత్ 580, పోతుపురెడ్డి భార్గవ్ 590, వద్యావత్ యశ్వంత్ నాయక్ 627, కె.అర్పిత 639, ఐశ్వర్య నెల్లిశ్యామల 649, సాక్షి కుమారి 679, చౌహాన్ రాజ్‌కుమార్ 703, గాదె శ్వేత 711, వి.ధనుంజయ్ కుమార్ 810, లక్ష్మీ బానోతు 828, ఆదా సందీప్ కుమార్ 830, జె.రాహుల్ 873, హనిత వేములపాటి 887, కె.శశికాంత్ 891, కెసారపు మీన 899, రావూరి సాయి అలేఖ్య 938, గోవద నవ్యశ్రీ 995 ర్యాంకుల్లో మెరిశారు.

ఏలూరు డిప్యూటీ కలెక్టర్‌కు 198వ ర్యాంకు

పశ్చిమగోదావరి జిల్లా కాళ్ల మండలం సీసలి గ్రామానికి చెందిన గణేశ్న భాను శ్రీలక్ష్మీ అన్నపూర్ణ ప్రత్యూష ఏలూరు జిల్లా డిప్యూటీ కలెక్టర్‌గా పని చేస్తున్నారు. సివిల్స్ ఫలితాల్లో 198వ మిగతా 7లో

ప్రభుత్వ సలహాదారులూ ఎన్నికల కోడ్ పరిధిలోకే..

- ఎన్నికల కమిషన్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ప్రభుత్వ ఖజానా నుంచి వేతనం తీసుకుంటున్న ప్రభుత్వ సలహాదారులందరికీ ఎన్నికల ప్రవర్తనా నియమావళి వర్తిస్తుందని కేంద్ర ఎన్నికల సంఘం స్పష్టం చేసింది. కార్యనిర్వాహక ఉత్తర్వులతో నియమితులై కేబినెట్ మంత్రి హోదాలో ఉంటూ రాష్ట్ర ప్రభుత్వ ఏకీకృత నిధి నుంచి వేతనాలు పొందుతున్న రాష్ట్రంలోని 40 మంది ప్రభుత్వ సలహాదారులకు ఎన్నికల కోడ్ వర్తింపజేస్తూ భారత ఎన్నికల సంఘం మంగళవారం ఆదేశాలు జారీ చేసింది. ప్రభుత్వ సలహాదారులకు సంబంధించి కమిషన్‌కు అనేక ఫిర్యాదులు అందాయని, నిర్దేశిత పనికి బదులుగా వారు రాజకీయ ప్రచారం చేస్తున్నారని, ప్రతిపక్షాలను విమర్శిస్తూ విలేకరుల సమావేశాలు నిర్వహిస్తున్నారని కమిషన్ గుర్తించినట్లు పేర్కొంది. కమిషన్ ఆదేశాలను ఉల్లంఘిస్తే తీవ్ర పరిణామాలుంటాయని, చట్టానికి లోబడి కఠిన చర్యలు తీసుకుంటామని ఎన్నికల కమిషన్ స్పష్టం చేసింది.

వేమన వర్సిటీలో పిజి విద్యార్థిని ఆత్మహత్య

ప్రజాశక్తి- కడప అర్బన్/రాజంపేట అర్బన్

యోగి వేమన యూనివర్సిటీలో పిజి బయో టెక్నాలజీ ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థిని సుల్తానా (22) ఆత్మహత్య చేసుకున్నారు. మంగళవారం మధ్యాహ్నం 12 గంటల ప్రాంతంలో ఈ సంఘటన చోటుచేసుకుంది. తోటి విద్యార్థినుల కథనం ప్రకారం... తరగతులు జరుగుతుండగా సుల్తానా మధ్యలో హాస్టల్‌కు వచ్చేశారు. ఆ తర్వాత తోటి విద్యార్థినులు హాస్టల్‌కు వచ్చే చూడగా ఉరి వేసుకొని ఫ్యానుకు వేలాడుతూ ఆమె కనిపించడంతో వార్డెన్ దృష్టికి తీసుకెళ్లారు. ఆత్మహత్యకు కారణాలు తెలియాల్సి ఉంది. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం రిమ్స్‌కు పోలీసులు తరలించారు. సుల్తానా స్వస్థలం కదిరి. ఆమె తండ్రి సౌదీలో ఉంటున్నారు. తల్లి గృహిణి. పోస్ట్‌మార్టం అనంతరం మృతదేహాన్ని కుటుంబసభ్యులకు అప్పగించారు. హాస్టల్ వార్డెన్ ఫిర్యాదు మేరకు పెండ్లిమర్రి పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

న్యాయం జరిగే వరకూ ఉద్యమం

అన్నమయ్య జిల్లా రాజంపేట అన్నమాచార్య ఇంజనీరింగ్ కళాశాలలో సోమవారం అనుమానాస్పదంగా మృతి చెందిన బిటెక్ ప్రథమ సంవత్సరం విద్యార్థిని రీను మహంక్ కుటుంబానికి న్యాయం జరిగే వరకూ ఉద్యమిస్తామని విద్యార్థి సంఘాల నాయకులు హెచ్చరించారు. విద్యార్థిని మృతిపై సమగ్ర విచారణ చేయించాలని డిమాండ్ చేస్తూ ఎస్ఎఫ్ఐ, పిడిఎస్‌యు,

టిఎన్ఎస్ఎఫ్, ఎబివిపి విద్యార్థి సంఘాల నాయకులు మంగళవారం కడప-చెన్నై రహదారి నుంచి ర్యాలీగా అన్నమాచార్య కళాశాల వద్దకు చేరుకొని ఆందోళన చేపట్టారు. కళాశాల ప్రధాన గేట్లు మూసివేయడంతో అక్కడే బైఠాయించి యాజమాన్యం బయటకు రావాలని నినాదాలు చేశారు. దీంతో, కళాశాల వైస్ చైర్మన్ చొప్పా యల్లారెడ్డి, ప్రిన్సిపల్ అక్కడికి వచ్చి విద్యార్థి సంఘాల నాయకులతో వాగ్వివాదానికి దిగారు. మృతి చెందిన విద్యార్థిని కుటుంబానికి రూ.50 లక్షలు ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని, మృతిపై సమగ్ర విచారణ చేపట్టాలని కోరిన వారిపై కళాశాల యాజమాన్యం దౌర్జన్యానికి పాల్పడింది. దీంతో, ఉద్రిక్తత నెలకొంది. పోలీసులు రంగ ప్రవేశం చేశారు. న్యాయం జరిగే వరకూ ఇక్కడి నుంచి కదిలేది లేదని విద్యార్థి సంఘాల నాయకులు తేల్చి చెప్పాయి. ప్రస్తుతం చైర్మన్ అందుబాటులో లేరని, ఆయనతో మాట్లాడి రెండు రోజుల్లో న్యాయం చేస్తామని వైస్ చైర్మన్ హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు.

రేపటి నుంచి నామినేషన్లు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

నామినేషన్ల పర్వం గురువారం నుండి రాష్ట్రంలో ప్రారంభం కానుంది. గురువారం ఉదయం కేంద్ర ఎన్నికల సంఘం ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేయనుంది. ఆ వెంటనే నామినేషన్ల స్వీకరణ ప్రారంభం అవుతుంది. 25వ తేదీ వరకు నామినేషన్లు దాఖలు చేసుకోవచ్చు. 26న నామినేషన్ల పరిశీలన ఉంటుంది. 29న నామినేషన్ల ఉపసంహరణకు చివరి తేది. మే 13న రాష్ట్రంలోని అన్ని పార్లమెంట్/ అసెంబ్లీ స్థానాలకు ఒకేసారి ఎన్నికలు జరగనున్నాయి.

సిఎస్, డిజిపిపై చర్యలు తీసుకోండి

- ఇసికి ఎన్‌డిఎ కూటమి నేతల ఫిర్యాదు

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

అధికార యంత్రాంగాన్ని రాష్ట్రంలోని వైసిపి ప్రభుత్వం దుర్వియోగం చేస్తోందని ఎన్‌డిఎ కూటమి నేతలు ఆరోపించారు. ఈ మేరకు మంగళవారం నాడిక్కడ కేంద్ర ఎన్నికల సంఘం (సిఇసి) ప్రధాన కమిషనర్ రాజీవ్ కుమార్‌ను ఎన్‌డిఎ నేతలు అరుణ్ సింగ్, జివిఎల్ నరసింహారావు (బిజెపి), కనక మేడల రవీంద్రకుమార్ (టిడిపి), నాదెండ్ల మనోహర్ (జనసేన) కలిసి వినతిపత్రం అందజేశారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సిఎస్) జవహర్ రెడ్డి, డిజిపి రాజేంద్రనాథ్ రెడ్డి, ఇంటెలిజెన్స్ చీఫ్ పిఎస్ ఆర్ అంజనేయులు, ఎస్‌పి రిశాంత్ రెడ్డి, ఎపి బేవరేజస్ కార్పొరేషన్ ఎమ్‌డి వాసుదేవరెడ్డి, టిటిడి ఇఒ ధర్మారెడ్డిపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేశారు.

ఏ పార్టీ అధికారంలో ఉంటే అందులోకి...

- తప్పించుకునేందుకు కప్పదాట్లు
- తోట త్రిమూర్తులుకు నాడు టిడిపి అండ
- నేడు వైసిపి సర్కారులో ఎంఎల్‌సి పదవి, మండపేట టికెట్

ప్రజాశక్తి- రాజమహేంద్రవరం

శిరోముండనం కేసు నుంచి తప్పించుకునేందుకు తోట త్రిమూర్తులు ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీలో చేరి పదవులను అనుభవిస్తూ కేసును నీరుగార్చేందుకు ప్రయత్నాలు చేశారు. టిడిపి ప్రభుత్వ హయాంలో ఈ ఘటన జరిగింది. నాడు ఆయన ఎంఎల్‌ఎగా ఉన్నారు. బాధితులకు న్యాయం చేయాల్సిన నాటి టిడిపి సర్కారు అందుకు విరుద్ధంగా తోటకు కొమ్ముకాసింది. కేసును ఎత్తివేస్తూ ఏకంగా జిఒ జారీ చేసింది. దీంతో రాష్ట్ర వ్యాప్తంగా దళితులు ఉద్యమించారు. అప్పటి న్యాయవాది బొజ్జా తారకం బాధితుల పక్షాన హైకోర్టులో రిట్ వేశారు. ప్రభుత్వ జిఒను రద్దు చేయించారు. అనంతరం కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చింది. పదేళ్ల పాటు సాగిన కాంగ్రెస్ పాలనలో బాధితుల తరపున పబ్లిక్ ప్రాసిక్యూటర్ (పిపి)ని నియమించింది.

కేసు వేగం పుంజుకుంది. మళ్లీ టిడిపి ప్రభుత్వం రావడంతో కాంగ్రెస్ ప్రభుత్వం నియమించిన పిపిని తొలగించింది. బాధితులు, దళిత సంఘాలు కోర్టును ఆశ్రయించాయి. కేసు కోర్టులో ఉండగా అప్పటి టిడిపి ప్రభుత్వంలో ఎంఎల్‌ఎగా ఉన్న తోట త్రిమూర్తులు సర్కారు సాయంతో మరో పిపిని నియమించేలా పలుకుబడిని ఉపయోగిం చారు. తదనంతరం వైసిపి సర్కారు వచ్చింది. వచ్చిన నెలలోనే శిరోముండనం బాధితులకు కులధ్రువీకరణ పత్రాలు ఇవ్వాలని ఆదేశాలిచ్చి త్రిమూర్తులును తనవైపు తిప్పుకుంది. పార్టీలో చేర్చుకోవడమే కాకుండా ఎంఎల్‌సి పదవి కూడా ఇచ్చింది. ప్రస్తుతం త్రిమూర్తులుకు మండపేట ఎమ్మెల్యే టికెట్‌ను వైసిపి ఇచ్చి సార్వత్రిక ఎన్నికల బరిలో నిలిపింది. ఈ తీర్పు నేపథ్యంలో వైసిపి సర్కారు ఎలా స్పందిస్తుందో చూడాలి.

సమ్మెకాలపు ఒప్పందాలను అమలు చేయాలి

- సమగ్ర శిక్షా కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ ఎంప్లాయీస్ ఫెడరేషన్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్రంలోని సమగ్ర శిక్షాలో పనిచేస్తున్న కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులతో రాష్ట్ర ప్రభుత్వం సమ్మె విరమణ సందర్భంగా చేసు కున్న ఒప్పందాలను తక్షణం అమలు చేయా లని ఆంధ్రప్రదేశ్ సమగ్ర శిక్షా కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ డిమాండ్ చేసింది. ఈ మేరకు స్కూల్ ఎడ్యుకేషన్ ప్రిన్సిపల్ సెక్రటరీకి ఫెడరేషన్ రాష్ట్ర గౌరవాధ్యక్షులు ఎవి నాగేశ్వరరావు, అధ్యక్షులు బి కాంతారావు వినతిపత్రం అంద జేశారు. ఈ ఏడాది జనవరి 10న విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ సమక్షంలో జరిగిన ఒప్పందాలను అమలు చేసేందుకు చర్యలు తీసుకోవాలని వారు కోరారు.

చంద్రబాబుపై చర్యలు తీసుకోండి

- ఇసికి వైసిపి ఫిర్యాదు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన టిడిపి అధినేత చంద్రబాబుపై చర్యలు తీసుకోవాలని వైసిపి డిమాండ్ చేసింది. ఈ మేరకు మాజీ మంత్రి రావెల కిశోర్‌బాబు, ఎమ్మెల్సీ కల్పలతారెడ్డి, వైసిపి గ్రీవెన్స్ సెల్ కార్యదర్శి నారాయణమూర్తి మంగళవారం రాష్ట్ర సచివాలయంలో సిఇఒ ముఖేష్‌కుమార్ మీనాను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ నెల 15న ఎన్నికల ప్రచారంలో భాగంగా పలాస, రాజాంలో జరిగిన బహిరంగ సభల్లో చంద్రబాబు ఎన్నికల నిబంధనావళికి విరుద్ధంగా ప్రసంగాలు చేశారని పేర్కొన్నారు. అలాగే రాష్ట్రంలో ఎలాంటి సహేతుకమైన ఆధారాలు లేకుండా కొంత మంది ఉపాధ్యాయులు, ఉద్యోగులపై ఫిర్యాదులు చేస్తున్నారని, అటువంటి ఫిర్యాదులను పట్టించుకోవద్దని ఎమ్మెల్సీ కల్పలతారెడ్డి మరో వినతిని రాష్ట్ర ఎన్నికల సంఘానికి అందజేసింది.

ఎన్నికలపై ప్రతిరోజూ నివేదికలు

- అధికారులకు ఇఒ ముఖేష్‌కుమార్ మీనా ఆదేశం

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో



ఎన్నికల ప్రక్రియ నిర్వహణకు జిల్లాల ఎన్నికల అధికారులు సిద్ధంగా ఉండాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్‌కుమార్ మీనా ఆదేశించారు. ఎన్నికలను శాంతియుతంగా, స్వేచ్ఛగా, న్యాయబద్ధంగా నిర్వహించడంతోపాటు ప్రతిరోజూ నివేదికలను పంపేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. సచివాలయంలోని ఆయన ఛాంబర్ నుంచి అన్ని జిల్లాల ఎన్నికల అధికారులతో మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా సిఇఒ మాట్లాడుతూ.. ప్రతిరోజూ నివేదికలను ఇసిఐకి పంపించాల్సి ఉంటుందని అన్నారు. ఓటర్ల గుర్తింపు కార్డుల పంపిణీపై ప్రత్యేక దృష్టి సారించాలని, కార్యాలయాల్లో కానీ, పోస్టాఫీసుల్లో కానీ ఎపిక్ కార్డులు ఏమాత్రం పెండింగ్ లేకుండా చూడాలన్నారు. సి-విజిల్ ఫిర్యాదులను సంతృప్తికర స్థాయిలో డిఇఒలు పరిష్కరిస్తున్నారని ఆయన అభినందించారు. నగదు, లిక్కరు వంటి వాటి అక్రమ రవాణాను నియంత్రించడం, స్వాధీనం చేసుకోవడంలోనూ మంచి ప్రగతిని కనబరుస్తున్నారన్నారు. కోనసీమ, పల్నాడు, ప్రకాశం, శ్రీసత్యసాయి, పశ్చిమగోదావరి వంటి జిల్లాలు ఈ విషయంలో చాలా వెనుకబడి ఉన్నాయన్నారు. కౌంటింగ్ సెంటర్లకు పరిశీలకులను నియమించే విషయంలో ఇసిఐ మార్గదర్శకాలు పాటించాలని సిఇఒ ఆదేశించారు. అదనంగా కావాల్సిన పరిశీలకులు, ఎఆర్‌ఒల ప్రతిపాదనలను సాధ్యమైనంత త్వరితగతిన పంపాలని, పోలింగ్ ప్రక్రియ, కేంద్రాలు, వెబ్ క్యాస్టింగ్ ద్వారా గరిష్ట స్థాయిలో కవర్ అయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సమావేశంలో అన్ని జిల్లాల ఎన్నికల అధికారులు, అదనపు సిఇఒ పి కోటేశ్వరరావు, జాయింట్ సిఇఒ ఎ వెంకటేశ్వర రావు, డిప్యూటీ సిఇఒ కె విశ్వేశ్వరరావు పాల్గొన్నారు.

రాజకీయ ప్రకటనలకు అనుమతి తప్పనిసరి

పోలింగ్ రోజు, పోలింగ్‌కు ముందు రోజు రాష్ట్ర, జిల్లా స్థాయిలో ఎమ్‌సిఎమ్‌సి కమిటీల ముందస్తు అనుమతి లేకుండా ప్రింట్ మీడియాలో ఎలాంటి ప్రకటనలను ప్రచురించకూడదని ఐఅండ్‌పిఆర్ కమిషనరు తుమ్మా విజయ్‌కుమార్ రెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు మంగళవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. సార్వత్రిక ఎన్నికల సందర్భంగా గతంలో ప్రింట్ మీడియాలో అభ్యంతరకరమైన, తప్పుదారి పట్టించే ప్రకటనలు ప్రచురితమైనట్లు ఎలక్షన్ కమిషన్ దృష్టికి వచ్చినట్లు ఆయన పేర్కొన్నారు. రాష్ట్రంలోని అన్ని రాజకీయ పార్టీలు, పోటీలో ఉన్న అభ్యర్థులు, వార్తా పత్రికలు ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకోవాలన్నారు. ప్రకటనల విషయంలో ఎమ్‌సిఎమ్‌సి కమిటీల నుంచి ముందస్తు అనుమతి తీసుకున్న తర్వాతనే మీడియాలో ప్రకటనలు ప్రచురించి కమిషన్‌కు సహకరించాలని కోరారు.

తోట త్రిమూర్తులును దోషిగా తేల్చడంపై సిపిఎం హర్షం

కఠిన శిక్ష పడేలా చూడాలి : వి.శ్రీనివాసరావు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

శిరోముండనం కేసులో తోట త్రిమూర్తులును దోషిగా ఎస్‌సి, ఎస్‌టి ప్రత్యేక కోర్టు నిర్ధారించడం పట్ల సిపిఎం రాష్ట్ర కమిటీ హర్షం వ్యక్తం చేసింది. అయితే విధించిన శిక్ష పట్ల అసంతృప్తి వ్యక్తం చేసింది. ఈ మేరకు ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వి. శ్రీనివాసరావు మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. 28 సంవత్సరాల క్రితం సభ్య సమాజం సిగ్గుతో తలదించుకునే విధంగా జరిగిన ఈ అనాగరికమైన దాడిపై ఎస్‌సి, ఎస్‌టి ప్రత్యేక కోర్టులోనే తీర్పు ఇంత ఆలస్యంగా వచ్చిందంటే ఇక దళితుల పరిస్థితి ఏమిటో అర్థం చేసుకోవచ్చని ఆయన పేర్కొన్నారు. ఆలస్యమైనా పూర్తిస్థాయి న్యాయం జరగకపోవడం పట్ల విచారం వ్యక్తం చేశారు. తోట త్రిమూర్తులు కేసులో దళితులకు కోర్టులో న్యాయం జరిపించ డంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. ప్రభుత్వం దీనిపై అప్పీలుకు వెళ్లి ఇప్పటికైనా కఠినశిక్ష ఖరారయ్యే విధంగా ప్రయత్నం చేయాలని కోరారు.

అధికారాన్ని అడ్డం పెట్టుకొని దళితులపై జరిగే ఇలాంటి నీచమైన అకత్యాలను ప్రతి ఒక్కరూ ఖండించాలని కోరారు. ఇటువంటి దారుణాలు జరగకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వ యంత్రాంగంపై ఉందని తెలిపారు. ఇందుకు భిన్నంగా చట్ట విరుద్ధంగా ప్రభుత్వం, పోలీసులు నిర్లక్ష్యంగా సరైన సాక్ష్యాధారాలు సేకరించకుండా, వ్యవహరిస్తున్నందువల్లే సాక్షులను బెదిరించి, ఎదురు కేసులు పెట్టి రకరకాల పద్ధతుల్లో లొంగదీసుకుని శిక్షలు పడకుండా పెత్తందారులు చూస్తున్నారని తెలిపారు. ఎమ్మెల్సీ అనంతబాబు ఒక దళితుడిని హత్య చేసి ఈరోజు దర్జాగా బెయిల్ మీద తిరగటమే కాకుండా ఎన్నికల్లో ప్రత్యర్థులను బెదిరించడం, అక్రమాలు చేయడం, అధికార దుర్వినియోగానికి పాల్పడటం వంటి చర్యలకు దిగుతున్నారని విమర్శించారు. దళిత ఉద్ధరణ గురించి మాటలు చెప్పడం కాకుండా చేతల్లో చట్టాలను కఠినంగా అమలు చేయడం ద్వారా వారికి అండగా నిలబడతామని నిరూపించాల్సిన బాధ్యత ప్రభుత్వం పై ఉందని పేర్కొన్నారు.

దళితుల మనోధైర్యం దెబ్బతీసేలా ఉంది: కెవిపిఎస్ రాష్ట్ర కమిటీ

దళితుల శిరోముండనం కేసులో తోట త్రిమూర్తులును కఠినంగా శిక్షించాల్సిపోయి 18 నెలల జైలుశిక్ష, రెండు లక్షల యాభైవేల రూపాయల జరిమానా విధించడం దళితుల మనోధైర్యం దెబ్బతీసేదిగా ఉందని కెవిపిఎస్ రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఒ నల్లప్ప, ఆండ్ర మాల్యాద్రి పేర్కొన్నారు. కోర్టు విధించిన తీర్పు పట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు. 28 సంవత్సరాల క్రితం అమానవీయ రీతిలో జరిగిన ఘటనలో ఇప్పుడు తూతూ మంత్రంగా శిక్ష పడటం సరైంది కాదని, కఠిన శిక్ష పడాలని కోరారు. 27 సంవత్సరాలపాటు ఓపికగా పోరాడిన వెంకటాయపాలెం దళితులకు కెవిపిఎస్ అభినందనలు తెలిపింది.

తీర్పుపై దళిత సంఘాల హర్షం

రామచంద్రపురంలో అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేస్తున్న దళితులు

ప్రజాశక్తి- యంత్రాంగం

శిరోముండనం కేసులో ప్రధాన నిందితుడు తోట త్రిమూర్తులుకు శిక్షను విధిస్తూ తీర్పు ఇవ్వడంపై దళితులు, దళిత సంఘాలు హర్షం వ్యక్తం చేశాయి. డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా రామచంద్రపురంలో అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం నిర్వహించాయి. అనంతరం విలేకర్లతో దళిత సంఘాల నాయకులు మాట్లాడుతూ కోర్టు తీర్పుకు నైతిక బాధ్యత వహించి ఎంఎల్‌సి పదవికి తోట త్రిమూర్తులు వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. దోషులకు పార్టీ టికెట్లు ఇవ్వరాదని ఎన్నికల నిబంధనను వైసిపి అమలు చేసి త్రిమూర్తులుకు టికెట్‌ను రద్దు చేయాలని కోరారు. దళిత నాయకులు గుబ్బల శ్రీనివాసరావు, రేవు నాగేశ్వరరావు, వెంటపల్లి రామకృష్ణ, న్యూ డెమోక్రసీ నాయకులు జనిపెల్ల సత్తిబాబు, దడాల వెంకటరమణ పాల్గొన్నారు.

వైసిపి నుంచి తోట త్రిమూర్తులును సస్పెండ్ చేయాలి : కెవిపిఎస్

తూర్పుగోదావరి జిల్లా నిడదవోలులో కెవిపిఎస్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంచారు. కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి జువ్వల రాంబాబు మాట్లాడుతూ తక్షణమే తోట త్రిమూర్తులును వైసిపి నుంచి బహిష్కరించాలని, ఎంఎల్‌ఎ టికెట్ రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కాకినాడ రూరల్ మండలం ఇంద్రపాలెం వద్ద అంబేద్కర్ విగ్రహానికి కెవిపిఎస్, ప్రజా సంఘాల నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. బెయిల్‌ను రద్దు చేయాలని నినదించారు.

న్యాయస్థానాల పట్ల మరింత నమ్మకం ఏర్పడింది

శిరోముండనం కేసులో నేరస్తులకు శిక్ష పడడం సంతోషంగా ఉంది. నా 20 ఏళ్ల వయసులో ఈ ఘటన జరిగింది. నిందితుడు తోట త్రిమూర్తులు 28 ఏళ్లగా ఈ కేసును వాయిదా వేసుకుంటూ వచ్చారు. ఎట్టకేలకు విశాఖ ప్రత్యేక న్యాయస్థానం నిందితుడిని శిక్షించడం చాలా సంతోషంగా ఉంది. ఈ కేసు విషయంలో ఏ ప్రభుత్వమూ మాకు న్యాయం చేయలేదు. ఉద్యోగాలు ఇస్తామని నమ్మబలికి ముఖం చాటేశాయి. ఆర్థికంగానూ ఆదుకోలేదు. ఐదుగురు బాధితుల్లో ఇటీవల పువ్వల వెంకటరమణ మృతి చెందారు. ఈ తీర్పుతో న్యాయస్థానాల పట్ల మరింత నమ్మకం ఏర్పడింది.

- కనికెళ్ల గణపతి, బాధితుడు, వెంకటాయపాలెం

సరైన న్యాయం జరగలేదు

శిరోముండనం కేసులో బాధితులకు సరైన న్యాయం జరగలేదు. తీర్పు చాలా ఆలస్యమైంది. నేరస్తులు పలు కారణాలతో కేసును వాయిదాలు వేయిస్తూ వచ్చారు. నిందితుడైన తోట త్రిమూర్తులుకు నేడు పాపం పండింది. 28 ఏళ్ల ఈ కేసుకు తెరపడింది. బాధితులకు ఐదు ఎకరాలు భూమి, రూ.5 లక్షల ఎక్స్‌గ్రేషియా అందించాలి.

- రేవు నాగేశ్వరరావు, దళిత ఐక్య పోరాట వేదిక కన్వీనర్, రామచంద్రపురం

ఎంఎల్‌సి నుంచి తక్షణం తప్పించాలి

శిరోముండనం కేసులో ముద్దాయిగా రుజువు కావడంతో ఎంఎల్‌సి తోట త్రిమూర్తులుకు ఎంఎల్‌సి పదవి నుంచి తప్పించాలి. వైసిపి నుంచి బహిష్కరించాలి. ఎంఎల్‌ఎ టికెట్ రద్దు చేయాలి.

- జువ్వల రాంబాబు, కెవిపిఎస్ రాష్ట్ర నాయకులు

రూ.101 కోట్లతో సమ్మర్ స్టోరేజ్ ట్యాంకుల మరమ్మతులు

- ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జవహర్ రెడ్డి

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్రంలోని 1,669 సమ్మర్ స్టోరేజ్ ట్యాంకులను రూ.101 కోట్లతో మరమ్మతులు చేస్తున్నామని, ఆ పనులన్నీ వారం రోజుల్లోపు పూర్తి చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కెఎస్ జవహర్ రెడ్డి ఆదేశించారు. వెలగపూడిలోని సచివాలయం నుంచి తాగునీరు, విద్యుత్, ఉపాధి హామీ పనులపై సంబంధిత శాఖాధికారులతో కలిసి జిల్లా కలెక్టర్లతో మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వేసవి తాగునీటి అవసరాల దృష్ట్యా అన్ని సమ్మర్ స్టోరేజ్ ట్యాంకులనూ పూర్తిగా నీటితో నింపాలని ఆదేశించారు. తాగునీటి ఎద్దడి గల ఆవాసాలకు జూన్ నెలాఖరు వరకు ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేయాలని సూచించారు. తాగునీటి అవసరాల నిమిత్తం ప్రకాశం బ్యారేజ్ నుంచి బందరు, రైవస్, ఏలూరు కాలువలకు, సాగర్ కుడి కాలువ నుంచి పల్నాడు, ప్రకాశం, గుంటూరు, బాపట్ల జిల్లాలకు నీటిని విడుదల చేశామని, వెంటనే అన్ని సమ్మర్ స్టోరేజ్ ట్యాంకులను నీటితో నింపాలన్నారు. ఈ వేసవిలో ఎక్కడా తాగునీటికి ఇబ్బంది రాకుండా తగిన ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఉపాధి హామీ పనులపై సమీక్షిస్తూ.. గత మూడు రోజుల్లో ఉపాధి హామీ రోజువారీ పనులు 11 లక్షల నుంచి 22 లక్షలకు పెరిగాయని చెప్పారు. విద్యుత్ సరఫరాలో ఎక్కడా ఇబ్బందులు తలెత్తకూడదన్నారు.

ఇంధనశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కె విజయానంద్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో ప్రస్తుతం రోజుకు 240 మిలియన్ యూనిట్ల విద్యుత్ వినియోగం జరుగుతోందని, దానికనుగుణంగానే విద్యుత్ సరఫరా చేస్తున్నామని చెప్పారు. గ్రామీణాభివృద్ధిశాఖ ముఖ్యకార్యదర్శి శశిభూషణ్ కుమార్, పంచాయతీరాజ్ కమిషనరు కె కన్నబాబు తదితరులు పాల్గొన్నారు.

ఎంఎల్‌సి తోట త్రిమూర్తులుకు 18 నెలల జైలు

(మొదటిపేజీ తరువాయి)

తీర్పు ఇచ్చారు. ఐపిసి సెక్షన్ 342 ప్రకారం ఆరు నెలలు, 506 ప్రకారం ఆరు నెలలు, రూ.2 వేల జరిమానా, 323 ప్రకారం ఆరు నెలల జైలు, ఎస్‌సి, ఎస్‌టి అట్రాసిటీ చట్టం 313 ప్రకారం 18 నెలల జైలు, రూ.20 వేల చొప్పున జరిమానా, ఐపిసి 310 కింద 18 నెలలు జైలు, రూ.20 వేల చొప్పున జరిమానా విధించారు. ఈ శిక్షలన్నీ ఏకకాలంలో అంటే 18 నెలలు పాటు అనుభవించాలని తీర్పు ఇచ్చారు. మొత్తం జరిమానా సొమ్ములో రూ.1.50 లక్షల చొప్పున శిరోముండనం బాధితులైన దడాల వెంకటరత్నం, కోటి చినరాజులకు చెల్లించాలని తీర్పు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఘటన జరిగిన 28 ఏళ్ల తరువాత తీర్పు వెలువడింది. తీర్పు అనంతరం సస్పెన్షన్ ఆఫ్ సెంటెన్స్ కోసం తోట త్రిమూర్తులు దరఖాస్తు చేసుకోగా, న్యాయమూర్తి పరిశీలించారు.

నెల రోజులు పాటు తాత్కాలికంగా శిక్ష నిలుపుదల చేస్తూ ఆదేశాలు ఇచ్చారు. కోర్టు శిక్ష విధించిన వారిలో తోట త్రిమూర్తులుతో పాటు తోట పెదబాబులు, తోట రాము, తోట పుండరీక్షాక్షుడు, తోట బాబి, దేవళ్ల కిశోర్, తోట శ్రీను, మంచం శ్రీనివాస్, ఆచంట రాంబాబు ఉన్నారు. ఈ కేసులో బాధితుల్లో ఒకరు, సాక్షుల్లో తొమ్మిది మంది, నిందితుల్లో ఒకరు ఇప్పటికే మృతి చెందారు.

ఘటన పూర్వాపరాలు...

ఈ ఘటనపై బాధితుల కథనం ప్రకారం... 1994 ఎన్నికల్లో రామచంద్రపురం నియోజకవర్గం నుంచి తోట త్రిమూర్తులు స్వతంత్ర అభ్యర్థిగా గెలుపొందారు. ఆ సందర్భంగా దళిత యువకులు కొందరు బిఎస్‌పి తరపున పనిచేశారు. తనకు అనుకూలంగా లేనందున త్రిమూర్తులు వారిపై కక్ష పెంచుకొని వేధింపులకు పాల్పడ్డారు. వారిపై ట్రెస్‌పాసింగ్ (అక్రమ చొరబాటు) కేసు నమోదు చేయించారు. ఆ కేసును కొట్టేయడంతో బాలికను వేధించారనే మరో అక్రమ కేసు బనాయించారు. అరెస్టుకు భయపడి దడాల వెంకటరత్నం, కోటి చినరాజు పారిపోయారు. వారిద్దరిని కుటుంబ సభ్యులతో త్రిమూర్తులు వెతికి రప్పించి రామచంద్రపురం మండల వెంకటాయపాలెంలో 1996 డిసెంబర్ 29న శిరోముండనం చేయించారు. దళిత యువకులు చల్లపూడి పట్టాభిరామయ్య, కనికెళ్ల గణపతి, పువ్వల వెంకటరమణలను చిత్రహింసలకు గురిచేశారు. ఈ ఘటనపై జర్నలిస్టు టిఎస్‌ఎన్.రాజు రాసిన వార్త 1997 జనవరి 1న వార్త దినపత్రికలో ప్రచురితమైంది. ఈ వార్త ఆధారంగా అప్పటి ఎస్‌పి ఆదిత్య త్రిపాఠి బాధితులను కలిసి వివరాలు సేకరించి ద్రాక్షారామం పోలీస్ స్టేషన్‌లో తోట త్రిమూర్తులు, ఆయన అనుచరులు తొమ్మిదిమందిపై ఎస్‌సి, ఎస్‌టి అత్యాచార నిరోధక చట్టం ప్రకారం కేసు నమోదు చేశారు. 24 మందిని ప్రత్యక్ష సాక్షులుగా గుర్తించారు. 1997 జనవరి 7న పోలీసులు ప్రధాన నిందితుడు తోట త్రిమూర్తులను అరెస్టు చేశారు. మరుసటి రోజు మిగిలిన నిందితులు కోర్టులో లొంగిపోయారు. 1997 జనవరి 19న ప్రధాన నిందితునిగా తోట త్రిమూర్తులు, మరో తొమ్మిది మందిపై రాజమండ్రి ప్రత్యేక కోర్టులో ఛార్జిషీటు దాఖలైంది. ఈ కేసుకు సంబంధించి అప్పటి టిడిపి ప్రభుత్వం 15 రోజుల్లోనే ఛార్జిషీటు దాఖలు చేయించి, నిందితులకు బెయిల్ ఇప్పించబోయింది. ప్రభుత్వ ఒత్తిడిని గమనించిన న్యాయమూర్తి కేసు విచారణను 27.5.1997 నుంచి 4.6.1997 వరకూ షెడ్యూల్‌ని ఇచ్చారు. నిందితులు 87 రోజుల పాటు రిమాండ్‌లో ఉన్నారు. రాజమండ్రిలోని న్యాయమూర్తిపై తనకు నమ్మకం లేదని త్రిమూర్తులు హైకోర్టుకు ఫిర్యాదు చేసి స్టే తెచ్చుకోవడంతో కేసును విశాఖ ప్రత్యేక కోర్టుకు బదలాయింపు జరిగింది. 1998 మే 3న విశాఖ ప్రత్యేక కోర్టులో కేసు విచారణ మొదలైంది.

కేసు ఎత్తివేసేందుకు అప్పటి టిడిపి ప్రభుత్వం యత్నం

తోట త్రిమూర్తులుపై కేసు ఎత్తివేస్తూ అప్పటి టిడిపి ప్రభుత్వం 1998 ఆగస్టు 22న జిఒ 1796ను జారీ చేసింది. బాధితులు, హక్కుల సంఘాలు హైకోర్టును ఆశ్రయించడంతో ప్రభుత్వాన్ని మందలిస్తూ హైకోర్టు ఈ జిఒను నిలిపేసింది. కేసు విశాఖ నుంచి అమలాపురానికి అనంతరం తిరిగి మళ్లీ విశాఖ కోర్టుకు చేరింది. అనంతరం కాంగ్రెస్ పాలనలో ఈ కేసుకు ప్రత్యేక పిపి రఫీ అహ్మద్ కిద్వాయ్‌ని నియమించింది. దీనిపై నిందితులు హైకోర్టుకు వెళ్లి విచారణను సాగదీశారు. ప్రత్యేక పిపి మధ్యలోనే విరమించుకున్నారు. అనంతరం రెండో పిపిగా జవహర్ అలీ నియమితులయ్యారు. విశాఖ కోర్టు కేసు విచారణకు 5.8.2016 నుంచి 11.8.2016 వరకూ షెడ్యూల్ ఇచ్చింది. బాధితులకు రక్షణ కల్పించలేమంటూ పుష్కరాల సాకుతో ఇన్‌ఛార్జి డిఎస్‌పి, ఇతర అధికారులు కోర్టుకు చెప్పి విచారణను 2016 సెప్టెంబర్ 26కు వాయిదా వేయించారు. ఇదే సమయంలో పిపి జవహర్ అలీని తప్పించారు. దీంతో, బాధితులు హైకోర్టును ఆశ్రయించారు. ఇది హైకోర్టులో పెండింగ్‌లో ఉండగా సలాది శ్రీనివాస్‌ను ప్రత్యేక పిపిగా ప్రభుత్వం ప్రకటించింది. దీనిపై బాధితులు అభ్యంతరం తెలపడంతో హైకోర్టు ప్రస్తుతం వై.సుజాతను పిపిగా నియమించింది.

బాధితులు ఎస్‌సిలు కాదంటూ దొంగ సర్టిఫికెట్లు సమర్పించిన నిందితులు

2017 మే 8న తుది దశ విచారణ మొదలైంది. మిగిలిన సాక్షుల విచారణ, ఇరుపక్షాల వాదనలు పూర్తయ్యాయి. ఈ సమయంలో బాధితులు ఎస్‌సిలు కాదనే కొత్త వాదనను నిందితులు లేవనెత్తారు. మతం మార్చుకున్నట్టుగా దొంగ సాక్ష్యాలు సృష్టించారు.

దీని కోసం స్థానిక రెవెన్యూ యంత్రాంగంపై ఒత్తిడి తెచ్చారు. బాధితులకు కుల ధ్రువీకరణ పత్రాలు జారీ చేయకుండా అడ్డుకున్నారు. దీంతో, బాధితులు హైకోర్టును ఆశ్రయించాల్సి వచ్చింది. చివరికి హైకోర్టు ఆదేశాలతో ఆ పత్రాలు సాధించుకున్నారు. 2024 ఏప్రిల్ 12న తుది తీర్పు ఇవ్వనున్నట్టు ప్రత్యేక కోర్టు ప్రకటించింది. అనంతరం న్యాయమూర్తి సెలవులో ఉండడంతో తీర్పు 16కు వాయిదా వేశారు. మొత్తంగా 148 సార్లు వాయిదా అనంతరం త్రిమూర్తులుపై నేరం రుజువైనట్టు కోర్టు పరిగణించి తుది తీర్పును ఇచ్చింది. బాధితుల్లో పువ్వల వెంకటరమణ దీర్ఘకాలిక వ్యాధితో రెండు నెలల క్రితం, నిందితుల్లో ఒకరైన తలాటం మురళీకృష్ణ 1999లో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు.

ఈ ప్రశ్నలకు జవాబివ్వండి

- టిడిపి-జనసేన, వైసిపికి సిపిఎం డిమాండ్

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రాష్ట్రానికి ద్రోహం చేసిన మతోన్మాద బిజెపికి టిడిపి-జనసేన కూటమి, వైసిపి అంటకాగుతోందని సిపిఎం రాష్ట్ర కమిటీ విమర్శించింది. ప్రణాళిక విడుదల సందర్భంగా మీడియాతో మాట్లాడిన ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వి. శ్రీనివాసరావు టిడిపి.జనసేన, వైసిపిలకు 14 ప్రశ్నలు వేశారు. ఆ ప్రశ్నలకు సమాధానం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఆ ప్రశ్నలు :

1. సిఎఎ పట్ల మీ వైఖరి ఏమిటి?
2. 370 ఆర్టికల్ రద్దును సమర్థిస్తారా? వ్యతిరేకిస్తారా?
3. బిజెపి రాజ్యాంగ పీఠికను సవరిస్తే బలపరుస్తారా? వ్యతిరేకిస్తారా?
4. ఉపా చట్టాన్ని రద్దు చేస్తారా? కొనసాగిస్తారా?
5. ప్రతిపక్షాలపై బిజెపి దాడుల్ని (ఐటి, ఇడి, సిబిఐ) బలపరుస్తారా? వ్యతిరేకిస్తారా?
6. ఎన్నికల బాండ్ల రద్దును సమర్థిస్తారా? వ్యతిరేకిస్తారా?
7. బిజెపి ప్రత్యేక హోదా ఇవ్వనంటుంది. బలపరుస్తారా ? పోరాడి సాధిస్తారా ?
8. కేంద్రంలో ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్‌ను బిజెపి ఎత్తివేసింది. దాన్ని పునరుద్ధరిస్తాయా? సమర్థిస్తాయా?
9. రాజ్యాంగ వ్యవస్థలైన ఎన్నికల కమీషన్, న్యాయవ్యవస్థల స్వతంత్ర ప్రతిపత్తిని కాపాడుతారా? బిజెపికి తాళం వేస్తారా? అప్రజాస్వామిక గవర్నర్ల వ్యవస్థను వ్యతిరేకిస్తారా? బలపరుస్తారా?
10. సిపిఎస్‌ను వ్యతిరేకించి, ఓపిఎస్ పునరుద్ధరణకు మద్దతిస్తారా? ఇవ్వరా?
11. విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ ప్రైవేటీకరణను అడ్డుకోవడానికి పార్లమెంటులో నిలబడతారా?
12. కార్మిక కోడ్‌లను వ్యతిరేకిస్తారా? బలపరుస్తారా?
13. రైతులకు గిట్టుబాటు ధరలు, రుణ విమోచన చట్టాలు, పట్టణ ఉపాధి హామీ చట్టాల కోసం పార్లమెంటులో పోరాడతారా? లేక బిజెపికి లొంగిపోయి రైతులకు అన్యాయం చేస్తారా?
14. అటవీ హక్కుల సంరక్షణ చట్ట సవరణ వ్యతిరేకిస్తారా? బలపరుస్తారా? జివో 3 పునరుద్ధరణ పట్ల మీ వైఖరి ఏమిటి? ఏజెన్సీ ప్రాంతంలో షెడ్యూల్ 5 ప్రకారం 1/70 అమలు చేస్తారా? లేదా?

కోదండరాముని కల్యాణానికి అంకురార్పణ

- నేడు ధ్వజారోహణం

ప్రజాశక్తి-ఒంటిమిట్ట

కడప జిల్లా ఒంటిమిట్ట కోదండరామస్వామివారి ఆలయంలో ఈ నెల 17 నుంచి 25 వరకు జరగనున్న వార్షిక బ్రహ్మోత్సవాలకు మంగళవారం రాత్రి అంకురార్పణ జరిగింది. స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. బ్రహోత్సవాలలో ప్రతి రోజు ఉదయం 7.30 నుంచి 9.30 గంటల వరకు, రాత్రి ఏడు నుంచి తొమ్మిది గంటల వరకు వాహన సేవ నిర్వహించనున్నారు. బుధవారం ఉదయం ధ్వజారోహణం కార్యక్రమం, సాయంకాలం నాలుగు గంటల నుంచి రాత్రి ఏడు గంటల వరకు పోతన జయంతి, కవి సమ్మేళనం, రాత్రి ఏడు నుంచి తొమ్మిది గంటల వరకు శేషవాహనంపై సీతారామలక్ష్మణులను ఊరేగించ నున్నారు.

గంగవరం పోర్టు కార్మికులకు న్యాయం చేయాల్సిందే : కె లోకనాథం

ప్రజాశక్తి - గాజువాక (విశాఖపట్నం)

అదానీ గంగవరం పోర్టు కార్మికుల సమస్యలను యాజమాన్యం పరిష్కరించి న్యాయం చేయాల్సిందేనని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కె.లోకనాథం డిమాండ్ చేశారు. కార్మికులు తిరగబడితే అదానీని మోడీ, జగన్, చంద్రబాబు కాపాడలేరని తెలిపారు. రూ.36 వేల వేతనం ఇవ్వాలని, ఇతర సమస్యలు పరిష్కరించాలని అదానీ గంగవరం పోర్టు కార్మికులు తలపెట్టిన ఆందోళన మంగళవారానికి ఏడో రోజుకు చేరింది. పోర్టు మెయిన్ గేటు వద్ద బైఠాయించిన కార్మికులకు లోకనాథం మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కార్మికుల శ్రమ వల్లే కోట్లాది రూపాయల లాభాలను అదానీ రోజువారీ ఆర్జిస్తున్నారని తెలిపారు. కానీ, కార్మికుల న్యాయమైన డిమాండ్లను నెరవేర్చడంలో మాత్రం అదానీ పోర్టు యాజమాన్యం తీవ్ర నిర్లక్ష్యం వహిస్తోందన్నారు. ఇండియా వేదిక బలపరిచిన సిపిఎం గాజువాక ఎమ్మెల్యే అభ్యర్థి ఎం.జగ్గునాయుడు మాట్లాడుతూ.. కార్మికుల సమస్యలను పరిష్కరించకుండా అదానీ గంగవరం పోర్టు యాజమాన్యం బెదిరింపులకు దిగడం దారుణమన్నారు. బెదిరింపులకు కార్మికులు వెనక్కు తగ్గరన్న విషయం తెలుసుకోవాలన్నారు. 15 సంవత్సరాలుగా గంగవరం పోర్టులో వివిధ విభాగాల్లో పనిచేస్తున్న వారికి రూ.16 వేలు మాత్రమే వస్తున్నాయని తెలిపారు. ఆ మొత్తంతో కుటుంబం గడవడం కష్టంగా మారిందన్నారు. విశాఖ పోర్టులో మాదిరిగానే అదానీ గంగవరం పోర్టులోనూ కార్మికులకు వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు కెఎం.శ్రీనివాస్, గంగవరం పోర్టు ఎంప్లాయీస్ యూనియన్ (సిఐటియు) ప్రధాన కార్యదర్శి తాతారావు, ఉపాధ్యక్షులు కొవిరి అప్పలరాజు, నాయకులు ఉపేంద్ర, మహేష్, రవి పాల్గొన్నారు.

సిఎంపై దాడి కేసులో నిందితుడి గుర్తింపు?

- పోలీసుల అదుపులో ఐదుగురు యువకులు
- ఫుట్‌పాత్ టైల్స్ రాయిని ఉపయోగించినట్లు నిర్ధారణ

ప్రజాశక్తి - విజయవాడ

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిపై జరిగిన రాయి దాడి ఘటనలో ప్రధాన నిందితుడిని పోలీసులు గుర్తించారు. మొత్తం ఐదుగురు యువకులను పోలీసులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నట్లు తెలిసింది. విజయవాడ అజిత్‌సింగ్‌నగర్ వడ్డెర కాలనీకి చెందిన వేముల సతీష్‌కుమార్ (సత్తి) ప్రధాన నిందితుడిగా పోలీసులు భావిస్తున్నారు. ఫుట్‌పాత్‌కు వినియోగించే టైల్స్ రాయిని జేబులో వేసుకుని వచ్చి సిఎం జగన్‌పైకి బలంగా విసిరినట్లు సమాచారం. ఈ ఘటనలో సతీష్‌తోపాటు అదే కాలనీకి చెందిన చిన్న, దుర్గారావు, సంతోష్, ఆకాష్‌లను కూడా మంగళవారం తెల్లవారుజామున పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు తెలిసింది. వారిని వన్‌టౌన్ సిసిఎస్ పోలీస్‌స్టేషన్‌కు తరలించి విచారిస్తున్నట్లు సమాచారం. రాయి దాడికి పురికొల్పిన పూర్వాపరాలను, ఇతర అంశాలను ఆరా తీస్తున్నట్లు తెలిసింది. ఈ నెల 13 రాత్రి 8.04 గంటల సమయంలో అజిత్‌సింగ్‌నగర్ డాబాకొట్ల సెంటర్‌లో వివేకానంద స్కూల్ వద్ద సిఎంపై దాడి జరిగిన వెంటనే అదే రోజు రాత్రి తొమ్మిది గంటల ప్రాంతంలో స్కూల్, ఆ పరిసర ప్రాంతాలను పోలీసులు తమ ఆధీనంలోకి తీసుకొని నిందితుల కోసం ముమ్మర గాలింపు చర్యలు చేపట్టారు. పోలీసు కమిషనర్ నేతృత్వంలో మొత్తం 40 మందితో ఎనిమిది ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు. నిందితుడు విసిరిన రాయి వీడియో ఫుటేజ్, సెల్ టవర్ల ద్వారా వచ్చిన ఫోన్‌కాల్స్, పబ్లిక్ విజువల్స్‌ను సిట్ బృందంలోని టెక్నికల్, సైబర్ సభ్యులు పరిశీలించిన అనంతరం పోలీసులు రంగంలోకి దిగారు. మంగళవారం తెల్లవారుజామున ప్రధాన నిందితుడితోపాటు మరో నలుగురిని అదుపులోకి తీసుకున్నారు. ఈ ఘటన పూర్తి వివరాలను బుధవారం వెల్లడించే అవకాశం ఉన్నట్లు సమాచారం.

సొల్యూషన్ తాగుతున్నారని చెప్పి తీసుకెళ్లారు :సతీష్‌కుమార్ తల్లి

సొల్యూషన్ తాగుతున్నారని చెప్పి తమ కుమారుడిని పోలీసులు తీసుకెళ్లారని సతీష్‌కుమార్ తల్లి మీడియాకు తెలిపారు. పోలీసుస్టేషన్‌కు ఆధార్ కార్డు తీసుకురమ్మన్నారని, ఆధార్‌కార్డు తీసుకుని సింగ్‌నగర్ స్టేషన్‌కు వెళితే అక్కడ తన కుమారుడు లేరని తెలిపారు. వివరాలు సేకరించి తీసుకొస్తామని, మీ అబ్బాయికి ఏమీ కాదని పోలీసులు చెప్పారని ఆమె వాపోయారు. సిఎం జగన్‌పై దాడి కేసులో తమవారికి సంబంధం లేదని డాబాకొట్ల సెంటర్‌లో నలుగురు యువకుల కుటుంబసభ్యులు ఆందోళనకు దిగారు. అక్రమంగా ఈ కేసులో ఇరికిస్తున్నారని బాధిత తల్లిదండ్రులు పోలీసులతో వాగ్వాదానికి దిగారు.

అప్రూవర్ అయినంత మాత్రాన దస్తగిరి నిర్దోషి కాదు: వైఎస్ సునీత

ప్రజాశక్తి - కడప

మాజీ మంత్రి వైఎస్.వివేకానందరెడ్డి హత్య కేసులో దస్తగిరి అప్రూవర్‌గా మారినంత మాత్రాన కేసు నుంచి తప్పించుకోవడం సాధ్యం కాదని వైఎస్.సునీత అన్నారు. విలేకరుల సమావేశంలో ఎంపి అవినాష్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలను ఆమె తీవ్రంగా ఖండించారు. కడప జయరాజ్ గార్డెన్స్‌లో ఆమె విలేకరులతో మాట్లాడుతూ.. వివేకా హత్య కేసు విచారణ జాప్యంలో రాజకీయ ప్రమేయం ఉందని ఆరోపించారు. తండ్రిని పోగొట్టుకున్న అనంతరం వివేకా కుటుంబం గురించి ఒక్కరోజైనా అవినాష్‌రెడ్డి ఆరా తీశారా? అని ప్రశ్నించారు. అవినాష్‌కి ధైర్యం ఉంటే ఫోన్ తెచ్చి సిబిఐకి అప్పగించాలన్నారు. అవినాష్ ఇంట్లో గజ్జల ఉదయ్ కుమార్‌రెడ్డి ఉన్నారని, అవినాష్‌కు ఫోన్ వచ్చిన 47 సెకండ్లలో హత్య జరిగిన ప్రదేశానికి ఆయన చేరుకున్నారని తెలిపారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి వివేకాది గుండెపోటు అని చెప్పారా? మర్డర్ అని చెప్పారా? అనేది అవినాష్ చెప్పాలని డిమాండ్ చేశారు. జగన్‌కు మర్డర్ అని చెప్పిన వెంటనే డిజిపికి లేదంటే డిఐజికి ఎందుకు ఫోన్ చేయలేదని ప్రశ్నించారు. కేసులో సాక్ష్యా ధారాలు తారుమారు అవుతాయని ఉద్దేశంతోనే కేసును ఆంధ్ర నుంచి తెలంగాణకు మార్చారని అన్నారు. వివేకా కేసు గురించి ఏ రోజైనా విచారణ అధికారులను కలిశారా? ఇది మీ బాధ్యత కాదా? అని ప్రశ్నిం చారు. జగన్ ముఖ్యమంత్రి, షర్మిల ఎంపి కావాలని తన తండ్రి చివరి కోరికని చెప్పారు. షర్మిల గురించి మాట్లాడే అర్హత వైసిపికి లేదన్నారు.

బెవరేజస్ కార్పొరేషన్ ఎమ్‌డిపై ఇసి వేటు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్రంలో మరో ఉన్నతాధికారిపై కేంద్ర ఎన్నికల కమిషన్ వేటు వేసింది. ఇటీవల ముగ్గురు ఐఎఎస్‌లను, ఆరుగురు ఐపిఎస్‌లను ఎన్నికల విధుల్లోంచి తప్పించిన కేంద్ర ఎన్నికల సంఘం మంగళవారం ఎపి బెవరేజస్ కార్పొరేషన్ ఎమ్‌డి డి వాసుదేవరెడ్డిని తక్షణం ఆ విధుల నుండి తొలగించాలని, ఎటువంటి ఎన్నికల పనులు అప్పగించవద్దని ఆ ఉత్తర్వుల్లో పేర్కొంది. ఆయన స్థానంలో ప్రత్యామ్నాయంగా ముగ్గురు ఐఎఎస్‌ల పేర్లతో జాబితా ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని ఇసి ఆదేశించింది. మంగళవారం రాత్రి 8 గంటల్లోపు ఈ ప్రక్రియ పూర్తి చేయాలని స్పష్టం చేసింది. ఓటర్లకు మద్యం పంపిణీ చేసేందుకు అధికార పార్టీ వైసిపి నేతలకు పెద్దయెత్తున స్టాక్ పెట్టుకునేలా ఎపి బేవరేజస్ కార్పొరేషన్ ఎమ్‌డి సహకరిస్తున్నారని కేంద్ర ఎన్నికల సంఘానికి టిడిపి రాష్ట్ర అధ్యక్షులు కె అచ్చెన్నాయుడు ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే.

మహీంద్ర బ్లాక్ లిస్టులో ఎపి పోలీస్

- 163 వాహనాలకు లేని చెల్లింపులు : కోర్టుకెక్కిన సంస్థ

ప్రజాశక్తి ప్రత్యేక ప్రతినిధి - అమరావతి

కొన్ని వాహనాలకు డబ్బులు చెల్లించని పోలీస్‌శాఖపై ప్రముఖ ఆటోమొబైల్ సంస్థ మహీంద్ర కోర్టు మెట్లు ఎక్కింది. టెండర్లు ఖరారు చేసేందుకు ఉన్న గవర్నమెంటు ఇ మార్కెట్ ప్లేస్ పోలీస్‌శాఖను బ్లాక్ లిస్టులో పెట్టింది. దీంతో పోలీస్‌శాఖ దిద్దుబాటు చర్యలకు ఉపక్రమించింది. బకాయిలకు 12 శాతం వడ్డీని అదనంగా చెల్లించాల్సి రావడం ఆందోళన కలిగించేదే. అన్ని రంగాల్లో బిల్లులకు మోకాలడ్డుతున్న ఆర్థికశాఖ కీలకమైన పోలీసు రంగంలో కొనుగోళ్లకు అడ్డుపడటం గమనార్హం. వాహనాలు కొనుగోలు చేసిన తరువాత ఇప్పటివరకూ మూడు ఆర్థిక సంవత్సరాలు వచ్చినా నిధులివ్వకపోవడంపై అధికారులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఈ బిల్లులను ఏటా వచ్చే ఆర్థిక సంవత్సరానికి బదలాయించడం జరుగుతోందే తప్ప నిధులు విడుదల కావడం లేదని వారంటున్నారు. దిశ పోలీసు స్టేషన్లకు, పోలీసు అధికారుల కోసం 2022 జనవరిలోనే 163 బొలేరో వాహనాలను మహీంద్ర అండ్ మహీంద్ర సంస్థ నుంచి కొనుగోలు చేశారు. రెండు విడతలుగా కొనుగోలు చేసిన ఈ వాహనాలకు రూ.14.21 కోట్లు చెల్లించాల్సి ఉంది. 2022 జనవరిలో కొనుగోలు చేసిన ఈ వాహనాలను ముఖ్యమంత్రి అదే ఏడాది మార్చి 23న ప్రారంభించి దిశ పోలీసు స్టేషన్లకు అందించారు. ఈ వాహనాలకు సంబంధించిన వారంటీ కూడా చివరి దశకు వస్తున్నప్పటికీ బిల్లులు ఇప్పటివరకు చెల్లించలేదని మహీంద్ర ఆరోపిస్తోంది. ప్రభుత్వ ఇ-మార్కెట్ ప్లేస్ (జిఇఎం) నిబంధనల మేరకు ఎపి పోలీస్‌శాఖ బ్లాక్ లిస్టులోకి చేరుకుంది. దీనివల్ల జిఇఎం ద్వారా కొత్త వాహనాలను కొనుగోలు చేసేందుకు రాష్ట్ర పోలీస్ శాఖకు అవకాశం లేకుండాపోయింది. వాహనాలకు బిల్లులు రాకపోవడం, జిఇఎం నిబంధనలను ఉల్లంఘించడంతో మహీంద్ర సంస్థ కోర్టును ఆశ్రయించింది. అలాగే కొనుగోళ్లపై ఒప్పందం కుదిరిన నాటి నుంచి 12 శాతం వడ్డీతో తమ బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేసింది. ఈ నేపథ్యంలోనే మహీంద్ర సంస్థకు చెల్లించాల్సిన నిధులపై తక్షణమే ఆర్థికశాఖ మాట్లాడాలని పోలీస్‌శాఖ నిర్ణయించింది. తద్వారా అదనపు వడ్డీ భారాన్ని తగ్గించుకునేందుకు, న్యాయపరమైన చిక్కులను అధిగమించేందుకు చూడాలని ప్రయత్నిస్తోంది.

ఐక్య పోరాటాలతో 'ఉక్కు'ను రక్షించుకుంటాం

ఉక్కునగరం (విశాఖపట్నం): ఐక్య పోరాటాలతో వైజాగ్ స్టీల్‌ప్లాంట్‌ను కాపాడుకుంటామని విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ చైర్మన్ డి.ఆదినారాయణ అన్నారు. స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా కూర్మన్నపాలెం కూడలిలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు మంగళవారానికి 1160వ రోజుకు చేరాయి.

యూనియన్ బ్యాంక్ — నిడమనూరు శాఖ

ఫోన్: 0866-2842316

అమ్మకం గురించి ఋణగ్రహీతలకు తెలియజేస్తూ ప్రకటన (30 రోజుల నోటీసు)

[illegible]

తేది : 28-03-2024
ప్రదేశం : నిడమనూరు
సం/- అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

IKF ఫైనాన్స్ లిమిటెడ్

హెడ్ ఆఫీసు: 40-1-144, కార్పొరేట్ సెంటర్, ఎం.జి.రోడ్, విజయవాడ-520 010.
ఈ-మెయిల్: auctions@ikffinapp.com, ఫోన్ నెం.: 0866-2474633.

స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకపు ప్రకటన

[illegible]

కెన్‌ఫిన్ హోమ్స్ లిమిటెడ్ (Can Fin Homes Ltd)

స్వాధీనతా ప్రకటన

[illegible]

తేది: 16-04-2024, ప్రదేశం: విజయవాడ
సం/- అధీకృత అధికారి, కెన్‌ఫిన్ హోమ్స్ లిమిటెడ్

కెనరా బ్యాంక్ Canara Bank

మచిలీపట్నం ఆర్ టి రోడ్డు బ్రాంచ్ (13786), మచిలీపట్నం, కృష్ణా జిల్లా. ఫోన్: 08672-252252, 9491283457

ఋణగ్రహీత/హామీదారు/తనఖాదారులకు డిమాండ్ నోటీసు

[illegible]

తేది: 31.03.2024
ప్రదేశం: మచిలీపట్నం
సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

కెన్‌ఫిన్ హోమ్స్ లిమిటెడ్

(CIN : L85110KA1987PLC008699)

ఫోన్ : 0863-2233084

డిమాండ్ నోటీసు

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 సెక్షన్ 13(2) క్రింద నోటీసు (నెం.54 ఆఫ్ 2002)

1. శ్రీమతి ... (ఋణగ్రహీత 1), ఫ్లాట్ నెం.1, ... గుంటూరు-522009 & డోర్ నెం.188-6-688/2, ... గుంటూరు-522084.
2. శ్రీమతి ... (ఋణగ్రహీత 2), ... 508001.

[illegible]

తేది : 16.04.2024
సం/- అధీకృత అధికారి, కెన్‌ఫిన్ హోమ్స్ లిమిటెడ్

Piramal Capital & Housing Finance — పిరమల్ క్యాపిటల్ అండ్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

... ముంబయి 400 070.

స్వాధీనతా నోటీసు

[illegible]

తేది: 17.04.2024, ప్రదేశం: గుంటూరు, ఆంధ్రప్రదేశ్
సం/- (అధీకృత అధికారి) పిరమల్ క్యాపిటల్ అండ్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

ది గాంధీ కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్

హెడ్ ఆఫీస్ : నెం. హెచ్.948, మ్యూజియం రోడ్, గవర్నర్‌పేట, విజయవాడ, ఆంధ్రప్రదేశ్ - 520002. ఫోన్ : 0866-2433379, 2436365

స్థిరాస్తి అమ్మకం కొరకు వేలం ప్రకటన

[illegible]

www.gandhiucb.com

తేది.16-04-2024
స్థలం : విజయవాడ
సం/- అధీకృత అధికారి, ది గాంధీ కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్

పబ్లిక్ నోటీసు — ICICI Bank

[illegible]

క్ర. సం	ఋణగ్రహీత/సహ-ఋణగ్రహీత/హామీదారుల/ (లోను ఖాతా నంబరు మరియు చిరునామా)	వాహన వివరాలు	డిమాండ్ నోటీసు తేదీ మరియు బకాయి మొత్తం	ఎన్‌పిఎ తేదీ
1.	LAVJW00010563161/ [illegible] -520008	Swift Dzire/ VXi/ AP39BW3639	05-Oct-23 Rs. 7,16,588/-	11-Apr-2022
2.	LTIGTR00011940446/ [illegible] -522501	MU-X-108774/ 4X4 AT- 208772/ AP39DT7007	05-Oct-23 Rs. 5,69,105/-	09-Aug-2021
3.	LAGTR00011709827/ [illegible] 522084.	Celerio/ ZXI/ AP39ET8064	05-Oct-23 Rs. 6,02,467/-	14-Nov-2022
4.	LAVJW00043985171/ [illegible] -520012	Verna/ 1.5 PETROL SX(O)/ AP39KF5804	05-Oct-23 Rs. 9,58,237/-	07-Jul-2022
5.	LUVJW00041847620/ [illegible] 520008	SAFARI STROME/ VX/ AP07CW7777	05-Oct-23 Rs. 7,61,381/-	08-Sep-2022
6.	SPGTR00044788357/ [illegible] -522648	VENUE/ SX (O)/ AP39DG7611	05-Oct-23 Rs.5,64,166/-	09 Jul 2023
7.	LAVKT00041122908/ [illegible] -522647	VENUE/ SX (O)/ AP39DG7611	05-Oct-23 Rs.4,94,338/-	09-Jul-2023
8.	LUVJW00011929083/ [illegible] -520008	I20 ASTA/ ASTA/ AP37DP4872	05-Oct-23 Rs. 5,31,060/-	30-Jan-2023
9.	SPVJW00046090037/ [illegible] -520008	I20 ASTA/ ASTA/ AP37DP4872	05-Oct-23 Rs. 4,22,841/-	30-Jan-2023
10.	SPGTR00046049755/ [illegible] -522001	FORTUNER/ 4 X 4 AT/ AP37DF0009	05-Oct-23 Rs.8,17,950/-	03-Dec-2022
11.	LTIGTR00013739408/ [illegible] 522001	FORTUNER/ 4 X 4 AT/ AP37DF0009	05-Oct-23 Rs. 19,50,475.3/-	03-Dec-2022
12.	LAVJW00037649996/ [illegible] 40-15-8/8, [illegible] 520010	LEXUS/ NX 300H LUXURY/ AP16ER5499	2-Nov-23 Rs. 20,99,705.4/-	21-Apr-2022
13.	LAVJW00040977632/ [illegible] 40-15-8/8, [illegible] -520010	VELLFIRE/ DO/ AP39CO0999	02-Nov-23 Rs. 49,75,152.64/-	21-Apr-2022

[illegible]

తేది: 17 ఏప్రిల్, 2024
ప్రదేశం: విజయవాడ
సం/- అధీకృత అధికారి, ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్

ఈశాన్యం గాలి ఎటు వైపో!

- ఎన్నికల్లో ప్రభావం చూపనున్న మణిపూర్ మారణహోమం,
- సిఎఎ, యుసిసి, ఎఎఫ్ఎస్‌పిఎ రద్దు
- కార్పొరేట్ల ప్రకృతి విధ్వంసం
- సరిహద్దు సమస్యలు

ఒకపక్క సరిహద్దు సమస్యలు.. మరోపక్క మతపరమైన భౌతిక దాడులతో ఈశాన్య రాష్ట్రాల్లో ప్రజలు అల్లాడుతున్నారు. ఇటీవల మణిపూర్‌లో చోటుచేసుకున్న అల్లర్లే అందుకు తార్కాణం. కొన్ని రాష్ట్రాల్లో బిజెపి డబుల్ ఇంజన్ సర్కార్ ఉన్నా.. సిఎఎ, యుసిసి, ఎన్‌ఆర్‌సిలకు వ్యతిరేకత వ్యక్తమవుతోంది. ఈ నెల 19న అస్సాం, మణిపూర్, మేఘాలయా, నాగాలాండ్, మిజోరాం రాష్ట్రాల తొమ్మిది లోక్‌సభ స్థానాలకు తొలిదశలో భాగంగా ఎన్నికలు జరగనున్నాయి. గెలుపు కోసం ప్రాంతీయ పార్టీల వెంట బిజెపి, సామాన్య ప్రజలకు చేరువగా ఇండియా కూటమి నడుస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఈశాన్యంలో గెలుపు ఎవరిది...?

శాంతి కోసం పరితపిస్తున్న కుకీలు..

మణిపూర్ 1967 నుంచి 2018 వరకు కాంగ్రెస్ పాలనలో కొనసాగింది. ప్రాంతీయ పార్టీలతో పొత్తు పెట్టుకుని 2019లో బిజెపి అధికారంలోకి వచ్చింది. అప్పటి నుంచి జాతుల మధ్య వివాదం రగులుతూనే ఉంది. 2023 మేలో మొయితీలకు ఎస్టీ హోదా కల్పిస్తూ హైకోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. దానికి వ్యతిరేకంగా ఆందోళనలు చేస్తున్న కుకీలపై నేటికీ దాడులు జరుగుతూనే ఉన్నాయి. రాష్ట్రం రావణకాష్టంలా మారిపోయినా పట్టించుకునే నాధుడే లేక కుకీలు తల్లడిల్లిపోయారు. మహిళలను వివస్త్రలను చేసి నడివీదుల్లో తిప్పడం, అత్యాచారాలు, ఇళ్లు, చర్చీలను తగలబెట్టడం, గృహ దహనాలు, హత్యలు.. మొదలైనవాటితో నేటికీ ఘర్షణలు వెల్లువెత్తుతున్నా మోడీ మణిపూర్ వైపు కన్నెత్తైనా చూడలేదు సరికదా, నోరు కూడా మెదపలేదు. బిజెపి మోడీ ప్రభుత్వం మణిపూర్‌లో శాంతిని నెలకొల్పలేకపోయింది. యాభై వేల మందికిపైగా నిరాశ్రయులు సహాయ శిబిరాల్లోనే తలదాచుకుంటున్నారు. వారిని పరామర్శించేందుకు వెళ్లిన రాహుల్ గాంధీని సైతం అడ్డుకున్నారు. మణిపూర్ మారణహోమం ప్రభావం ఈశాన్య రాష్ట్రాలన్నింటిపైనా చూపనుంది. మణిపూర్‌లో రెండు పార్లమెంటు స్థానాలకుగాను ఇన్నర్ మణిపూర్‌కు ఏప్రిల్ 19న, ఔటర్ మణిపూర్ స్థానానికి ఏప్రిల్ 26న ఎన్నికలు జరగనున్నాయి.



అస్సాంలో పౌరసత్వ వివాదం

అస్సాం నేషనల్ రిజిస్టర్ ఆఫ్ సిటిజన్స్ (ఎన్‌ఆర్‌సి), సిఎఎ, సరిహద్దు వివాదం వంటివి ఈ రాష్ట్రంలో ఉన్న ప్రధాన సమస్యలు. బిజెపి తెర తీసిన ఎన్‌ఆర్‌సిలో పేర్ల నమోదుకు ప్రజల నుంచి పెద్దఎత్తున వ్యతిరేకత ఎదురైంది. తమ పౌరసత్వాన్ని నిరూపించుకోడానికి స్థానికులు, వలస కూలీలు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారు. బంగ్లాదేశ్‌కు చెందినవారిగా అనుమానించబడిన వ్యక్తులు, విదేశీయులుగా గుర్తించబడిన వారు, అనుమానాస్పద ఓటర్లు ఇతర కారణాల వల్ల ఈ రిజిష్టర్‌లో పేరు నమోదుకాని వారిని ప్రత్యేక నిర్భంధ కేంద్రాల్లో ఉంచారు. వీటిని 2010 నుంచి నిర్వహిస్తున్నా, కనీస సౌకర్యాలకు నోచుకోక ఇబ్బందిపడుతున్న వారు ఎందరో. ఈ మధ్య తెర మీదకు వచ్చిన సిఎఎకు వ్యతిరేకంగా ప్రజల నిరసనలకు భయపడి కేంద్ర హోంమంత్రి అమిత్‌షా అస్సాం పర్యటనను రద్దు చేసుకున్నారంటే దాని తీవ్రత ఎంతలా ఉందో అర్థంచేసుకోవచ్చు. సరిహద్దు వివాదాలను చక్కబెట్టంలో సిఎం హిమంత బిశ్వశర్మ విఫలమయ్యారు. పైగా కులాల మధ్య విద్వేషాలను రగిలించడానికి ప్రయత్నిస్తున్నారు. రాష్ట్రంలో 14 లోక్‌సభ స్థానాలకు మూడు దశల్లో ఎన్నికలు జరగనున్నాయి. 2019 లోక్‌సభ ఎన్నికల్లో బిజెపి కూటమి గెలుపొందింది. కాంగ్రెస్ రెండో స్థానంలో ఉంది. ఈ సారి కాంగ్రెస్ గెలిచే అవకాశాలే ఎక్కువ.

మేఘాలయా

మేఘాలయాలో కాంగ్రెస్, ప్రాంతీయ పార్టీలే కొనసాగుతున్నాయి. తొలిదశ ఎన్నికల్లో భాగంగా ఏప్రిల్ 19న షిల్లాంగ్, ఏప్రిల్ 26న తురా నియోజకవర్గాలకి ఎన్నికలు జరగనున్నాయి. షిల్లాంగ్ సీటుకు ఇంతకుముందు కాంగ్రెస్ నుంచి రెండుసార్లు గెలిచిన విన్‌సెంట్ పాలా ఈసారి పోటీ చేస్తున్నారు. 2019లో లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్, ఎన్‌పీపీ ఒక్కో స్థానాన్ని గెలుపొందాయి. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్‌తో తలపడేందుకు నేషనల్ పీపుల్స్ పార్టీకి బిజెపి మద్దతు తెలిపింది. గత ఏడాది అసెంబ్లీ ఎన్నికల్లో ఎక్కువ సీట్లు కాంగ్రెస్ సాధించినప్పటికీ కావాల్సిన మెజారిటీ రాకపోయేసరికి రెండు సీట్లు గెలుపొందిన బిజెపి, ఎన్‌పీపీ, పీడీపి, హెచ్‌ఎస్‌పిడి, స్వతంత్రులతో కలిసి ప్రభుత్వం ఏర్పాటు చేసింది.

యుసిసి వద్దు

నాగాలాండ్‌లోనూ ప్రాంతీయ పార్టీలతో కాంగ్రెస్ పోటీ పడుతోంది. నాగాలాండ్ లోక్‌సభ నియోజకవర్గానికి తొలివిడత ఏప్రిల్ 19న ఎన్నికలు జరగనున్నాయి. 2019 ఎన్నికల్లో ఈ స్థానానికి ఎన్‌డిపిపి మెజారిటీ పొందగా, కాంగ్రెస్ రెండో స్థానంలో నిలిచింది. 2004, 2014లో ఎన్‌పిపి గెలుపొందింది. యుసిసి ని రాష్ట్రంలోని అన్ని పార్టీలూ వ్యతిరేకించాయి. యుసిసిని పార్లమెంటు ఆమోదించినా, నాగాలాండ్‌లో మినహాయించాలని కోరుతున్నాయి. దీనిపై శాసనసభ తీర్మానాన్ని ఆమోదించింది. మిలిటెంట్లుగా భావించి, సాధారణ పౌరులపై భద్రతా బలగాలు కాల్పులు జరపటంతో 14 మంది పైగా ప్రాణాలు కోల్పోయిన ఘటనపై రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు జరిగాయి. ఎప్పటి నుంచో సాయుధ బలగాల ప్రత్యేక అధికారాల చట్టం (ఎఎఫ్ఎస్‌పిఎ) రద్దు డిమాండ్ వినిపిస్తోంది.

ఒకేఒక్క సీటు

మిజోరాంలో ఒకేఒక్క లోక్‌సభ స్థానానికి ఏప్రిల్ 19న ఎన్నికలు జరగనున్నాయి. గత ఎన్నికల్లో మిజో నేషనల్ ఫ్రంట్ గెలుపొందింది. ఐదుగురు ఎంఎన్ఎఫ్ నుంచి వలాల్‌వెనా, కాంగ్రెస్ నుంచి లాల్‌బైగ్జమా, జడ్‌పిఎం నుంచి రిచర్డ్, ఎంపిసి నుంచి రిటా మాల్‌సౌమి, స్వతంత్ర అభ్యర్థి లాల్ఛియాత్రేంగా ఛంగ్తే పోటీ పడుతున్నారు. భారత, మయన్మార్ సరిహద్దులో కంచె నిర్మించాలన్న కేంద్ర నిర్ణయాన్ని మిజో అసెంబ్లీ వ్యతిరేకించింది.

ఆకట్టుకుంటున్న సలీం ప్రచారం

- ప్రజలతో మమేకమవుతోన్న సిపిఎం అభ్యర్థి
- ముర్షిదాబాద్‌లో టిఎంసి, బిజెపికి చెమటలు

ప్రజాశక్తి- న్యూఢిల్లీ ప్రతినిధి

ముర్షిదాబాద్... పశ్చిమబెంగాల్‌లో రాజకీయంగా అత్యంత ప్రతిష్టాత్మక లోక్‌సభ స్థానాల్లో ఒకటి. సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యుడు, రాష్ట్ర కార్యదర్శి మహ్మద్ సలీం ఇక్కడ పోటీ చేస్తున్నారు. సలీంకు కాంగ్రెస్ మద్దతు ప్రకటించింది. నియోజకవర్గంలో సలీం విస్తృత ప్రచారం చేస్తున్నారు. దీంతో టిఎంసి, బిజెపిలకు చెమటలు పడుతున్నాయి. బ్రిటీష్ పాలనకు ముందు ముర్షిదాబాద్ గ్రేటర్ బెంగాల్ రాజధాని. బ్రిటిష్ వారిని వణికించిన సిరాజ్ ఉద్ దౌలాతో సహా నవాబులే పాలకులు. అనేక స్మారక కట్టడాలతో కూడిన ఈ చారిత్రక ప్రదేశం మత సామరస్యానికి ప్రతీక. 65 శాతం ముస్లిం మైనారిటీ కమ్యూనిటీలతో, ఈ ప్రాంతం విభిన్నత్వానికి ప్రతిరూపం. మెజారిటీ రైతులే. బీడీ పరిశ్రమకు, హస్తకళలకు ప్రసిద్ధి. ఇది చాలా కాలంగా కమ్యూనిస్టు ఉద్యమానికి బలమైన పునాది. చాలా సార్లు ఇక్కడ కమ్యూనిస్టులు గెలిచారు. తృణమూల్ పాలనలో అణచివేతలను తట్టుకుని, సిపిఎం బలంగా పుంజుకుంటోంది. సలీం అభ్యర్థిత్వం అందుకు పెద్ద మేల్కొలుపు.

పుంజుకున్న లెఫ్ట్, కాంగ్రెస్

విద్వేషపూరిత రాజకీయాలకు ప్రతినిధిగా ఉన్న బిజెపిని, నిరంకుశ తృణమూల్‌ను ఓడించాల్సిన అవసరాన్ని, దేశ మనుగడ కోసం వామపక్ష లౌకిక శక్తులను గెలిపించాల్సిన ఆవశ్యకతను సిపిఎం అభ్యర్థి ఎండి సలీం ప్రజలకు వివరిస్తున్నారు. మహిళలు, యువకులు సిపిఎం సభలకు పెద్ద ఎత్తున తరలి వస్తున్నారు. 2014 వరకు వరుసగా సిపిఎం గెలిచిన ఈ స్థానాన్ని 2019లో టిఎంసి గెలిచుకుంది. 2021 అసెంబ్లీ ఎన్నికల్లోనూ ఇక్కడ ఆ పార్టీదే పైచేయిగా ఉంది. అయితే, 2023లో పంచాయతీ ఎన్నికల్లో తీవ్ర హింసను ఎదుర్కొన్న లెఫ్ట్ ఫ్రంట్, కాంగ్రెస్ బలంగా పుంజుకున్నాయి.

మత సామరస్యానికి ప్రతీక

ముర్షిదాబాద్‌లోని రాణి నగర్ సేద్యం పరంగా సారవంతమైనది. వరి, జనపనారతో నిండిన పొలాల్లో ఎక్కడ చూసినా నాగలి దున్నే, ఎరువు చల్లే రైతులే దర్శనమిస్తారు. అరటి, మునగ వంటి పంటలు కనిపిస్తాయి. ఇది రాజకీయంగా కూడా చురుకైన ప్రాంతం. గ్రామాల్లో ఇళ్ల గోడలపై రాజకీయ పార్టీల చిహ్నాలు ఉన్నాయి. సిపిఎం ఎన్నికల గుర్తు సుత్తి, కొడవలి నక్షత్రం ఎక్కువగా గోడలపై కనిపిస్తాయి. ముర్షిదాబాద్ లోక్‌సభ నియోజకవర్గ లెఫ్ట్ ఫ్రంట్ అభ్యర్థి సలీం పర్యటనతో రాణినగర్ మొత్తం పండుగ వాతావరణం నెలకొంది. సలీం ఉదయం ఎనిమిదిన్నర గంటలకు మక్తపాడు గ్రామానికి చేరుకోగా.. మహిళలు, చిన్నారులు సహా వందలాది మంది ప్రజలు ఆయనకు స్వాగతం పలికారు. వారికి కృతజ్ఞతలు తెలిపిన సలీం, సమీపంలోని రెండు మూడు ఇళ్లకు వెళ్లి వద్ద మహిళలను కలుసుకుని వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ముందుకు సాగిన కాన్వాయ్‌లో ద్విచక్ర వాహనాలు, ఎలక్ట్రిక్ ఆటోలు బారులు తీరాయి. ప్రజలు పూల వర్షం కురిపిస్తూ చేతులు ఊపుతూ సలీంకు శుభాకాంక్షలు తెలిపారు. నిర్దేశిత రిసెప్షన్ సెంటర్లతో పాటు, రోడ్లపై బైక్‌పై సలీం గ్రామస్తులను కలుసుకున్నారు. లోక్‌సభ, రాజ్యసభ సభ్యుడిగా మెరిసిన రాష్ట్ర మాజీ మంత్రి సలీం అందరికీ సుపరిచితమే. డివైఎఫ్ఐ నాయకుడిగా ఉన్నప్పటి నుంచి ఆయన చేసిన పోరాటాలను ఈ ప్రాంతం కూడా చూసింది. పల్లెల నుంచి పట్టణాలకు చేరుకునే సరికి ఈ యాత్ర పెద్ద ఊరేగింపుగా మారింది. సాంస్కృతిక బృందాలతో పాటు, కార్యకర్తలు సైకిళ్లపై, కాలినడకన అనుసరించారు. దారి పొడవునా సలీం ప్రజలు ఎదురేగి స్వాగతాలు పలకడంతో ఆలస్యమైనా ఎక్కడికక్కడ జనం వేచి ఉన్నారు. చిన్న చిన్న ప్రసంగాలలో సలీం టిఎంసి, బిజెపిని ఎండగడుతున్నప్పుడు పెద్ద పెట్టున కరతాళ ధ్వనులు మార్మోగాయి. బెంగాల్ నుంచి ఎర్రజెండా జెండాను తరిమికొట్టాలని పిలుపునిచ్చిన వారు అవినీతిలో కూరుకు పోయారని టిఎంసిని సలీం విమర్శించారు.

సిపిఎం, తృణమూల్ మధ్యే పోటీ

చిన్న రైతులు, కూలీలు ఎక్కువగా ఉండే ముర్షిదాబాద్‌లో 2014లో సిపిఎంకు చెందిన బదరు దోసాఖాన్ విజయం సాధించారు. గత సారి టిఎంసి అభ్యర్థి అబూ తాహిర్ ఖాన్ గెలిచారు. ఈసారి కూడా తాహిర్ ఖాన్ టిఎంసి అభ్యర్థి. బిజెపి అభ్యర్థి గౌరీ శంకర్ ఘోష్. అయితే సిపిఎం, టిఎంసి మధ్యే ప్రధాన పోటీ ఉంది. ముర్షిదాబాద్‌లో 15 లక్షల మంది ఓటర్లతో అత్యధిక ఓటర్లు కలిగిన నియోజకవర్గం. జాతీయోద్యమంలో చారిత్రాత్మక పాత్ర పోషించిన ముర్షిదాబాద్, ఎన్నికల్లో లౌకికవాదం పరిరక్షణకు, తన పోరాట పటిమను కాపాడుకునేందుకు సిద్ధమవుతోంది.

చెన్నైలో అత్యధిక పోలింగ్ స్టేషన్లు

చెన్నై : లోక్‌సభ ఎన్నికల మొదటి దశ పోలింగ్ ఏప్రిల్ 19న జరుగుతోంది. తొలిదశలోనే తమిళనాడులోని అన్ని లోక్‌సభ స్థానాల్లో పోలింగ్‌నకు ఎన్నికల సంఘం అన్ని ఏర్పాట్లూ చేసింది. కాగా రాష్ట్రంలోకెల్ల చెన్నై జిల్లాలో అత్యధిక పోలింగ్ స్టేషన్లు ఉన్నాయి. తమిళనాడు వ్యాప్తంగా 68,321 పోలింగ్ స్టేషన్లు ఉంటే చెన్నై జిల్లాలో 3,726 పోలింగ్ కేంద్రాలున్నాయి. చెన్నై తర్వాత 3,687 పోలింగ్ స్టేషన్లు ఉన్న తిరువళ్లూర్ జిల్లా రెండో స్థానంలో ఉంది. చెంగల్పట్టు (2,825), మదురై 2,751, తిరుచ్చి 2,527, తిరుప్పూర్ 2,540, తిరువన్నమలై 2,377, తంజావూర్ 2,308, కడలూరు (2,302), ఈరోడ్ (2,222), దిండిగల్ 2,121, విల్లుపురం 1,966, విరుదునగర్ 1,895, కృష్ణగిరి 1,888, కన్యాకుమారి 1,698 పోలింగ్ స్టేషన్లు ఉన్నాయి. వెయ్యిలోపు పోలింగ్ కేంద్రాలున్న జిల్లాల్లో మైలాడుత్తురై 860 నీలగిరి 689, నాగపట్నం 653, పెరంబలూరు 652, అరియలూర్ 596 జిల్లాలు ఉన్నాయి. ఇక లోక్‌సభకు పోలింగ్ జరిగే రోజునే కన్యాకుమారి జిల్లాలోని విలవంకోడ్ అసెంబ్లీ నియోజకవర్గంలో ఉప ఎన్నిక జరగనుంది. ఈ నియోజకవర్గంలో మొత్తం 272 పోలింగ్ కేంద్రాలున్నాయి.

అమేథీ నుంచి పోటీకి

ఆసక్తిగానే ఉన్నా : రాబర్ట్ వాద్రా

లక్నో : లోక్‌సభ ఎన్నికల్లో ఉత్తరప్రదేశ్‌లోని అమేథీ నుంచి కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ కాకుండా.. ఆయన బావ (ప్రియాంక భర్త) రాబర్ట్ వాద్రా పోటీ చేస్తున్నారని వార్తలొస్తున్నాయి. దాదాపు అమేథీ స్థానం నుంచి రాబర్ట్ వాద్రా పోటీ చేయడం ఖరారైనట్టు తెలుస్తోంది. సోమవారం రాబర్ట్ వాద్రా మీడియాతో మాట్లాడుతూ.. 'నేను రాజకీయాల్లో చురుగ్గా పాల్గొన్నా, పాల్గొనలేకపోయినా.. దేశం కోసం, ప్రజల కోసం నిరంతరం శ్రమిస్తా. నేను అమేథీ నుంచి పోటీ చేయాలని చర్చలు జరుగుతున్నాయి. నేను ప్రజల సమస్యల్ని వినాలని కోరుకుంటున్నారు. ప్రజలు అభివృద్ధిని కోరుకుంటున్నారు. నేను కూడా రాజకీయాల్లోకి రావడానికి ఆసక్తిగా ఉన్నా. సరైన సమయంలో నిర్ణయం తీసుకుంటా. ప్రస్తుతం తొందరపడటం లేదు. ఇండియా బ్లాక్‌ని గెలిపించేందుకు రాహుల్, ప్రియాంక చాలా కష్టపడుతున్నారు. రాబోయే కాలంలో దేశంలో లౌకిక ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తాము. దేశాన్ని సెక్యులర్‌గా ఉంచుతాం' అని ఆయన అన్నారు. అమేథీ, రాయ్‌బరేలీ అభ్యర్థులను కాంగ్రెస్ ఇంకా ప్రకటించక పోవడం గమనార్హం.

సెల్ఫీకీ జిఎస్‌టి కట్టాలేమో..! : స్టాలిన్

ప్రజాశక్తి - చెన్నయ్

లోక్‌సభ ఎన్నికల్లో గెలుపు సాధించడమే లక్ష్యంగా ఎన్‌డిఎ, ఇండియా కూటములు తలపడుతున్నాయి. ఈ నేపథ్యంలో డిఎంకె అధ్యక్షులు, తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకె స్టాలిన్ ట్విట్టర్ వేదికగా.. ఈసారి మోడీ వస్తే సెల్ఫీ తీసుకుంటేనూ జిఎస్‌టి కట్టాలేమో... అని వ్యాఖ్యలు చేశారు. జిఎస్‌టి పేదలను దోపిడీ చేయడంగా అభివర్ణించారు. ఓ మధ్యతరగతి కుటుంబం హోటల్‌కు వెళితే బిల్లులో జిఎస్‌టి చూసి గబ్బర్‌సింగ్ ట్యాక్స్ కడుతున్నామా అని బాధతున్నామని ఎద్దేవా చేశారు. మోడీ సర్కార్ రూ.1.45 లక్షల కోట్లను కార్పొరేట్లకు మాఫీ చేసిందన్నారు. అదే పేదవాని బ్యాంకు రుణాల పట్ల ఎందుకు మాఫీ చేయదని ప్రశ్నించారు. దేశంలో 64 శాతం మంది అట్టడుగు వర్గాల నుంచి, 33 శాతం మధ్యతరగతి నుంచి జిఎస్‌టి ద్వారా ఆదాయం సమకూరుతోందన్నారు. కేవలం మూడు శాతం మాత్రమే సంపన్నుల నుంచి వసూలు చేస్తున్నారని చెప్పారు. పేదలను దోపిడీ చేసే వ్యవస్థను మార్చాలంటే ఇండియా వేదికను గెలిపించాలని ట్విట్టర్ ద్వారా కోరారు.

దీవుల దారెటు?

బిజెపి నిరంకుశ, కార్పొరేట్ విధానాలపై చర్చ

న్యూఢిల్లీ : లక్షద్వీప్, అండమాన్ నికోబార్ దీవుల్లో బిజెపి నియంతృత్వ, కార్పొరేట్ విధానాలపై వ్యతిరేకత వ్యక్తమవుతోంది. అరేబియా సముద్రంలోని ద్వీపాల సముదాయంలోని చిన్న కేంద్రపాలిత ప్రాంతం లక్షద్వీప్. షెడ్యూల్ తెగలకు (ఎస్టీ)లకు రిజర్వు చేయబడిన లక్షద్వీప్‌లో 2014, 2019 ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి మొహ్మద్ హమ్దుల్లా సయ్యిద్, నేషలిస్ట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మొహ్మద్ ఫైజల్ మధ్య పోటీ జరిగింది. 2019 ఎన్నికల్లో ఫైజల్ 823 ఓట్ల స్వల్ప తేడాతో గెలిచారు.

తాజా ఎన్నికల్లో కాంగ్రెస్, ఎన్‌సిపిలోని రెండు గ్రూపుల మధ్య పోరు నెలకొంది. శరద్‌పవార్ నేతృత్వంలోని ఎన్‌సిపి తరపున అతిపెద్ద దీవి అయిన ఆంద్రోత్‌కు చెందిన ఫైజల్, అజిత్‌పవార్ నాయకత్వంలోని ఎన్‌సిపి నుంచి కద్మాట్ దీవికి చెందిన యూసఫ్, కాంగ్రెస్ నుంచి సయ్యిద్ పోటీ పడుతున్నారు. గత ఎన్నికల్లో గెలిచిన ఎంపి ఫైజల్‌పై హత్యాయత్నం కేసులో అనర్హత వేటు పడగా, ఆయన ఆ తరువాత కేంద్రంతో కుమ్మక్కయ్యారనే ఆరోపణలున్నాయి.

లక్షద్వీప్ సర్వాధికారాలను అడ్మినిస్ట్రేటర్‌కు కట్టబెడుతూ 2020లో బిజెపి నేతృత్వంలోని కేంద్రం ఆదేశాలు జారీ చేసింది. అడ్మినిస్ట్రేటర్‌గా ప్రఫుల్ పటేల్‌ను నియమించినప్పటి నుంచి లక్షద్వీప్‌లో శాంతిభద్రతలకు భంగం వాటిల్లుతోంది. యాజమాన్య హక్కుల రెన్యువల్, డైరీ ఫామ్‌లను మూసేయడం, మధ్యాహ్న భోజన పథకం నుంచి మాంసాహారాన్ని నిషేధించడం వంటి ప్రఫుల్ నియంతృత్వ పోకడలపై ఆందోళనలు వెల్లువెత్తాయి. కార్పొరేటీకరణే ధ్యేయంగా ప్రఫుల్‌పటేల్ చర్యలు తీసుకుంటున్నారని స్థానికులు విమర్శించారు.

సరైన విద్య, వైద్యం, రవాణా, కమ్యూనికేషన్ సౌకర్యాల లేమి, పెట్రోల్ కొరత వంటి బిజెపి వైఫల్యాలను ఎత్తిచూపుతూ కాంగ్రెస్ గెలుపై ధీమా వ్యక్తం చేస్తుంది. నియోజకవర్గంలో 29,278 మంది పురుషులు, 28,506 మంది మహిళలు 57,784 మంది ఓటర్లు ఉన్నారు.

అండమాన్‌లోనూ అటవీ భూములపై కేంద్రం కన్ను

బంగాళాఖాతం సముద్రంలోని ద్వీపాల సముదాయం అండమాన్ నికోబార్‌లో ఒకే ఒక్క లోక్‌సభ స్థానం ఉంది. కాంగ్రెస్, బిజెపిలే ఇక్కడ పెద్ద పార్టీలు. కాంగ్రెస్ నుంచి సిట్టింగ్ ఎంపి కుల్దీప్ రాయ్ శర్మ, బిజెపి నుంచి భిష్ణుపడా రాయ్ బరిలో ఉన్నారు. గత ఎన్నికల్లో 65శాతం ఓట్లతో కాంగ్రెస్ గెలుపొందింది. మొత్తం 12 మంది అభ్యర్థులు ఇక్కడి నుంచి బరిలో ఉండగా తొలిసారి తమిళనాడు ఎఐఎడిఎంకె అభ్యర్థి సెల్వరాజ్ పోటీ చేస్తున్నారు. మొత్తం 95,308 ఓట్లు ఉన్నాయి. గ్రేట్ నికోబార్ ఐలాండ్ ప్రాజెక్ట్ పేరుతో అటవీ భూములను కార్పొరేటీకరించేందుకు బిజెపి సిద్ధమయ్యింది. దీన్ని షోంపెన్ గిరిజనులు వ్యతిరేకిస్తున్నారు.

అండమాన్‌లో విద్యుత్ సరఫరా, రోడ్లు, తాగునీరు వంటివి ప్రధాన సమస్యలు. బిజెపి విధానాలపై ఈ ప్రాంతంలోనూ వ్యతిరేకత వ్యక్తమవుతోంది.

ప్రఫుల్ పటేల్

సయ్యిద్

ఫైజల్

కుల్దీప్ రాయ్

బిష్ణుపద రాయ్

కలం బాణాలు

శిరోముండనం కేసులో తోట త్రిమూర్తులుకు జైలు

అంతులేని ఆలస్యం
అరకొరగా శిక్ష
అణగారిన జనమంటే
అధినేతల ఉపేక్ష

సామాజిక న్యాయంకై
ఎన్నాళ్లీ నిరీక్ష?
జుట్టు కూడ చూడలేని
దొరబాబుల కక్ష

రాష్ట్రానికి బిజెపి ద్రోహంపై వైసిపి, టిడిపి, జనసేన సమాధానం చెప్పాలి : సిపిఎం

మోడీ పల్లకిమోసే
త్రిపక్షాల నేతలారా!
సిపిఎం సంధించిన
సవాళ్లకే జవాబివర?

హోదా, నిధులూ,ఉక్కు
వచ్చేదేంటో చెప్పు
రాజ్యాంగం,భావస్వేచ్ఛ
అన్నిటి కీ తీవ్ర ముప్పు

ఎపికి ప్రత్యేకంగా మేనిఫెస్టో లేదు : బిజెపి

ఎపీకొక ప్రణాళిక
బిజెపి ఇవ్వదంట
చెప్పేదే లేనప్పుడు
ఎందుకు మళ్లీ తంట

బాబు పవన్ తిరుమంత్రం
రాష్ట్ర ప్రజల ప్రయోజనం
హామీనే రానప్పుడు
చేయొద్దా యోచనం?

- తె.ర

ప్రజా సమస్యలే ప్రధానం

సిపిఎం ఎన్నికల ప్రణాళికలో ముఖ్యాంశాలు

రాష్ట్రానికి ప్రత్యేక హోదా విభజన హామీలు అమలు చేయాలి.

- పునావాసం, పరిహారంతో సహా పోలవరం ప్రాజెక్టు పూర్తి చేయాలి,
- అభివృద్ధి వికేంద్రీకరణ, అమరావతి రాజధాని, వెనుకబడిన రాయలసీమ, ఉత్తరాంధ్ర, ప్రకాశం జిల్లాల అభివృద్ధికి ప్రత్యేక ప్యాకేజీ నిధుల కేటాయింపు చేయాలి.
- కడప ఉక్కు ప్రభుత్వ రంగంలో నిర్మించాలి, విశాఖ స్టీలు ప్రైవేటీకరణ ఉపసంహరించాలి, పెట్టుబడి, ముడిసరుకు గనులు కేటాయించాలి.
- గిరిజన, సెంట్రల్ యూనివర్శిటీలు, కేంద్ర ఉన్నత విద్యా, వైద్య సంస్థల నిర్మాణం పూర్తికి నిధులు కేటాయించాలి.

రాజ్యాంగ మౌలిక స్వరూపాన్ని కాపాడాలి

- ప్రజాస్వామ్యం, లౌకికతత్వం, స్వావలంభన, సామాజిక న్యాయం, ఫెడరలిజం పరిరక్షించాలి, సిఏఏ వద్దు, మత స్వేచ్ఛ కావాలి, భారతదేశ ఐక్యత, సమగ్రత, మత సామరస్యం కాపాడాలి.
- అధిక ధరలను అరికట్టాలి.
- నిత్యావసర సరుకులను రేషన్ డిపోల ద్వారా ఇవ్వాలి, కరెంటు ఛార్జీలు తగ్గించాలి, ప్రజలపై పన్నుభారం వద్దు.
- గ్రామసభ నిర్ణయంపై కౌలు రైతులకు కార్డులిచ్చి బ్యాంకు రుణాలివ్వాలి,
- ఉపాధి హామీ పథకాన్ని పట్టణాల్లోనూ అమలు చేయాలి.
- వ్యవసాయ కార్మికులకు పింఛను ఇవ్వాలి, గ్రామీణ రుణవిముక్తి చట్టం చేయాలి.

కార్మిక చట్టాల స్థానంలో తెచ్చిన లేబర్‌కోడ్‌లను రద్దు చేయాలి

- కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలి, స్కీమ్,కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలి, అసంఘటిత కార్మికుల రక్షణ చట్టం తేవాలి, సిపిఎస్ రద్దు, ఓపిఎస్ పునరుద్ధరణకై పోరాటం.
- గ్రామ, వార్డు వలంటీర్ల పనిలో రాజకీయ జోక్యం లేని విధంగా వ్యవస్థీకృతం చేయాలి.
- కనీసం వేతన సంక్షేమ పింఛను రూ.6000 చెల్లించాలి.
- బడ్జెట్లో 30 శాతం విద్యకు 15 శాతం వైద్యానికి చెల్లించాలి, మాదక ద్రవ్యాల వ్యాప్తిని అరికట్టాలి.
- ప్రైవేటు విద్య, వైద్య సంస్థల్లో ఫీజులు, ఇతర అంశాలపై నియంత్రణ చట్టం చేయాలి.
- 40 వేల టీచర్ పోస్టుల భర్తీకి మెగా డిఎస్‌సి, 2.50 లక్షల ప్రభుత్వ ఉద్యోగ ఖాళీల భర్తీ, నెలకు రూ.5000 నిరుద్యోగ భృతి.

ల్యాండ్ టైటిలింగ్ యాక్టు చట్టాన్ని నిలిపేయాలి

- 9/77 చట్ట సవరణను రద్దు చేయాలి, అసైనీలు, వారసులకు ఇతర పేదలకు మాత్రమే రెగ్యులరైజ్ చేయాలి, ప్రతి కుటుంబానికి మూడు ఎకరాల భూమి పంపిణీ చేయాలి, 2013 భూసేకరణ చట్ట సవరణను రద్దు చేయాలి.
- బలవంతపు భూసేకరణ ఆపాలి. పరిశ్రమలు కట్టని భూములను వెనుక్కు తీసుకుని పేదలకు పంచాలి, టిడ్కో ఇళ్లు వెంటనే లబ్దిదారులకు అప్పగించాలి, ఇంటి రుణం ప్రభుత్వమే చెల్లించాలి.
- సిఎఎ, ఎన్ఆర్‌సిలను రాష్ట్రంలో అమలు చేయబోమని ఆయా పార్టీలు ప్రకటించాలి
- ఇసుక గనులు ప్రభుత్వ భూముల కేటాయింపుల్లో అవినీతికి అడ్డుకట్టవేయాలి.
- అటవీ హక్కుల చట్టాన్ని, 1/70 చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలి
- అభివృద్ధి పేరిట గిరిజన ప్రాంతాల్లో కార్పొరేట్లకు భూములు, అడవిని కట్టబెట్టే విధానాన్ని రద్దుచేయాలి.
- జిఓ 3ని పునరుద్ధరించాలి, స్పెషల్ డిఎస్‌సి నిర్వహించాలి, ఏజెన్సీ ప్రాంతాల్లో ఉద్యోగాలు గిరిజనులకే ఇవ్వాలి.
- ఎస్‌సి, ఎస్‌టి సబ్‌ప్లాను అమలు చేయాలి, ప్రైవేటు రంగంలో రిజర్వేషన్లు.
- చేతివృత్తులకు రక్షణ, ఆధునిక పరికరాల సరఫరా.
  ప్రభుత్వ రంగ పరిరక్షణ – సహకార రంగ పటిష్టత.
- సహకారడెయిరీ, చక్కెర మిల్లుల పునరుద్ధరణకు ప్రభుత్వం సహాయం చేయాలి.
- పాలకు బోనస్ ధర, చెరకుకు సలహాధర పునరుద్ధరించాలి.

విద్యుత్ ఛార్జీలు పెంచరాదు, ట్రూఅప్ ఛార్జీలు రద్దు

- స్మార్ట్‌మీటర్లు వద్దు.
- మహిళలు, దళితులు, గిరిజనులు, బలహీనవర్గాలపై అత్యాచారాలు, దాడులు అరికట్టాలి, దోషులను కఠినంగా శిక్షించాలి.
- మద్యపానంపై నియంత్రణ.

ప్రజాస్వామిక హక్కులు పరిరక్షించాలి

- ప్రతిపక్షపార్టీలపై ఈడి, సిబిఐ, ఐటి, ఎన్ఐఏ చేస్తున్న కక్షపూరిత దాడులు ఆపాలి.
- దుర్మార్గమైన యుఎపిఏ(ఉపా) చట్టాన్ని రద్దు చేయాలి.
- ప్రజా ఆందోళనలకు అనుమతించాలి–వ్యక్తి స్వేచ్ఛ పత్రికా స్వేచ్ఛను కాపాడాలి
- ఉద్యమాలను అడ్డుకునేందుకు ముందస్తు అరెస్టులు గృహ నిర్బంధాలు ఆపాలి.

ప్రభావితం చేసే కార్యక్రమాలు నిర్వహించొద్దు

- సిఇఒ ఎంకె మీనా

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

స్వయం సహాయక బృందాల సభ్యులను ప్రభావితం చేసే కార్యక్రమాలను నిర్వహించొద్దని సంబంధిత శాఖల అధికారులకు రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్‌కుమార్ మీనా సూచించారు. ఈ మేరకు మంగళవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమల్లో ఉన్నంత వరకు స్వయం సహాయక బృందాల సభ్యులను వ్యక్తిగతంగా, సమిష్టిగా రాజకీయ కోణంలో అభిప్రాయానికి అనుగుణంగా లేదా వ్యతిరేకంగా ప్రభావితం చేసే ఏ విధమైన సమీకరణ, అవగాహన, సర్వే, ఇతర కార్యకలాపాలు నిర్వహించకూడదని పేర్కొన్నారు. నిబంధనల అమలు విషయంలో సెర్ప్ సిఇఒ, మెప్మా మిషన్ డైరెక్టరు ప్రత్యేక శ్రద్ధ, చొరవ చూపాలని ఆదేశించారు.

నాన్‘లోకల్’ రచ్చ

- వలసొచ్చిన సిట్టింగ్‌లకు అందలం
- తిరుపతి జిల్లా రాజకీయ ముఖచిత్రం

ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో

తిరుపతి జిల్లాలో వైసిపిలో మెజార్టీ ‘సిట్టింగ్’లకే అవకాశమిచ్చారు. అయితే టిడిపి–జనసేన–బిజెపి కూటమి అభ్యర్థులకు సంబంధించి లోకల్, నాన్ లోకల్ రచ్చ బజారుకెక్కింది.. వలసొచ్చిన సిట్టింగ్‌లను అందలమెక్కించడంతో దాదాపు పదిరోజులపైనే

తిరుపతి నుంచి ప్రచారం ప్రారంభించిన ఇండియా వేదిక అభ్యర్థి (సిపిఐ) పి.మురళి

‘నాన్‌లోకల్’పై పెద్దఎత్తున విముఖత కనిపించింది. తిరుపతి, సత్యవేడుల్లో ఈ పరిస్థితి తీవ్ర స్థాయిలో ఉండగా, శ్రీకాళహస్తిలోనూ కొంతమేర ప్రభావం కనిపించింది.చివరికి అధినేతల జోక్యంతో అంతా సర్దుకున్నారు. కాంగ్రెస్ విషయానికి వస్తే ఆలస్యంగా అభ్యర్థుల ప్రకటన అనేది నియోజకవర్గ ప్రచారాల్లో కొట్టొచ్చినట్లు కనిపించింది. ఏదిఏమైనా అభ్యర్థుల ప్రచార హోరు మొత్తం ‘సంక్షేమం’ చుట్టూనే తిరుగుతోంది తప్ప ‘స్థానిక’ సమస్యలపై దృష్టి లేకపోవడం గమనార్హం.

తిరుపతి జిల్లాలో ఏడు అసెంబ్లీ, ఒక పార్లమెంట్ నియోజకవర్గం ఉంది. సత్యవేడు, సూళ్లూరుపేట, గూడూరు ఎస్సీ రిజర్వుడ్. తిరుపతి పార్లమెంట్ కూడా ఎస్సీ రిజర్వుడ్.

తిరుపతి పార్లమెంట్ పరిధిలో 17,79,058 ఓట్లు ఉన్నాయి. వైసిపి పార్లమెంట్ అభ్యర్థిగా మద్దిల గురుమూర్తి, కూటమి పొత్తులో భాగంగా బిజెపి నుంచి వి.వరప్రసాద్ బరిలో ఉన్నారు. ప్రస్తుతం గూడూరు వైసిపి సిట్టింగ్ వరప్రసాద్ కావడం గమనార్హం. కాంగ్రెస్ నుంచి కేంద్ర మాజీ మంత్రి చింతామోహన్‌ను ప్రకటించారు.

తిరుపతి అసెంబ్లీ నియోజకవర్గంలో 2,98,239 ఓట్లు ఉన్నాయి. ఇక్కడ కూటమి అభ్యర్థిగా జనసేన నుంచి ఆరణి శ్రీనివాసులు బరిలో ఉన్నారు. ప్రస్తుతం చిత్తూరు వైసిపి సిట్టింగ్ ఎంఎల్ఎ. సీటు రాకపోవడంతో తిరుపతికి వలసొచ్చి కూటమి తరపున జనసేన నుంచి బరిలో నిలిచారు. ఇండియా వేదిక నుంచి సిపిఐ అభ్యర్థిగా పి.మురళి పోటీలో ఉన్నారు. వైసిపి నుంచి సిట్టింగ్ ఎంఎల్ఎ భూమన కరుణాకర్‌రెడ్డి తనయుడు భూమన అభినయ్‌రెడ్డి పోటీలో ఉన్నారు. తిరుపతి నియోజకవర్గం ఏర్పడినప్పటి నుంచి ఈసారి టిడిపి పోటీలో లేకపోవడం ప్రథమం. ఈ ప్రభావం అసమ్మతి బుజ్జగింపు కార్యక్రమం అధినేతలకు దాదాపు పక్షం రోజులపైనే నడిచింది.

శ్రీకాళహస్తిలో 2,43,197 ఓట్లు ఉన్నాయి. వైసిపి అభ్యర్థిగా సిట్టింగ్ ఎంఎల్ఎ బియ్యపు మధుసూదన్‌రెడ్డి, టిడిపి నుంచి మాజీ మంత్రి బొజ్జల గోపాలక్రిష్ణారెడ్డి తనయుడు బొజ్జల సుధీర్‌రెడ్డి పోటీలో ఉన్నారు. ఇండియా వేదికగా కాంగ్రెస్ అభ్యర్థి పోతుగుంట రాజేష్‌నాయుడు బరిలో ఉన్నారు. పోతుగుంట రాజేష్‌నాయుడు గతంలో టిడిపిలో ఉన్న (లేట్) పోతుగుంట గురవయ్యానాయుడు ట్రస్టు బోర్డు ఛైర్మన్‌గా ఉన్నారు. టిడిపి ఓట్లు చీల్చే అవకాశం ఉంది.

చంద్రగిరిలో ముగ్గురు పోటీలో ఉన్నారు. టిడిపి నుంచి పులివర్తి నాని రెండు దఫాలుగా పోటీ చేస్తూనే ఉన్నారు. వైసిపి నుంచి సిట్టింగ్ ఎంఎల్ఎ చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి తనయుడు చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి బరిలో ఉన్నారు. కాంగ్రెస్ నుంచి కనపర్తి శ్రీనివాసులు అలియాస్ వాసు పోటీలో ఉన్నారు. 3,89,016వేల ఓట్లు ఉన్నాయి. కాంగ్రెస్ అభ్యర్థి ఓట్లు చీల్చేది నామమాత్రమే. గతంలో అతను పోటీ చేయగా కేవలం ఐదువేల ఓట్లు మాత్రమే తెచ్చుకున్నారు.

గూడూరు నియోజకవర్గంలో 2,40,388 ఓట్లు ఉన్నాయి. టిడిపి నుంచి పాశం సునీల్‌కుమార్ పోటీలో ఉన్నారు. వైసిపి నుంచి మేరుగ మురళి బరిలో ఉన్నారు. ఇండియా వేదిక నుంచి వేమయ్య పోటీలో ఉన్నారు. గతంలో వేమయ్య గూడూరు మండల పరిషత్ అధ్యక్షులుగా పనిచేశారు. వైసిపి ఓట్లు చీల్చే అవకాశం ఉంది. మేరుగ మురళి పోటీలో ఉంటే వైసిపికి నష్టమని జగన్మోహన్‌రెడ్డి అభ్యర్థిని మార్చే యోచన ఉన్నట్లు సమాచారం.

ఎట్టకేలకు తిరుపతిలో జనసేన అభ్యర్థి ఆరణి శ్రీనివాసులుకు ప్రచారం చేస్తున్న టిడిపి అసమ్మతి నేత మాజీ ఎంఎల్ఎ ఎం.సుగుణమ్మ

సూళ్లూరుపేటలో 2,37,700 ఓట్లు ఉన్నాయి. సిట్టింగ్ ఎంఎల్ఎ వైసిపి కిలివేటి సంజీవయ్య పోటీలో ఉన్నారు. టిడిపి నుంచి మాజీ ఎంపి నెలవల సుబ్రమణ్యం కుమార్తె నెలవల విజయశ్రీ బరిలో ఉన్నారు. కాంగ్రెస్ అభ్యర్థిగా తిలక్‌బాబు బరిలో ఉన్నారు. సిట్టింగ్ ఎంఎల్ఎ అవినీతి అక్రమాల వల్ల టిడిపికి ఛాన్స్ ఉందని ప్రచారం. సత్యవేడు నియోజకవర్గంలో 2,14,500 ఓట్లు ఉన్నాయి. వైసిపి నుంచి నాన్‌లోకల్‌గా నూకతోటి రాజేష్ బరిలో నిలిచారు. వైసిపి సిట్టింగ్ ఎంఎల్ఎగా ఉన్న ఆదిమూలం టిడిపికి వలసొచ్చి నిలిచారు. కాంగ్రెస్ అభ్యర్థి బాబు ఉన్నారు. బాబు క్రిష్టియన్ ఫాదర్‌గా ఉన్నారు. గత ఎన్నికల్లో 5 శాతం ఓట్ల తేడాతో వైసిపి గెలుపొందింది. ఈసారి 6 శాతం ఓట్లు కోల్పోనుంది.

వెంకటగిరి నియోజకవర్గంలో 2,39,240 ఓట్లున్నాయి. ఇక్కడ యాదవ సామాజికవర్గం ఓట్లు గణనీయం. చేనేత కార్మికులు అధికం. నియోజకవర్గం మొత్తం మీద 85శాతం బిసి సామాజికవర్గం ఓట్లు గణనీయం. వైఎస్ఆర్ కాంగ్రెస్ నుంచి మాజీ ముఖ్యమంత్రి నేదురుమల్లి జనార్ధన్‌రెడ్డి పెద్ద కుమారుడు నేదురుమల్లి రాంకుమార్‌రెడ్డి బరిలో ఉన్నారు. మాజీ ఎంఎల్ఎ కురుగొండ్ల రామకృష్ణ కుమార్తె కురుగొండ్ల లక్ష్మిప్రియ పోటీలో ఉన్నారు. కాంగ్రెస్ అభ్యర్థిని ఇక్కడ ప్రకటించలేదు. ఎక్కువమంది బిసి ఓటర్లు ఉండడంతో టిడిపికే అనుకూల పవనాలు.

ఎన్‌టిఆర్ జిల్లాలో పోటీ ఆసక్తికరం

- కేశినేని సోదరులు ముఖాముఖి పోటీ
- ‘కార్పొరేట్’ నేత సుజనా చౌదరి ఎదురీత

ఎన్‌టిఆర్ జిల్లాలో విజయవాడ ఎంపితోపాటు ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో పోటీ ఆసక్తికరంగా ఉంది. రాజధాని ప్రాంతం కావడంతోపాటు టిడిపికి పట్టున్న ఈ జిల్లాలో గత ఎన్నికల్లో అనూహ్యంగా వైసిపి హవా సాగింది. ఎంపి సీటుతోపాటు ఒక అసెంబ్లీ సీటులో మాత్రమే టిడిపి గెలవగలిగింది. వైసిపి ఆరు అసెంబ్లీ స్థానాలను కైవసం చేసుకుంది. వచ్చే ఎన్నికల్లో కేశినేని సోదరులు ఎంపి స్థానంలో, అసెంబ్లీ సీట్లలో ఉద్దండులు పోటీపడడంతో ఆసక్తి నెలకొంది.

నాని వర్సెస్ చిన్ని

విజయవాడ పార్లమెంటు నియోజకవర్గంలో వైసిపి తరపున సిట్టింగు ఎంపి కేశినేని శ్రీనివాస్ (నాని), టిడిపి తరపున కేశినేని శివ సాయినాథ్ (చిన్ని) పోటీలో ఉన్నారు. ఈ ఇద్దరూ సోదరులే. టిడిపి టికెట్ నిరాకరించడంతో నాని ఇటీవలే వైసిపిలో చేరి ఆ పార్టీ తరపున పోటీ చేస్తున్నారు. దీంతో టిడిపి అధిష్టానం ఆయన సోదరుడు చిన్నిని రంగంలోకి దించింది. విజయవాడ తూర్పు అసెంబ్లీ నుంచి వైసిపి, టిడిపి అభ్యర్థులుగా దేవినేని అవినాష్, గద్దె రామ్మోహనరావు పోటీలో ఉన్నారు. ఇద్దరూ కమ్మ సామాజిక తరగతికి చెందినవారే. సిట్టింగ్ ఎమ్మెల్యే గద్దెకు ఆ సామాజిక తరగతి అండగా ఉంది. టిడిపి రాష్ట్ర కార్యాలయంపైన, ఆ పార్టీ నేత పట్టాభి ఇంటిపైన దాడిలో అవినాష్ పాత్ర ఉందనే అభిప్రాయంతో ఉన్న ఆ సామాజిక తరగతి ఆయనకు వ్యతిరేకంగా పనిచేస్తోంది. అయితే గత ఎన్నికల్లో జనసేన అభ్యర్థిగా పోటీచేసిన బత్తిన రాము వైసిపిలో చేరడం, కమ్మ సామాజిక తరగతికి చెందిన నేత యలమంచిలి రవి ఆయనకు అండగా ఉన్నారు.

బాబూరావుకు ప్రజాదరణ

సెంట్రల్ నియోజకవర్గ వైసిపి అభ్యర్థిగా ఎమ్మెల్యే వెలంపల్లి

శ్రీనివాసరావు, టిడిపి అభ్యర్థిగా మాజీ ఎమ్మెల్యే బొండా ఉమా, ఇండియా వేదిక తరపున సిపిఎం అభ్యర్థిగా పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్ బాబూరావు పోటీలో ఉన్నారు. ఇక్కడ సిట్టింగు ఎమ్మెల్యేగా ఉన్న మల్లాది విష్ణును కాదని పశ్చిమం నుంచి వెలంపల్లిని తీసుకొచ్చి వైసిపి ప్రయోగం చేస్తోంది. ఆయనకు విష్ణు సహకారం అంతంతమాత్రంగానే ఉంది. బొండాకు జనసేనతో పొత్తు కలిసి వచ్చే అవకాశం ఉంది. ప్రజా సమస్యలపై పోరాడుతూ.. నిత్యం ప్రజల మధ్య ఉండే సిపిఎం అభ్యర్థి సిహెచ్ బాబూరావుకు ప్రజాదరణ ఎక్కువగా ఉంది. పశ్చిమ వైసిపి అభ్యర్థిగా షేక్ ఆసిఫ్, కూటమి నుంచి బిజెపి అభ్యర్థిగా రాజ్యసభ మాజీ సభ్యులు సుజనా చౌదరి పోటీలో ఉన్నారు. ఆసిఫ్‌కు ముస్లిం మైనారిటీ ఓట్లు బలంగా ఉన్నాయి. అలాగే ఎక్కువ ప్రభావం చూపే నగరాలు సామాజిక వర్గానికి పోతిన వెంకట మహేష్ ఇటీవల జనసేన నుండి వైసిపిలో చేరడం ఆయనకు కలిసొచ్చే అవకాశం ఉంది. ప్రత్యక్ష ఎన్నికల్లో మొదటిసారి పోటీ చేస్తున్న సుజనా గతంలో టిడిపిలో బలమైన నేతగా ఉన్నారు. కేంద్ర మంత్రిగా పనిచేశారు. కార్పొరేట్ రాజకీయాలు చేయగల ఆయనకు టిడిపి నేతల సహకారం ఉన్నా సామాజిక పొందికల నేపథ్యంలో గెలుపు కోసం ఎదురీదుతున్నారు. ఇక్కడ ఇండియా వేదిక నుండి సిపిఐ అభ్యర్థిగా ఆ పార్టీ విజయవాడ నగర కార్యదర్శి జి కోటేశ్వరరావు పోటీ చేస్తున్నారు. మైలవరం వైసిపి అభ్యర్థిగా జడ్‌పిటిసి సభ్యులు ఎస్ తిరుపతిరావు, టిడిపి అభ్యర్థిగా సిట్టింగు ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్, కాంగ్రెస్ అభ్యర్థిగా ఆ పార్టీ ఎన్‌టిఆర్ జిల్లా అధ్యక్షులు బొల్లా కిరణ్ రంగంలో ఉన్నారు. వసంత ఇటీవల వైసిపి నుంచి టిడిపిలో చేరారు. ఆయనకు టిడిపి టికెట్ కేటాయించింది. మాజీ మంత్రి దేవినేని ఉమా, పార్టీ సీనియర్ నేత బొమ్మసాని సుబ్బారావు టికెట్‌ను ఆశించి భంగపడ్డారు. ఉమా నుంచి వసంతకు అంతగా సహకారం లేదు. సామాన్యుడైన వైసిపి అభ్యర్థి తిరుపతిరావు.. వసంతను ఎదుర్కోవడం ఆసక్తి రేకెత్తిస్తోంది. తిరువూరు (ఎస్‌సి) నుంచి వైసిపి అభ్యర్థిగా మాజీ ఎమ్మెల్యే నల్లగట్ల స్వామిదాసు, టిడిపి అభ్యర్థిగా కొలికపూడి శ్రీనివాస్, కాంగ్రెస్ అభ్యర్థిగా లాము తాంతియా కుమారి పోటీలో ఉన్నారు. స్వామిదాసు ఇటీవల టిడిపి నుంచి వైసిపిలో చేరారు. విజయవాడ ఎంపి కేశినేని నాని మద్దతు ఆయనకు బాగా ఉంది. రాజధాని అమరావతి ప్రాంతంలో రైతు ఉద్యమాలు చేసిన కొలికపూడి దూకుడు మనస్తత్వం మైనస్‌గా ఉంది. కాంగ్రెస్ అభ్యర్థి లాము తాంతియా కుమారి... మాజీ మంత్రి కోనేరు రంగారావు కుమార్తె. ఆమె గతంలో జడ్‌పిటిసిగా గెలుపొందారు. నందిగామ (ఎస్‌సి) నుంచి వైసిపి అభ్యర్థిగా సిట్టింగ్ ఎమ్మెల్యే మొండితోక జగన్మోహనరావు, టిడిపి అభ్యర్థిగా మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య, కాంగ్రెస్ అభ్యర్థిగా మంద వజ్రయ్య రంగంలో ఉన్నారు. జగ్గయ్యపేట వైసిపి అభ్యర్థిగా సిట్టింగ్ ఎమ్మెల్యే సామినేని ఉదయభాను, టిడిపి అభ్యర్థిగా మాజీ ఎమ్మెల్యే శ్రీరామ్‌తాతయ్య (రాజగోపాల్) పోటీ చేస్తున్నారు.

\- ఎం.బి.నాథన్

1989 ఎన్నికలు – టిడిపి ఓటమి

1983, 1985 ఎన్నికల్లో ఘన విజయాలు సాధించిన తెలుగుదేశం పార్టీ 1989 ఎన్నికల్లో ఓడిపోయింది. 1985లో మూడు చోట్ల నుంచి పోటీ చేసి గెలుపొందిన ఎన్‌టిఆర్.. 1989లో రెండు సీట్లలో అనంతపురం జిల్లా హిందూపూర్, మహబూబ్‌గనర్ జిల్లా కల్వకుర్తిలో పోటీ చేశారు. హిందూపూర్ నియోజకవర్గంలో గెలిచినా కల్వకుర్తిలో ఎన్‌టిర్ ఓటమి పాలయ్యారు. ఆయన కాంగ్రెస్ అభ్యర్థి చిత్తరంజన్ దాసు చేతిలో 3,568 ఓట్ల తేడాతో ఓడిపోయారు. కాంగ్రెస్ దాదాపు మూడింట రెండు వంతుల మెజారిటీ సాధించింది. ఈ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ ఓటమికి రెండు ప్రధానాంశాలు కారణం అయ్యాయి. ఒకటి 1988లో ఎన్‌టిఆర్ ఉన్నపళంగా మంత్రులందరినీ బర్తరప్ చేసి కొత్తగా మంత్రులను నియమించుకున్నారు. అలాగే 1988 డిసెంబరు 26 కాంగ్రెస్ శాసనసభ్యుడు వంగవీటి మోహనరంగా హత్య జరిగింది. ఈ రెండు అంశాలూ సంచలనమై తెలుగుదేశం పార్టీ ఓటమికి దారితీశాయి.

రాష్ట్రాన్ని అట్టుడికించిన మోహన రంగా హత్య

విజయవాడ తూర్పు అసెంబ్లీ నియోజకవర్గం నుంచి పోటీ చేసి (జైలు నుంచి) గెలుపొందిన శాసనసభ్యుడు వంగవీటి మోహనరంగాను1988 డిసెంబరులో హత్య రాష్ట్రంలో సంచలనం కలిగించింది. నిరాహార దీక్షలో ఉన్న మోహన రంగాను హత్య చేసిన తర్వాత విజయవాడ నగరం హింసాకాండను చవిచూసింది. దాదాపు 40 రోజులపాటు అట్టుడికిపోయింది. ఒక సామాజిక తరగతి మోహనరంగాను తమ తిరుగులేని నాయకుడిగా పరిగణించారు. విజయవాడ నగరంలో 40 రోజులపాటు కర్ఫ్యూ కొనసాగింది. హత్య జరిగిన వెంటనే బాధ్యత వహిస్తూ హోం మంత్రిగా ఉన్న డాక్టరు కోడెల శివప్రసాదరావు రాజీనామా చేశారు. రెండు ప్రధాన సామాజిక తరగతుల మధ్య జరిగిన అల్లర్లలో పెద్దఎత్తున ప్రాణ నష్టం జరిగింది. ఉభయగోదావరి, కృష్ణా, గుంటూరు జిల్లాల్లో అల్లర్లు చెలరేగాయి. ఒక సామాజిక తరగతి వారి ఆస్తులను లక్ష్యంగా చేసుకుని దాడులు జరిగాయి. దాదాపు 40 రోజులపాటు కర్ఫ్యూ విధించడం వల్ల జనజీవనం అస్తవ్యస్తమై నానా అగచాట్లకు గురయింది. ఈ నేపథ్యంలో జరిగిన ఎన్నికల్లో ఎన్‌టిఆర్ ప్రభుత్వం మహాభినిష్క్రమణ చేసింది.

మర్రి చెన్నారెడ్డి

నేదురుమిల్లి జనార్ధనరెడ్డి

కోట్ల విజయభాస్కరరెడ్డి

ఎన్.టి.రామారావు

పువ్వాడ నాగేశ్వరరావు

బోడేపూడి వెంకటేశ్వరరావు

రెండంకెల సీట్లకు తగ్గిపోయిన తెలుగుదేశం

ఆ పరిస్థితుల్లో జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ 181 సీట్లు సాధించి తెలుగుదేశం పార్టీ సీట్లను రెండంకెల స్థాయికి తగ్గించింది. తెలుగు దేశం పార్టీకి 74 స్థానాలు మాత్రమే వచ్చాయి. మొత్తం స్థానాలు 294 కాగా కాంగ్రెస్ 287 స్థానాలకే పోటీ చేసింది. 1,35,39,785 (48.21 శాతం) ఓట్లు సాధించింది. తెలుగుదేశం పార్టీ 241 స్థానాలకు పోటీ చేసి 1,05,06,982 (34.54 శాతం) ఓట్లు వచ్చాయి. ఇక టిడిపి మిత్రపక్షాలుగా పోటీ చేసిన సిపిఐ 19 స్థానాల్లో పోటీ చేసి 9 స్థానాలను గెలుచుకుంది. ఈ పార్టీకి 7,58,770 (2.64 శాతం) ఓట్లు సాధించింది. సిపిఐ(ఎం) 15 సీట్లలో పోటీ చేసి 6 స్థానాల్లో విజయం సాధించింది. ఈ పార్టీకి 7,07,686 (2.46 శాతం) ఓట్లు లభించాయి. బిజెపి 12 స్థానాల్లో పోటీ చేసి 5 స్థానాల్లో గెలిచి 5,12,305 (1.78 శాతం) ఓట్లు సాధించింది. అంతకుముందటి జనతా పార్టీనుంచి ఏర్పడిన జనతాదళ్ 4 స్థానాల్లో పోటీ 1 స్థానంలో గెలిచింది. జనతాపార్టీ (జయప్రకాశ్‌నారాయణ్), లోక్‌దళ్ వంటి పార్టీలు ఎన్నికల్లో ప్రభావం చూపలేకపోయాయి. ఇండిపెండెంట్లు 946 మంది పోటీ చేసి 15 మంది విజయం సాధించారు.

1989లో పార్టీల బలాబలాలు (మొత్తం సీట్లు 294)

పార్టీ	పోటీ	గెలుపు	ఓట్లు	శాతం
కాంగ్రెస్	287	181	1,35,39,785	48.21
తెలుగుదేశం	241	74	1,05,06,982	34.54
సిపిఐ	19	09	7,58,770	2.64
సిపిఐ(ఎం)	15	06	7,06,686	2.46
బిజెపి	12	05	5,12,305	1.78
ఇండిపెండెంట్లు	946	15	18,93,156	6.58

ముఖ్యమంత్రిగా మర్రి చెన్నారెడ్డి, ప్రతిపక్ష నేతగా ఎన్‌టిఆర్

ముఖ్యమంత్రిగా సీనియర్ కాంగ్రెస్‌నేత మర్రి చెన్నారెడ్డి పదవీ ప్రమాణ స్వీకారం చేశారు. గుర్తింపు పొందిన ప్రతిపక్ష నేతగా ఎన్.టి.రామారావు ఎన్నికయ్యారు. సిపిఐ శాసనసభా పక్ష నేతగా.. పువ్వాడ నాగేశ్వరరావు, సిపిఎం శాసనభా పక్ష నేతగా బోడేపూడి వెంకటేశ్వరరరావు ఎన్నికయ్యారు. ఇక్కడొక విషయాన్ని ప్రత్యేకంగా పేర్కొనాలి. “వెనుకటి గుణమేల మాను” అన్న చందంగా ఈ సారీ కాంగ్రెస్ ఈ పదవీకాలంలో ముగ్గురు ముఖ్యమంత్రులను మార్చింది. హైదరాబాద్‌లో మత కలహాల పేర, ఇతరత్రా కారణాలతో కేంద్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఇక్కడ ముఖ్యమంత్రులను మార్చేసింది. చెన్నారెడ్డి 1989 డిసెంబరు 3 నుంచి 1990 డిసెంబరు 17 వరకు అంటే సుమారు ఒక ఏడాది 14 రోజులపాటు ముఖ్యమంత్రి పదవిలో ఉన్నారు. తరువాత 1990 డిసెంబరు 11 నుంచి 1992 అక్టోబరు 9 వరకు ఒక సంవత్సరం 297 రోజులపాటు నేదురుమిల్లి జనార్ధనరెడ్డి ముఖ్యమంత్రిగా పనిచేశారు. ఆ తరువాత అదే ఏడు అక్టోబరు 10 నుంచి 1994 డిసెంబరు 12 వరకు 2 సంవత్సరాల 63 రోజులు కోట్ల విజయభాస్కరరెడ్డి ముఖ్యమంత్రిగా పనిచేవారు.

\- యు. రామకృష్ణ

సంపాదకీయం

యుద్ధాన్ని ఎగదోయొద్దు!

పశ్చిమాసియా నేడు పెను యుద్ధ విపత్తు అంచున ఉందన్నది నిజం. దీనికి అగ్గి రాజేసే పని చేయొద్దని పశ్చిమ దేశాల ప్రభుత్వాలు ఇజ్రాయిల్‌కు విజ్ఞప్తి చేశాయి. ఇటువంటి పైపై విజ్ఞప్తుల వల్ల ప్రయోజనం ఉండదు. దీనికి కచ్చితంగా అంగీకరించేలా యుద్ధోన్మాది నెతన్యాహు మెడలు వంచాలి. గత వారాంతంలో 300 డ్రోన్లు, క్షిపణులతో తమపై దాడి చేయడం ద్వారా ఇరాన్ కవ్వింపు చర్యకు పాల్పడిందని ఇజ్రాయిల్ నిందిస్తోంది. సిరియా రాజధాని డమాస్కస్‌లోని ఇజ్రాయిల్ కాన్సులేట్ లో ఇద్దరు జనరల్స్‌తో సహా 13 మంది సైనిక అధికారులను, దౌత్యవేత్తలను వైమానిక దాడి ద్వారా చంపేసిన తన అరాచక చర్య గురించి ఇజ్రాయిల్ మాట్లాడదు. దానిని వెనకేసుకొస్తున్న అమెరికా, బ్రిటన్, ఫ్రాన్స్, జర్మనీ, ఇతర పశ్చిమ దేశాలు ఆ ఊసెత్తవు. అంతర్జాతీయ చట్టాల ప్రకారం డమాస్కస్‌లో కాన్సులేట్‌పై దాడి ఇరాన్‌పై జరిగిన దాడే అవుతుంది. ఇజ్రాయిల్ సాగించిన అరాచక చర్యను మాటమాత్రంగా కూడా ఖండించని ఈ దేశాలు ఇరాన్ ప్రతీకార చర్యను మాత్రం వెంటనే ఖండించాయి. డమాస్కస్‌లో జరిగిన దాడిలో 13 మంది ఇరానీ అధికారులు మరణించారు. దౌత్య కార్యాలయం పూర్తిగా ధ్వంసమైంది. ఇరాన్ ప్రతీకార చర్యలో ఎలాంటి ప్రాణ నష్టం కానీ, విధ్వంసం కానీ చోటుచేసుకోలేదు. ఇరాన్ ఏదో అకస్మాత్తుగా తీసుకున్న చర్యకాదు ఇది. కొన్ని గంటల ముందే నోటీసు ఇచ్చింది. తన డ్రోన్లను ఇజ్రాయిల్ నిర్వీర్యం చేస్తుందని తెలుసు. ప్రతీకార చర్య తరువాత కాన్సులేట్‌పై దాడికి వన్‌టైమ్ పనిష్మెంట్ పూర్తయిందని, దీనిపై గనుక ఇజ్రాయిల్ మళ్లీ దాడి చేస్తే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించింది. ఇరాన్‌ను ముగ్గులోకి లాగడం ద్వారా దీనిని ప్రాంతీయ యుద్ధంగా మార్చాలని ఇజ్రాయిల్ ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగానే డమాస్కస్‌లో కాన్సులేట్‌పై దాడి చేసింది. ఇరాన్‌ను దుష్ట రాజ్యంగా పశ్చిమ దేశాలు చిత్రిస్తున్నాయి నిజానికి ఈ ప్రాంతంలో దుష్ట రాజ్యం ఏదైనా ఉన్నదీ అంటే అది ఇజ్రాయిలే. ఇరాన్ డ్రోన్ దాడిని ఇజ్రాయిల్‌తోబాటు అమెరికా, బ్రిటన్, ఫ్రాన్స్ అడ్డుకున్నాయని బ్రిటన్ విదేశాంగ మంత్రి డేవిడ్ కెమరాన్ గొప్పగా చెప్పుకున్నారు. ఇజ్రాయిల్‌కు పలు అంచెల భద్రత కల్పిస్తున్న ఈ దేశాలు గాజాలో ప్రజలను రక్షించడానికి ఎలాంటి రక్షణ ఎందుకు కల్పించలేదు? పశ్చిమ దేశాల కపట వైఖరికి ఇదొక నిదర్శనం.

లెబనాన్, సిరియా, ఇరాక్‌లపై పలుమార్లు దాడులు చేసి, ఇరాన్‌ను రెచ్చగొట్టి, మధ్య ప్రాచ్యంలో సంఘర్షణలను పెంచడం ద్వారా అమెరికా, పశ్చిమ దేశాల నుంచి మరింత సాయం పొందడం, దేశీయంగా తన అధికారం కొనసాగించుకోవడం లక్ష్యంగా నెతన్యాహు ఎత్తులు వేస్తున్నాడు. యుద్ధం ఆగితే నెతన్యాహు నేతృత్వంలోని మితవాద సంకీర్ణాన్ని గద్దె దింపేందుకు సిద్ధంగా ఉన్న ఇజ్రాయిలీలు ఇప్పటికే ఆందోళనలు చేస్తున్నారు. అమాయకులను ఊచకోత కోయడం మినహా, బందీలందరినీ విడిపిస్తానని, హమాస్ నాయకత్వాన్ని నాశనం చేస్తానని పెట్టుకున్న యుద్ధ లక్ష్యాలేవీ నెరవేర్చలేదని, దేశాన్ని అప్రతిష్టపాల్జేస్తున్నారన్న ఆగ్రహం ఇజ్రాయిలీయుల్లో వ్యక్తమవుతోంది.

రంజాన్ సందర్భంగానైనా గాజాలో కాల్పుల విరమణకు పిలుపునిస్తూ ఐరాస భద్రతా మండలి అత్యధిక మెజారిటీతో తీర్మానం చేసినప్పటికీ, ఇజ్రాయిల్ తన దాడులను తీవ్రతరం చేసింది. అమెరికా ఓటింగ్‌కు దూరంగా ఉండి, తీర్మానం ఆమోదానికి అనుమతించినా ఇజ్రాయిల్ తీరులో మార్పులేకపోవడం అమెరికా, పశ్చిమ దేశాల గుడ్డి మద్దతు ఫలితమే. నెతన్యాహు యుద్ధ నేరాలపై లాటిన్ అమెరికా దేశమైన నికరాగ్వా ఐసిసి బోనులో నిలబెట్టినా, పశ్చిమ దేశాల ఒత్తిళ్లతో శిక్షించలేని దుస్థితిలో ఉంది.

దౌత్యపరంగా తటస్థం అంటూనే పెగాసస్ తదితర స్పైవేర్లతో ఇజ్రాయిల్‌తో అల్లుకున్న మితవాద బంధాన్ని మోడీ సర్కారు కొనసాగిస్తోంది. ఇంత చేస్తున్నా ఇరాన్ సంయమనం పాటిస్తూనే... ఇజ్రాయిల్ నౌకలో ఉన్న భారతీయులు 17 మందిని కలుసుకోవడానికి అనుమతించింది. స్వాతంత్ర్యోద్యమ కాలం నుంచి వస్తున్న పాలస్తీనా అనుకూల వైఖరిని విడనాడడం ద్వారా యూదు దురహంకారానికి మద్దతు ఇవ్వడం దేశానికి ప్రమాదకరం. నౌకలో ఉన్న వారిని త్వరగా స్వదేశాలకు తరలించేందుకు కేంద్రం చర్యలు తీసుకోవాలి. అమెరికా తొత్తుగా మారకుండా స్వతంత్రవైఖరిని తీసుకోవాలి. పాలస్తీనాపై దాష్టీకానికి ఇప్పటికైనా ముగింపు పలకాలి. పశ్చిమ దేశాలు ఇజ్రాయిల్‌కు ఆయుధాలు అందించడం మానాలి.

సందర్భం

ప్రతి దాంపత్యంలోను రెండు వైవాహిక జీవితాలు వుంటాయి.
ఒకటి ఆమెది. రెండు అతనిది.
అతనిది ఎప్పుడూ ఆమె దానికంటే మెరుగ్గా వుంటుంది.

- జెస్సీ బెర్నార్డ్,
సామాజికవేత్త.

ఇంటర్వ్యూ

వామపక్షాల బలం పెరగాలి

కార్పొరేట్లు-మతం కుమ్మక్కయి దేశాన్ని కొల్లగొడుతున్నాయి. బిజెపి అనుమతిస్తున్న ఈ దోపిడికి టిఎంసి వంటి ప్రాంతీయ పార్టీలు మద్దతునిస్తున్నాయి. కార్పొరేట్ సంస్థలు ఎలక్టోరల్ బాండ్ల ద్వారా పాలక వర్గ రాజకీయ పార్టీలకు రూ. వేల కోట్లు చందాలిచ్చి దందా చేసుకోవడం చూశాం. క్విడ్ ప్రో కో (నీకు ఇంత నాకు అంత) పద్ధతిలో ప్రజల ఉద్యోగాలు, ఆరోగ్యం, విద్య, పర్యావరణ వ్యవస్థలన్నిటిపైనా దాడికి దిగడం చూస్తున్నాం. పైగా రాజ్యాంగంలో పొందుపరిచిన ప్రజాస్వామ్య, లౌకిక, గణతంత్ర, సమాఖ్య వ్యవస్థ ఉనికి బిజెపి పాలనలో ప్రమాదంలో పడింది. బిజెపి 'ఒకే దేశం, ఒకే ఎన్నికలు' జపం చేస్తున్నందున...ఇదే చివరి ఓటుగా మారే అవకాశముంది. ఈ పరిస్థితుల్లో వామపక్షాల బలం పెరగాల్సి వుందని, సామాజిక నిబద్ధత, రాజకీయ నైపుణ్యం కలిగిన ప్రతినిధులు పార్లమెంటుకు చేరుకోవాల్సి వుందంటున్నారు సిపిఎం పశ్చిమ బెంగాల్ రాష్ట్ర కార్యదర్శి, మాజీ ఎం.పి మహ్మద్ సలీమ్.

'దేశాభిమాని' పత్రికకు ఆయన ఇచ్చిన ఇంటర్వ్యూ విశేషాలు...

ఈ లోక్‌సభ ఎన్నికల ప్రాముఖ్యత ఏమిటి?

సాధారణ ఎన్నికల ముంగిట్లో వున్నాం. అయితే ఇప్పుడు జరుగుతున్న ఎన్నికలకు ఓ ప్రాధాన్యత వుంది. దేశంలో ఇంకెన్ని ఎన్నికలు జరుగుతాయో తేల్చే ఎన్నికలివి. 'ఒకే దేశం, ఒకే ఎన్నికలు' అని బిజెపి చెప్తున్నది. అందువల్ల ఇదే చివరి ఓటు అయ్యే అవకాశం కూడా ఉంది. బిజెపి పదేళ్ల పాలనలో రాజ్యాంగంలో పొందుపరిచిన ప్రజాస్వామిక, లౌకిక, సమాఖ్య రిపబ్లిక్ ఉనికి ప్రమాదంలో పడింది. దేశంలో ప్రజాస్వామ్యం లేకుండా లౌకికవాదం వుండదు. సెక్యులరిజం లేకుండా ప్రజాస్వామ్యం వుండదు. బిజెపి ఆర్‌ఎస్‌ఎస్ మద్దతుతో లౌకిక, ప్రజాతంత్ర రిపబ్లిక్‌కు చరమగీతం పాడుతోంది. మామూలుగా ఎన్నికలంటే రాజకీయ పోరాటం. ఈ ఎన్నికలలో ఆలోచనల మధ్య పోరు జరుగుతున్నది.

ప్రతిపక్ష నేత ఎవరు? అని నరేంద్ర మోడీ ప్రశ్నించారు. ఇక్కడ నాయకుడు ఎవరన్నది సమస్య కాదు. విధానాలు ముఖ్యం. పార్లమెంట్‌లో కార్పొరేట్ ప్రతినిధులు వుంటారు. కార్పొరేట్లు-మతం కుమ్మక్కయి దేశాన్ని నాశనం చేస్తున్నాయి. సహజ వనరులను కూడా కొల్లగొడుతున్నారు. బిజెపి అనుమతిస్తున్న ఈ దోపిడికి టిఎంసి వంటి ప్రాంతీయ పార్టీలు మద్దతునిస్తున్నాయి. కార్పొరేట్ సంస్థలు ఎలక్టోరల్ బాండ్ల ద్వారా రాజకీయ పార్టీలకు వేల కోట్ల రూపాయల పెట్టుబడులు పెట్టడం చూశాం. లాభాల కోసం ప్రజల ఉద్యోగాలు, ఆరోగ్యం, విద్య, పర్యావరణ వ్యవస్థలు...అన్నిటిపైనా దాడికి దిగడం చూస్తున్నాం.

జమ్మూకాశ్మీర్, మణిపూర్‌లు బిజెపి విభజిత, విద్వేష విధానాలకు బలి అయ్యాయి. 'హిందూ రాష్ట్ర' పేరుతో భారత దేశాన్ని ఫాసిస్టు మతపరమైన దేశంగా మార్చే ప్రణాళికతో ఆర్‌ఎస్‌ఎస్ అడుగులు వేస్తోంది. అయితే ఇటువంటి దుష్ట పన్నాగాలకు ముగింపు పలికే అవకాశాన్ని ఈ ఎన్నికలు మనకు అందించాయి.

బెంగాల్‌లో పరిస్థితి ఏమిటి?

బెంగాల్ వివిధ మతాలు, సంస్కృతుల మిశ్రమం. ఇస్లాం, సూఫీ, క్రిస్టియన్, జైన మతాలు ఇక్కడ వున్నాయి. కేరళలో నారాయణగురు ముందుకు తెచ్చిన ఉద్యమమే బెంగాల్‌లో జరిగింది. మతాన్ని, భాషను రాజకీయంగా వినియోగించడాన్ని బెంగాల్ ఎప్పుడూ వ్యతిరేకిస్తుంది. బెంగాలీ కూడా మిశ్రమ భాషే. పోర్చుగీస్, పర్షియన్, అరబిక్, సంస్కృతం, ఇంగ్లీష్, టర్కిష్ భాషల మిశ్రమం బెంగాలీ. ఈ విధమైన వైవిధ్యం కలిగి వున్నందుకు బెంగాల్ ఎంతగానో గర్వించింది. అయితే, మమతా బెనర్జీ సహకారంతో ఆర్‌ఎస్‌ఎస్ వీటన్నింటినీ నాశనం చేసింది.

ఆర్‌ఎస్‌ఎస్, బిజెపిలను అంగీకరించడానికి ఎవరూ సిద్ధంగా లేని సమయంలో వాటికి బెంగాల్‌లో ఒక అడ్రస్ కల్పించింది మమతా బెనర్జీ, తృణమూల్ కాంగ్రెస్సే. బెంగాల్‌లో మమత ఒకప్పుడు బిజెపిని జాతీయ మిత్రపక్షంగా అభివర్ణించారు. 2014లో కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చాక రాష్ట్రంలోని టిఎంసి ప్రభుత్వంలో అవినీతి పెరిగిపోయింది. నేడు బెంగాల్‌లో అవినీతి తీవ్ర సమస్యగా వుంది.

సిపిఎం, వామపక్షాలు బలంగా ఉన్న ప్రాంతాల్లో బిజెపి ఎదగలేకపోయింది. బిజెపిని, దాని మిత్రపక్షాలను, పూర్వ మిత్రపక్షాలను ఓడించడమే లెఫ్ట్‌ఫ్రంట్ విధానం. నిబద్ధత, రాజకీయ అవగాహన ఉన్న ప్రజాప్రతినిధులు పార్లమెంటుకు రావాలి. వామపక్షాలు దీన్ని సాధించగలవు.

లెఫ్ట్‌ఫ్రంట్ లక్ష్యం, పాత్ర ఏమిటి?

ఇవి జాతీయ స్థాయి ఎన్నికలు అయినప్పటికీ ఒక్కో రాష్ట్రంలో ఒక్కో పరిస్థితి నెలకొంది. మణిపూర్, బెంగాల్, మహారాష్ట్ర, కేరళలో ఒకేవిధమైన పరిస్థితి లేదు. అందుకే రాష్ట్ర స్థాయిలో సీట్ల ఒప్పందాలు చేసుకోవాలని 'ఇండియా' వేదిక నిర్ణయించింది. బెంగాల్‌లో కాంగ్రెస్‌తో లెఫ్ట్‌ఫ్రంట్ సీట్ల సర్దుబాటు కుదుర్చుకుంది. సిపిఎం 23 స్థానాల్లోను, ఫ్రంట్‌లోని ఇతర భాగస్వామ్య పార్టీలు ఏడు స్థానాల్లో పోటీ చేస్తున్నాయి. కాంగ్రెస్‌కు 12 స్థానాలున్నాయి. బిజెపి, టిఎంసీలను ఓడించాలన్న లక్ష్య సాధన కోసమే ఇదంతా.

బిజెపి, టిఎంసీల మధ్య ముఖాముఖి పోటీ వుందన్న కథనాన్ని ఆ పార్టీలు ప్రచారం చేస్తున్నాయి. అయితే బెంగాల్‌లో గట్టి ముక్కోణపు పోటీ వుంది. అవినీతి, మతతత్వపు ముప్పు నుంచి బెంగాల్‌ను కాపాడాలి.

లెఫ్ట్‌ఫ్రంట్‌కు అనుకూలంగా ఉన్న అంశాలు ఏమిటి?

క్రూరమైన దాడులను తట్టుకుని సిపిఎంను పటిష్టంగా నిర్మించే ప్రయత్నాలు గట్టిగా జరుగుతున్నాయి. సిపిఎంలో అంకితభావం, చిత్తశుద్ధి, రాజకీయ విద్యావంతులైన కార్యకర్తలున్నారు. అంతేగాక యువతీ యువకులు పెద్ద సంఖ్యలో వున్నారు.

టిఎంసీ, బిజెపిలోని అవినీతిపరులైన నేతలు పరస్పరం పార్టీలు ఫిరాయిస్తున్నారు. ఉపాధ్యాయ నియామకాల కుంభకోణంతో సహా అనేక స్కాముల్లో టిఎంసీ నేతలు సాక్ష్యాధారాలతో పట్టుబడ్డారు. పన్నెండేళ్ల టిఎంసి పాలన తర్వాత కూడా రాష్ట్రానికి కొత్త ప్రాజెక్టులు రాలేదు. అభివృద్ధి జరగలేదు. ఇలావుండగా బిజెపి రామాలయం, రామనవమి వంటి అంశాల గురించి మాట్లాడుతున్నది. లెఫ్ట్‌ఫ్రంట్ పాలన బాగుందని ప్రజలు ఇప్పుడు అంటున్నారు. వారు శాంతియుతమైన, అవినీతి రహిత పాలనను కోరుకుంటున్నారు.

పార్లమెంట్‌లో వామపక్షాల ప్రాధాన్యత...

వామపక్షాలను, ముఖ్యంగా సిపిఎంను లేకుండా చేయాలనుకుంటోంది ఆర్‌ఎస్‌ఎస్. కార్పొరేట్లదీ అదే దుష్ట తలంపు. అయితే రైతులు, వ్యవసాయ కార్మికులు, గిరిజనులు, మహిళలు, విద్యార్థులు, యువత తరపున వామపక్షాలు పోరాడుతున్నాయి. అంతేగాక ఆర్‌ఎస్‌ఎస్, బిజెపి లను రాజకీయంగా ఎండగట్టి, ఎదుర్కొంటున్నాయి. దాంతో ఆర్‌ఎస్‌ఎస్, కార్పొరేట్ల కంటికి వామపక్షాలు అడ్డంకిగా కనిపిస్తున్నాయి.

వామపక్షాలను బలహీన పరచేందుకు ఆ పార్టీలు ప్రయత్నిస్తూనే వున్నాయి. పలు సందర్భాలలో అవి అనుకున్నట్టే చేశాయి కూడా. ఇది దేశానికి, ప్రజాస్వామ్యానికి మంచిది కాదు. సామాజిక నిబద్ధత, రాజకీయ నైపుణ్యం కలిగిన ప్రతినిధులు పార్లమెంటుకు చేరుకోవాలి. వామపక్షాలు ఈ లక్ష్యాన్ని సాధించగలవు. ◆

సందర్భం

అరుదైన వ్యాధి.. అంతులేని వ్యథ!

రక్తస్రావానికి, రక్తం గడ్డకట్టే లోపానికి సంబంధించిన వ్యాధిగా 'హిమోఫిలియా'ను గుర్తించారు. ప్రపంచవ్యాప్తంగా సుమారు 5 లక్షల మంది హిమోఫిలియాతో బాధ పడుతున్నారని ఈ మధ్య ఒక సర్వేలో తేలింది. విశ్వవ్యాప్తంగా హిమోఫిలియా లాంటి వారసత్వ వ్యాధుల పట్ల సంపూర్ణ అవగాహన కల్పించాలనే ఉద్దేశంతో ప్రతి సంవత్సరం ఏప్రిల్ 17న 'ప్రపంచ హిమోఫిలియా దినం' నిర్వహిస్తున్నారు.

ఇది అంటువ్యాధి కాదు. కాని హిమోఫిలియా కుటుంబ చరిత్ర ఉన్న వ్యక్తులు ఈ వ్యాధి బారిన పడే ప్రమాదం ఎక్కువగా ఉంటుంది. ఇది రక్త ప్రసరణ వ్యవస్థకు చెందిన అనువంశిక వ్యాధి. అంటే తల్లిదండ్రుల నుండి సంతానానికి సంక్రమించే వ్యాధి. ఇది మగ పిల్లలకు మాత్రమే ఎక్కువగా సంక్రమిస్తుంది. పురుషులతో పోల్చితే స్త్రీలలో ఈ వ్యాధి తక్కువ. తీవ్రమైన హిమోఫిలియా ఉన్న కొందరిలో తలకు చిన్న గాయమైనా మెదడులోకి రక్తస్రావం జరిగి వ్యక్తి మరణించే ప్రమాదం ఉంది.

రక్తం గడ్డకట్టే విధానాన్ని ఆధారంగా చేసుకొని హిమోఫిలియా రెండు రకాలుగా ఉంటుంది. వీటినే "హిమోఫిలియా-ఏ", "హిమోఫిలియా-బి" అని పిలుస్తారు. అధికంగా కనిపించే హిమోఫిలియా ఏ, దాదాపు ప్రతి 5,000 మందిలో ఒకరికి, హిమోఫిలియా-బి, దాదాపు ప్రతి 20,000 మందిలో ఒకరికి వస్తుందని శాస్త్రవేత్తలు గుర్తించారు. హిమోఫిలియా, ఇతర రక్త సంబంధ వ్యాధులతో బాధ పడుతున్న 80 శాతం మందికి ఈ వ్యాధి ఉందని వారికి ఏమాత్రం తెలియదట. ఇలాంటి స్థితి ఉండడం వల్ల వ్యాధి గురించి అవగాహన లేకుండా ఉంది.

అనువంశికంగా సంక్రమించే హిమోఫిలియా వల్ల వ్యక్తికి గాయం అయినపుడు వెంటనే రక్తం గడ్డకట్టక, గాయానికి రక్తస్రావం అధికంగా జరిగి, ప్రమాదకరమైన పరిస్థితికి చేరుకుంటారు. కొందరిలో హిమోఫిలియా వలన రక్తస్రావం వారాలుగా కొనసాగవచ్చు. కీళ్ళు, కండరాల్లో రక్తస్రావం జరిగితే కీళ్ళ వాపు, కండరాల నొప్పి కనిపిస్తాయి. ఈ వ్యాధికి సంబంధించిన అవగాహన నిమిత్తం ప్రచారం, నినాదాలు రాయించడం, ఇతర కార్యక్రమాలు, కరపత్రాలు పంపిణీ, ప్రచార సామాగ్రి, లాంటి వాటితో ప్రచారాలు పెద్ద ఎత్తున నిర్వహించాలి. జన్యు లోపాలతో అనువంశికంగా సంక్రమించే హిమోఫిలియాకు సరైన చికిత్స అందుబాటులో లేదు. దీనిని నివారించటం కూడా సాధ్యపడదు. కొంతమంది వ్యక్తులు తేలికపాటి లక్షణాలను మాత్రమే కలిగి ఉంటారు. అంతేకాకుండా చాలా రోజులు దీనిని నిర్ధారణ చేయలేకపోవచ్చు. మరికొందరు తీవ్రమైన రక్తస్రావ పరిస్థితిని ఎదుర్కోవాల్సి వస్తుంది. దీనికి తక్షణ వైద్య సహాయం అవసరం అని గుర్తించాలి. భారతదేశంలో దాదాపు రెండు లక్షల హిమోఫిలియా రోగులు ఉన్నారని, వీరిలో 20,000 మంది మాత్రమే నమోదు అయ్యారని తెలుస్తుంది. ప్రతి లక్ష మందిలో నలుగురికి హిమోఫిలియా రుగ్మత కనిపిస్తున్నది.

ఏదైనా దెబ్బ తగిలినపుడు శరీరం లోపల లేదా బయట ఆగకుండా రక్త స్రావం అవుతూంటే హిమోఫిలియాగా భావించి వైద్య సహాయం తీసుకోవడం చాలా ముఖ్యం. రోగ నిర్ధారణ కోసం రక్తం గడ్డకట్టే కారకాల స్థాయిలను తెలుసుకునేందుకు రక్త పరీక్షలు చేయించుకోవాలి. గడ్డకట్టే కారకాలను పునరుద్ధరించడానికి వైద్యులు తగిన చికిత్స అందిస్తారు. హిమోఫిలియా రుగ్మతను గుర్తించే పరీక్షలు ప్రత్యేకంగా ఉన్నాయి. రుగ్మత ఉందని తెలియని వారికి గాయాలు అయినపుడు అధిక రక్తస్రావం జరిగి ప్రమాదకరంగా మారుతున్నది. ముఖ్యంగా గ్రామీణ ప్రజలకు హిమోఫిలియా రుగ్మత ఓ శాపంగా మారుతున్నది. ఈ వ్యాధి ఉందని తెలియక గాయాలు తగిలినపుడు రక్తం గడ్డ కట్టకపోవడంలో అనేక తీవ్ర సమస్యలు ఉత్పన్నం అవుతున్నాయి. హిమోఫిలియా లాంటి నిశ్శబ్ద రుగ్మతను త్వరగా గుర్తించడం, తగు జాగ్రత్తలు తీసుకోవడం, అందరికి అవగాహన కల్పించడం లాంటి చర్యలతో ప్రాణ హానిని తప్పిద్దాం.

- గడప రఘుపతిరావు,
సెల్ : 9963499282

గేయం

కమ్యూనిస్టులు విలువలకు చిరునామాలు

సాకీ:
దోపిడికి ఖబడ్దార్ రోదనకు ఖబడ్దార్
మోసాలకు ఖబడ్దార్ ద్వేషాలకు ఖబడ్దార్
విశ్వమానవుల ప్రపంచ గీతం
ఆలపించే కమ్యూనిస్టూ నీకు లాల్ సలాం
లాల్ సలాం నీకు లాల్ సలాం

పల్లవి:
కమ్యూనిస్టులు విలువలకీ చిరునామాలు
కమ్యూనిస్టులు పదవులకీ దూరముంటరు
తమ జీవితాలనే త్యాగం చేసి
అందరి బతుకుల బాగు కోరుతూ
సాగే వారే కమ్యూనిస్టులు
కడదాక జెండా విడువనివారే
కమ్యునిస్టులు కమ్యూనిస్టులు //క//

చ 1:
భ్రష్టాచారపు దుష్టశక్తులను
తుదముట్టించగ అడుగేశారు
ఆకలిదప్పులను ఈ గోళం నుండే
తరిమివేయగా నడుం కట్టిన
నిండు మనిషే కమ్యూనిస్టూ
దొడ్డ మనసే కమ్యూనిస్టులు //క//

చ 2:
ఎర్రని జండా మోసినంతనే
కామ్రేడునని పొంగరు వీరు
పేదల పక్షం నిలిచినప్పుడే
అసలైన వామపక్షం తమదని
నిలిచి పోరాడే వారే కమ్యూనిస్టులు
వారే కద ప్రజలకిష్టులు //క//

చ 3:
ఎక్కడ న్యాయం ప్రజలకందదో
ఎక్కడ క్షామం ఎదుర్కొందురో
ఎక్కడ క్షేమం జనులకందదో
అందరికంటే ముందరి అడుగై
వస్తారు కమ్యూనిస్టులు
వారే కద ప్రజలకిష్టులు //క//

చ 4:
తరతరాలుగా శ్రమదోపిడిలో
తలమునకలై జీవిస్తుంటే
పెట్టుబడి స్వరూపాన్ని చెప్పి
మీ న్యాయం మీకు జరగాలని
చెప్పిన వారే కమ్యూనిస్టులు
వారే కద ప్రజలకిష్టులు //క//

- జంధ్యాల రఘుబాబు

ట్రైలర్

సుబ్రమణ్యం

బార్బర్ షాపులోకి అడుగు పెడుతున్నప్పుడు ఆ షాపు పక్కనే ఉన్న కొబ్బరి బొండాల బండీ అబ్బాయి ఎందుకలా జాలిగా, అదోలా నావైపు చూశాడో ముందు నాకు అర్థం కాలేదు. షేవింగ్ అయిపోయేసరికి మాత్రం బాగా అర్థం అయింది. పనసకాయ చెక్కినట్టు నా ముఖం అంతా చేక్కేశాడు మా హైటెక్ బార్బర్ షాపు ఓనర్ కం వర్కర్. అక్కడితో ఆగేడా ! ఆ గాట్ల మీద దట్టంగా ఆఫ్టర్ షేవ్ లోషన్ పులిమేడు. మంటెక్కిపోయి "అబ్బ !" అన్నాను. హైటెక్ రేంజిలో డబ్బులు పుచ్చుకున్నాడు. అక్కడితో ఊరుకుంటే బాగుండును. " సార్ ! ఎలాగుంది సార్ మా షాప్‌లో సర్వీస్ ?" అనడిగేడు. నేనేదో చెప్పబోయేలోపే మళ్ళీ అందుకుని "సార్ ! ఇది ట్రైలర్ మాత్రమే సార్ ! ఈ మారు వచ్చినప్పుడు ఫుల్‌గా సినిమా చూపిస్తా సార్ ! తప్పకుండా రండి!" అన్నాడు. "మళ్ళీ నీ షాపుకి బుద్ధున్న వాడెవడన్నా వస్తాడా ?" అని మనస్సులో అనుకుని పైకి మాత్రం ఏడుపు లాంటి నవ్వు ముఖం మీదకి తెచ్చుకుని "తప్పకుండా " అని చెప్పి బైటపడ్డాను.

ఎండ పొద్దెక్కిందో ఏమో. కాస్తంత చెమట పట్టి ముఖం అంతా మంటెక్కిపోయింది. ఇంటికి రాగానే గబగబా స్నానం చేసేశాను. అయినా ఇంకా మంటగానే ఉంది. అప్పుడు సతీమణి వేడివేడిగా టిఫిన్ ప్లేట్ తెచ్చి నా ముందు పెట్టి గబుక్కున తిరిగి వంట గదిలోకి వెళ్ళిపోయింది. ఆ ప్లేట్‌లో ఘన, ద్రవ పదార్థాలకు మధ్యస్తంగా మూడో భౌతిక స్థితిలో ఉంది ఏదో పదార్థం. ధైర్యం చేసి నోట్లో పెట్టుకున్నా. గొంతు దిగనని మొరాయించింది. అప్పుడు వంటింట్లోంచి తిరిగి వచ్చి, గరిటె ఉన్న చేతిని నడుంమీద వయ్యారంగా ఆన్చి, "ఎలా ఉంది ?" అనడిగినట్టు కళ్ళెగరేసింది. నేనేం చెప్పాలి ? అది స్వీటో, హాటో తెలియడం లేదు. ఒకవేళ అది స్వీటే గనుక అయితే, అందులో ఉప్పు ఎక్కువైన ఫీలింగ్ నాకు ఎందుకు కలుగుతోంది? తెలియడం లేదు? ఏదో ఒకటి తొందరపడి చెప్పానే అనుకోండి, నా కుటుంబ జీవితం మీద పడనున్న తక్షణ, దీర్ఘకాలిక ప్రభావాలు ఏ విధంగా ఉండవచ్చు? ఇలా నాలో నేను మధన పడుతూ, ఆ పదార్థాన్ని తినలేక, మానలేక గింజుకుంటున్నప్పుడు ఆవిడే అంది: " చాలా రోజులుగా నా పాత వంటలు తిని తిని బోరెత్తిపోయి వుంటారని, యూ ట్యూబ్ చూసి మరీ ఈ కొత్తరకం గుజరాతీ వంటకం చేసేను. దీనిపేరు ధోక్‌లా. ఇప్పుడు మీరేం చెప్పనక్కర్లేదు. ఇది ట్రైలర్ మాత్రమే. అసలు వంట మును ముందు ఉంటుంది లెండి" అని హామీ ఇచ్చేసింది. నెత్తిమీద పడిన పిడుగును తట్టుకునే ప్రయత్నం చేస్తూనే నెమ్మదిగా అడిగేను " దీని పేరేమిటి?" మళ్ళీ చెప్పింది. " ఇది గుజరాతీ వంటకం. దీని పేరు ధోకలా" అంది ఆవిడ. నాకెందుకో అది ధోకా అన్నట్టు అనిపించింది. ఇంత చెప్పింది కాని అది స్వీటో హాటో మాత్రం చెప్పలేదు, నాకు తెలియనూ లేదు.

నాకు ఇంక కోపం ఆగలేదు. "చాల్చాల్లేవయ్యా! మనం ఓట్లేసేది ఐదేళ్ళ పదవీ కాలానికి. ఐదేళ్ళూ పూర్తవగానే ఆ పాలన సవ్యంగా ఉందీ లేదా అన్నది తీర్పు చెప్పేస్తాం. పదవిలోకి కొత్తగా వచ్చినవాడికి మూడు నెలలో, ఆర్నెలలో వ్యవధి ఇస్తాం. అదే ట్రయల్ అంతే కాని ఏకంగా పదేళ్ళపాటు అధికారం వెలగబెట్టి దేశాన్ని, మరీ ముఖ్యంగా మన రాష్ట్రాన్ని ఇంతగా సంకనాకించిన తర్వాత ఇదంతా ట్రైలర్ మాత్రమే అని అడ్డగోలుగా మాట్లాడ్డానికి అతగాడికి నోరెలా వచ్చింది? అతగాడు సరే, హోప్‌లెస్ అని తేలిపోయింది. నీ బుద్ధి ఏమైంది? నీ ఉద్యోగానికి ప్రొబేషన్ పీరియడ్ ఆర్నెల్లు. ఆ పీరియడ్‌లో నీ పని బాగులేకపోతే పీకి పడేస్తారు. అంతే కాని పదేళ్ళ పాటు ప్రొబేషన్ ఎవరన్నా ఇస్తారా? మళ్ళీ ట్రైలర్ అన్న మాట వినపడిందో ! జాగ్రత్త !" అన్నాను.

ఇంతలో హోప్ ఎగ్జామ్స్ రాసిన మా పుత్రరత్నం వచ్చేడు. వస్తూనే చేతిలో ఉన్న రిపోర్టు కాగితాన్ని నాకిచ్చేడు. "ఎలాగుంది నా పెర్ఫార్మెన్స్ ?" అన్నట్టు కళ్ళెగరేసి లోపలికి వెళ్ళేడు. ఎంత వెతికినా అందులో ఒక సబ్జెక్టులోనూ పాసుమార్కులు కూడా కనపడడం లేదు. నాకు అరికాలి నుండీ కాలిపోయింది. గబగబా లోపలికి వెళ్ళేను. అక్కడ విలాసంగా మంచం మీద పడుక్కుని సెల్‌ఫోన్‌లో చాటింగ్ చేస్తున్నాడు వాడు. ఆ సెల్‌ఫోన్‌ని వాడి నుంచి లాక్కున్నాను. "సీరియస్‌గా చాటింగ్ చేస్తూంటే మధ్యలో ఏమిటి నాన్నా నీ గొడవ ?" అన్నట్టు చూసేడు వాడు. "ఏమిట్రా? ఇంత దరిద్రంగా ఉన్నాయేమిట్రా నీ మార్కులు?" అని అడిగాను. "అబ్బ! అది ఒట్టి ట్రైలర్ మాత్రమే నాన్నా, రేపు ఫైనల్ ఎగ్జామ్‌లో చూపిస్తా అసలు సంగతి" అన్నాడు వాడు ఏ మాత్రమూ జంకు లేకుండా. "ఏమిట్రా నువ్వు చూపించేది? ఏడాదిపాటూ చదువు అయిపోయిన తర్వాత రాసిన పరీక్షలు రా ఇవి. కొద్ది వారాల తర్వాత రాసే ఫైనల్‌లో నీ పెర్ఫార్మెన్స్ ఎలా ఉండబోతోందో చెప్పే హోప్ పరీక్షలు రా. దీనిలోనే నీ మార్కులు ఇలా తగలడ్డాయంటే ఇక ఫైనల్ గురించి హోప్ ఏముంటుందిరా ?" అని గట్టిగా మందలిచేను.

ఇదిగో ! ఆ టైమ్‌కి వచ్చేడు మా కొలీగ్ హనుమాన్లు. వస్తూనే, " ఏంటోయ్ రామారావ్! మాంఛి హుషారుమీద ఉన్నట్టున్నావే!" అన్నాడు. నా మంట వీడికి హుషారుగా కనిపించిందా ? అని లోపల్లోపలే గొణుక్కుని, "రా హనుమాన్లూ" అని ముక్తసరిగా ఆహ్వానించేను. కూర్చోగానే మొదలెట్టేడు "నిన్న రాత్రి మోడీ ఇంటర్వ్యూ విన్నావా ? చాలా గొప్పగా చెప్పేడు సుమా, ఏదైనా గాని, గొప్ప మాటల మాంత్రికుడు " అన్నాడు. నేనేదో అడగబోయే లోపే మళ్ళీ అందుకున్నాడు "పదేళ్ళలో ఏం చేసేడో చెప్పడానికి ప్రయత్నించలేదు చూడూ, అదీ నాకు మహ బాగా నచ్చింది. గొప్పలు చెప్పుకోవడం బొత్తిగా మోడీకి ఇష్టం లేదు సుమా. ఎంత నమ్రత! " అన్నాడు. " ఏం చేసేడని చెప్పుకోడానికి? " అని నేననబోయేను. మళ్ళీ అందుకున్నాడు. " ఒక్క ముక్కలో చెప్పేసేడయ్యా ! ఇది ట్రైలర్ మాత్రమే అని! అసలు సినిమా అంతా ముందు ముందు చూపిస్తానన్నాడు" అన్నాడు హనుమాన్లు ఒక తన్మయత్వంలో.

నాకు ఇంక కోపం ఆగలేదు. "చాల్చాల్లేవయ్యా! మనం ఓట్లేసేది ఐదేళ్ళ పదవీ కాలానికి. ఐదేళ్ళూ పూర్తవగానే ఆ పాలన సవ్యంగా ఉందీ లేదా అన్నది తీర్పు చెప్పేస్తాం. పదవిలోకి కొత్తగా వచ్చినవాడికి మూడు నెలలో, ఆర్నెలలో వ్యవధి ఇస్తాం. అదే ట్రయల్ అంతే కాని ఏకంగా పదేళ్ళపాటు అధికారం వెలగబెట్టి దేశాన్ని, మరీ ముఖ్యంగా మన రాష్ట్రాన్ని ఇంతగా సంకనాకించిన తర్వాత ఇదంతా ట్రైలర్ మాత్రమే అని అడ్డగోలుగా మాట్లాడ్డానికి అతగాడికి నోరెలా వచ్చింది? అతగాడు సరే, హోప్‌లెస్ అని తేలిపోయింది. నీ బుద్ధి ఏమైంది? నీ ఉద్యోగానికి ప్రొబేషన్ పీరియడ్ ఆర్నెల్లు. ఆ పీరియడ్‌లో నీ పని బాగులేకపోతే పీకి పడేస్తారు. అంతే కాని పదేళ్ళ పాటు ప్రొబేషన్ ఎవరన్నా ఇస్తారా? మళ్ళీ ట్రైలర్ అన్న మాట వినపడిందో ! జాగ్రత్త !" అన్నాను. దెబ్బకి హనుమాన్లు లంఘించేడు.

మా వాడు సెల్‌ఫోన్ పక్కన పెట్టి పుస్తకాలు ముందేసుకుని కూచున్నాడని, నా సతీమణి గుజరాతీ వంటకాల ఊసెత్తడం మానేసి గోంగూర పచ్చడి తయారీలో పడిందని వేరే చెప్పాలా? ★

మీ రచనలను పంపాల్సిన మెయిల్ :
editpageps@ gmail.com

ఒడిస్సాలో బస్సు ప్రమాదం : ఐదుగురు మృతి

భువనేశ్వర్ : ఒడిస్సాలోని ధర్మశాల సమీపంలో బారాబతి వారధిపై సోమవారం రాత్రి చోటుచేసుకున్న ఘోర రోడ్డు ప్రమాదంలో ఐదుగురు చనిపోయారు. మరో 35 మంది తీవ్రంగా గాయపడ్డారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. సోమవారం రాత్రి 9 గంటల సమయంలో జాతీయ రహదారి -16పై బారాబతి వారధిపై ఈ ప్రమాదం చోటుచేసుకుంది. 47 మంది ప్రయాణికులతో పశ్చిమబెంగాల్ నుండి పూరీ వెళ్తున్న బస్సు ప్రమాదవశాత్తు బ్రిడ్జిపై నుండి పడిపోయింది. ఓ మహిళ సహా ఐదుగురు మరణించగా, సుమారు 35 మందికి గాయాలైనట్లు ధర్మశాల పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ ఇన్‌ఛార్జ్ తెలిపారు. క్షతగాత్రులను కటక్‌లోని ఎస్‌సిబి మెడికల్ కాలేజీ తరలించామన్నారు. మృతుల కుటుంబాలకు రూ. 3 లక్షల చొప్పున ప్రభుత్వం పరిహారం ప్రకటించింది.

అందరికీ సమానావకాశాలు

- ఇసికి మాజీ ఉన్నతాధికారుల వినతి
- ప్రతిపక్ష నేతలకు అరెస్టులతో వేధింపులు
- కమిషన్ ప్రేక్షక పాత్రపై ఆగ్రహం

న్యూఢిల్లీ : రాబోయే సార్వత్రిక ఎన్నికలలో రాజకీయ పార్టీలు, అభ్యర్థులు అందరికీ సమానావకాశాలు కల్పించాలని పలువురు ప్రభుత్వ మాజీ ఉన్నతాధికారులు ప్రధాన ఎన్నికల కమిషనర్‌కు, ఇతర కమిషనర్లకు విజ్ఞప్తి చేశారు. ఎన్నికలు స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా నిర్వహించాలంటే ఇది అవసరమని తెలిపారు. ఈ మేరకు సుమారు 90 మంది ప్రభుత్వ మాజీ ఉన్నతాధికారులు ఓ బహిరంగ లేఖ రాశారు. మనీ లాండరింగ్ నిరోధక చట్టంలోని క్రూరమైన నిబంధనల కింద ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌ను అరెస్ట్ చేశారని వారు ఆ లేఖలో ప్రస్తావించారు. సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న సమయంలో ప్రతిపక్ష పార్టీలు, నేతలను వెంటాడి వేధించడం చూస్తుంటే దర్యాప్తు సంస్థల ఉద్దేశాన్ని ప్రశ్నించాల్సి వస్తోందని వారు విమర్శించారు.

కేజ్రీవాల్ అరెస్టుపై నిలదీత

ఢిల్లీ ముఖ్యమంత్రి, అమ్‌ఆద్మీ పార్టీ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్‌ను అరెస్టు చేసిన సమయాన్ని వారు ఆ లేఖలో ప్రశ్నించారు. లిక్కర్ పాలసీ కేసును పదమూడు నెలలుగా విచారిస్తున్నారని, ఆమ్‌ఆద్మీ పార్టీకి చెందిన ఇద్దరు ప్రముఖ నేతలు నెల తరబడి జైలులో ఉన్నారని, వీరిలో సంజయ్ సింగ్ బెయిలుపై విడుదల కాగా ఢిల్లీ ఉప ముఖ్యమంత్రి మనీశ్ సిసోడియా ఇప్పటికీ నిర్బంధంలోనే ఉన్నారని వివరించారు. కేజ్రీవాల్ విచారణకు హాజరు కావడం లేదని, అందుకే అరెస్ట్ చేశామని చెబుతున్నారని, అయితే ఆయనను ప్రశ్నించడంలో ఎవరూ అడ్డుకోలేదని స్పష్టం చేశారు. సార్వత్రిక ఎన్నికలు ప్రకటించి, ప్రవర్తనా నియమావళి అమలులోకి వచ్చిన తర్వాత ఇలాంటి చర్యకు దిగడం ఉద్దేశపూర్వకంగానే, ప్రేరణతో జరిగిందని తాము భావిస్తున్నామని తెలిపారు. కాంగ్రెస్, ఇతర ప్రతిపక్ష పార్టీలకు సంబంధించిన పాత కేసులను ఆదాయపన్ను శాఖ తిరగదోడుతోందని ప్రభుత్వ మాజీ ఉన్నతాధికారులు ఆగ్రహం వ్యక్తం చేశారు. లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేస్తున్న తృణమూల్ కాంగ్రెస్ నేత మహువా మొయిత్రా నివాసంలో జరిగిన సోదాలను వారు గుర్తు చేశారు.

ఇసిపై ఆగ్రహం

ఎన్నికల ప్రక్రియలో క్రియాశీలకంగా వ్యవహరించకుండా ప్రతిపక్షాల స్వేచ్ఛను హరిస్తున్నారని, ఈ కక్షపూరిత రాజకీయాలను చూస్తూ కూడా ఎన్నికల కమిషన్ ప్రేక్షక పాత్ర పోషిస్తోందని మాజీ ఉన్నతాధికారులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ విషయంలో కమిషన్ వ్యవహార శైలిపై ప్రజల్లో అనుమానాలు రేకెత్తుతున్నాయని, వీటికి అడ్డుకట్ట వేయాలంటే ఇసి నిక్కచ్చిగా వ్యవహరించాల్సిన అవసరం ఉన్నదని గత నెల రోజులుగా జరుగుతున్న పరిణామాలు చాటిచెబుతున్నాయని అన్నారు. ఈవిఎంల సమగ్రత పైన, ఓట్ల నమోదులో కచ్చితత్వం కోసం వివిప్యాట్ వినియోగం పైన ప్రజలు, రాజకీయ పార్టీల్లో నెలకొన్న అనుమానాలను తీర్చేందుకు ఎన్నికల కమిషన్ చేసిందేమీ లేదని స్పష్టం చేశారు. పాలక పార్టీ అధికార దుర్వినియోగానికి పాల్పడకుండా అడ్డుకట్ట వేసేందుకు ఎన్నికల ప్రవర్తనా నియమావళిని సమగ్రంగా అమలు చేసే విషయంపై కూడా కమిషన్ శ్రద్ధ వహించడం లేదని వారు ఆరోపించారు. గత ఏడు దశాబ్దాలుగా ఎన్నికల కమిషన్ నేతృత్వం వహించిన వారు అనుసరించిన మార్గాన్నే అనుసరించాలని కోరారు. ప్రపంచంలోనే అతి పెద్ద ఎన్నికల ప్రక్రియ పవిత్రతను, గొప్పదనాన్ని కాపాడేందుకు నిష్పాక్షికంగా, దృఢచిత్తంతో వ్యవహరిస్తారన్న ఆశతో దేశ ప్రజలంతా ఎదురు చూస్తున్నారని తెలిపారు.

టిడిపి అభ్యర్థులపై కేసుల వివరాలు అందజేత

ప్రజాశక్తి-అమరావతి

రాష్ట్రంలోని వివిధ పోలీస్ స్టేషన్లలో టిడిపి అభ్యర్థులపై నమోదైన కేసుల వివరాలను ఆ పార్టీ అభ్యర్థుల తరపున పొలిట్‌బ్యూరో సభ్యులు వర్ల రామయ్యకు అందజేసినట్లు పోలీసులు హైకోర్టుకు నివేదించారు. పిటిషనర్ల న్యాయవాదులకూ అందజేసినట్లు ప్రభుత్వ ప్రత్యేక న్యాయవాది మహేశ్వరరెడ్డి చెప్పారు. ఈ వివరాలతో సంతృప్తి చెందిన హైకోర్టు టిడిపి నేతలు దాఖలు చేసిన పిటిషన్లు పరిష్కారమైనట్లుగా ప్రకటించింది. టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు, నారా లోకేష్, అచ్చెన్నాయుడు, అయ్యన్నపాత్రుడు, నారాయణ, ధూళిపాళ్ల నరేంద్ర, వంగలపూడి అనిత, పల్లా శ్రీనివాసరావు, బొండా ఉమా, భారత చైతన్య యువజన పార్టీ అధ్యక్షులు రామచంద్ర యాదవ్ వేర్వేరుగా వేసిన పిటిషన్లను హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ కె శ్రీనివాస్‌రెడ్డి మరోసారి విచారణ చేపట్టారు. ఎన్నికల్లో పోటీ చేయబోయే తమపై ఉన్న కేసుల వివరాలు ఇవ్వడం లేదని పిటిషనర్ల వాదన తర్వాత ప్రభుత్వం సానుకూలంగా స్పందించడంతో హైకోర్టు పిటిషన్లు పరిష్కారమైనట్లు ప్రకటించింది. అలాగే మాజీ ఎంపి సుజనా చౌదరి, పరిటాల సునీత, గంటా శ్రీనివాసరావు, యార్లగడ్డ వెంకట్రావు, పరిటాల శ్రీరామ్ తదితరులు తమపై ఉన్న కేసుల వివరాలను పోలీసులు ఇవ్వడం లేదని వేర్వేరుగా పిటిషన్లు దాఖలు చేశారు. పోలీసుల వివరణ కోసం విచారణ ఈ నెల 19కి వాయిదా పడింది.

జనసేన గ్లాస్ గుర్తుపై పిటిషన్ కొట్టివేత

ప్రజాశక్తి-అమరావతి

జనసేన పార్టీకి గాజు గ్లాసు గుర్తును కేటాయించడాన్ని సవాల్ చేసిన పిటిషన్‌ను హైకోర్టు డిస్మిస్ చేస్తూ తీర్పు చెప్పింది. ఎన్నికల సంఘం నిబంధనలను అమలు చేయలేదంటూ రాష్ట్రీయ ప్రజా కాంగ్రెస్ (సెక్యులర్) పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు మేడా శ్రీనివాస్ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ముందుగా ఎవరు కోరితే వారికి గుర్తింపు లేని పార్టీలకు ఎన్నికల చిహ్నంగా కేటాయింపు ఉంటుందని ఇసి వాదనల తర్వాత పిటిషన్‌ను కొట్టివేస్తూ మంగళవారం హైకోర్టు తీర్పు చెప్పింది. ఎన్నికల ప్రక్రియ ప్రారంభం అయ్యాక ఇసి తీసుకునే నిర్ణయాల్లో జోక్యం చేసుకోబోమని స్పష్టం చేసింది.

రూపాయి విలవిల..

ముంబయి : అంతర్జాతీయ ద్రవ్య మార్కెట్‌లో భారత రూపాయి విలువ వెలవెలబోతోంది. పశ్చిమాసియాలో నెలకొన్న యుద్ధ వాతావరణానికి తోడు డాలర్ విలువ పెరగడంతో రూపాయి రికార్డ్ పతనాన్ని చవి చూసింది. మంగళవారం డాలర్‌తో రూపాయి మారకం విలువ 8 పైసల మేర పతనమై రూ.83.53కు క్షీణించింది. ఇంతక్రితం సెషన్‌లో 83.45 వద్ద ముగిసింది. డాలర్ విలువ ఆరు నెలల గరిష్ట స్థాయికి చేరింది. ఆసియన్ కరెన్సీల విలువ పడిపోయింది. ఇరాన్- ఇజ్రాయెల్ మధ్య ఆందోళనలు మరింత పెరిగితే చమురు ధరలు పెరగడం, రూపాయి విలువ మరింత ఒత్తిడికి గురి కావచ్చని నిపుణులు అంచనా వేస్తున్నారు.

ప్రజల ఎజెండా కావాలి

(మొదటి పేజీ తరువాయి)

వీటిపై బిజెపి, టిడిపి, జనసేన వైఖరి ఏమిటో చెప్పాలన్నారు.

హౌస్ అరెస్టులపై ఇసి చర్యలు తీసుకోవాలి

ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి గుడివాడ పర్యటన సందర్భంగా సిపిఎం నాయకులు ఆర్‌సిపి రెడ్డి, బి.వి.శ్రీనివాసరావు, బసవా అరుణలను హౌస్ అరెస్టు చేశారని దీనిపై ఎన్నికల కమిషన్ కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఎటువంటి నోటీసు ఇవ్వకుండా హౌస్ అరెస్టు చేయడం ఏ రకంగా సమంజసమని ప్రశ్నించారు. పోలీసులు అధికార పార్టీకి అనుకూలంగా వ్యవహరిస్తూ చట్ట విరుద్ధంగా ప్రవర్తించడం సమంజసం కాదని అన్నారు.

దండకారణ్యంలో దమనకాండ

(మొదటి పేజీ తరువాయి)

లేదని, మెరుగైన చికిత్స కోసం వారిని విమానంలో తరలించామని అన్నారు.

ఎన్‌కౌంటర్ స్థలం నారాయణ్‌పూర్ జిల్లాలోని అబూజ్‌మడ్, మహారాష్ట్రలోని గడ్చిరోలి, ఉత్తర బస్తర్ ప్రాంతాలకు కూడలి అని సుందర్‌రాజ్ చెప్పారు. సంఘటనా స్థలంలో మావోయిస్టు సీనియర్ నాయకులు లలిత, శంకర్, రాజు ఉన్నట్లు తమకు సమాచారం ఉందని, దాని ఆధారంగానే డీఆర్‌జీ, బీఎస్‌ఎఫ్ సంయుక్త దళాన్ని అక్కడికి పంపామని వివరించారు. మావోయిస్టుల ఉత్తర బస్తర్ డివిజన్‌లో శంకరరావు, లలిత డివిజనల్ కమిటీ సభ్యులుగా పనిచేస్తున్నారని విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. ఎన్‌కౌంటర్ మృతుల్లో వీరు కూడా ఉన్నారని తెలిసింది.

ఛోటే బెత్రియా పోలీస్ స్టేషన్ పరిధిలో ఈ ఎన్‌కౌంటర్ జరిగింది. సంఘటనా స్థలం నుండి మూడు ఎస్‌ఎల్‌ఆర్ రైఫిల్స్, ఒక ఏకే రైఫిల్, రెండు పిస్టల్స్, రెండు ఇన్సాస్ రైఫిల్స్, రెండు 303 రైఫిల్స్ వంటి ఆయుధాలు, పేలుడు పదార్థాలను భద్రతా దళాలు స్వాధీనం చేసుకున్నాయని అధికారులు తెలిపారు. బినగుండ, దాని పరిసర ప్రాంతాల్లో మావోయిస్టుల కదలికలు ఉన్నాయన్న సమాచారంతో డీఆర్‌జీ, బీఎస్‌ఎఫ్ దళాలు సోమవారం రాత్రే గాలింపు చర్యలు ప్రారంభించాయి. 'బినగుండ ప్రాంతంలో ఉత్తర బస్తర్ డివిజనల్ కమిటీకి చెందిన మావోయిస్టులు ఉన్నారని మాకు కచ్చితమైన సమాచారం వచ్చింది. ఈ నెల 5వ తేదీ నుండి ఆ ప్రదేశంలోనే వారు శాశ్వత శిబిరాన్ని ఏర్పాటు చేసుకున్నారు' అని బీఎస్‌ఎఫ్ వర్గాలు చెప్పాయి. రాష్ట్రంలో శాసనసభ ఎన్నికలు జరుగుతున్న సమయంలో గత సంవత్సరం నవంబర్ 7వ తేదీన పోలింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేసేందుకు సిబ్బంది వెళుతుండగా మావోయిస్టులు పేలుడు పదార్థాలతో దాడి చేశారు. ఈ ఘటనలో పోలింగ్ సిబ్బందికి ఎస్కార్టుగా వెళుతున్న ఓ జవాను తీవ్రంగా గాయపడి చనిపోయాడు. ఈ పేలుడులో ఇద్దరు పోలింగ్ సిబ్బంది కూడా గాయపడ్డారు. ఈ సంవత్సరం భద్రతా దళాలు మావోయిస్టు వ్యతిరేక కార్యకలాపాలను ముమ్మరం చేశాయి. ఇప్పటి వరకూ 50 మంది కిపైగా మావోయిస్టులను హతమార్చాయి. ఈ ఏడాది జరిగిన మావోయిస్టు హింసలో 18 మంది పౌరులు, ఆరుగురు భద్రతా సిబ్బంది ప్రాణాలు కోల్పోయారు.

'అనన్య' విజయం

(మొదటి పేజీ తరువాయి)

ర్యాంకు సాధించారు. ఆమె గ్రూప్-1 పరీక్షలో తొలి ప్రయత్నంలోనే మొదటి ర్యాంకు సాధించి డిప్యూటీ కలెక్టర్‌గా ఎంపికయ్యారు. సివిల్స్ ఫలితాల్లో 198వ ర్యాంకు సాధించారు. పార్వతీపురం మన్యం జిల్లా కేంద్రం కొత్తవలసకు చెందిన బండి ఓంకార్ 202వ ర్యాంకు సాధించారు. ఆయన తండ్రి బండి వీర్రాజు (స్వామి) పార్వతీపురంలో ప్రస్తుతం మెకానిక్‌గా పనిచేస్తూ ఆటో మొబైల్ షాపు నిర్వర్తిస్తున్నారు. పేద కుటుంబానికి చెందిన ఓంకార్ సివిల్స్‌లో ర్యాంకు సాధించడం పట్ల పట్టణ వాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. కురుపాం గ్రామానికి చెందిన దొనక పృథ్వీరాజ్ 493వ ర్యాంకు సాధించారు. పృథ్వీరాజ్ పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్‌లో పిజి చదివారు. ఇంటి వద్దే ఉంటూ సివిల్స్‌కు సన్నద్ధమై రెండో ప్రయత్నంలో విజయం సాధించారు. శ్రీకాకుళం జిల్లా జలుమూరు మండలం అల్లాడపేటకు చెందిన బాన్న వెంకటేష్‌కు 467వ ర్యాంకు దక్కింది. విశాఖలోని శ్రీచైతన్య కళాశాలలో ఇంటర్ చదివారు. ఆ తర్వాత తమిళనాడులోని తిరుచునూర్‌లో నేషనల్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ కోర్సు చేశారు. చెన్నైలో రెండేళ్లపాటు ఓ బొగ్గు గని కంపెనీలో పని చేశారు. తర్వాత సివిల్స్‌పై మక్కువతో సివిల్స్‌కు ప్రిపేర్ అయ్యారు. రెండో ప్రయత్నంలో ర్యాంకు దక్కించుకున్నారు. బాపట్ల జిల్లా అద్దంకి మండలంలోని శ్రీ నగర్ కాలనీకి చెందిన రాహుల్ సివిల్స్ 873వ ర్యాంకు సాధించారు. మద్రాసులో బిటెక్ ఐఐటి పూర్తి చేసిన ఆయన తొలి ప్రయత్నంలోనే సివిల్స్‌కు ఎంపికయ్యారు. ప్రకాశం జిల్లా శింగరాయకొండకు చెందిన ఉదయ్ రెడ్డికి 780వ ర్యాంకు సాధించారు. ఆయన తెలుగు మీడియంలో బిఎ చదువుకొని కానిస్టేబుల్‌గా ఉద్యోగం చేస్తూ ఈ ర్యాంకు సాధించారు.

స్వీయ ప్రణాళికతోనే : అనన్య

మహబూబ్‌నగర్‌కు చెందిన అనన్య రెడ్డి తొలి ప్రయత్నంలోనే జాతీయ స్థాయిలో మూడో ర్యాంకు సాధించారు. పదో తరగతి వరకు మహబూబ్‌నగర్ గీతం హైస్కూల్‌లో చదివిన అనన్య.. ఇంటర్ విద్యను హైదరాబాద్‌లో అభ్యసించారు. ఢిల్లీలోని మెరిండా హౌస్ కాలేజీలో డిగ్రీ చదివిన ఆమె ఎవరి దగ్గరా శిక్షణ తీసుకోకుండానే ఈ ఘనతను సాధించారు. ఈ సందర్భంగా ఆమె స్పందిస్తూ.. ఇంటర్వ్యూ తర్వాత సివిల్స్‌కు ఎంపిక అవుతానని భావించినప్పటికీ.. మూడో ర్యాంకు వస్తుందని ఊహించలేదని ఆమె చెప్పారు. సొంత ప్రణాళికతోనే రోజుకు 12 నుంచి 14 గంటలపాటు చదివినట్లు తెలిపారు. చిన్నప్పటి నుంచే సమాజానికి సేవ చేయాలన్న కోరికతోనే సివిల్స్‌ను ఎంచుకున్నట్లు తెలిపారు.

సాఫ్ట్‌వేర్ ఉద్యోగం వదిలి సివిల్స్‌కు...

తొలి ప్రయత్నంలోనే మరో తెలుగు అభ్యర్థి కౌశిక్ 82వ ర్యాంకు సాధించారు. సివిల్స్‌కు ఎంపిక కావడమే లక్ష్యంగా క్యాప్ జెమినీలో ఉద్యోగం వదులుకొని మెయిన్స్‌కు ప్రిపేర్ అయ్యారు. ఒయులో సివిల్ ఇంజనీరింగ్‌లో బిటెక్ పూర్తి చేసిన ఆయన.. ఢిల్లీలో ఎంబిఎ చేశారు.

ఈ సందర్భంగా కౌశిక్ మాట్లాడుతూ.. రోజుకు ఎనిమిది, తొమ్మిది గంటలపాటు ప్రిపేర్ అయినట్లు చెప్పారు. ప్రిలిమ్స్ తర్వాత సాఫ్ట్‌వేర్ ఉద్యోగం వదిలేసి మెయిన్స్ రాశానన్నారు. తనకు వందలోపు ర్యాంకు వస్తుందని ఊహించలేదని తెలిపారు. వికలాంగుల సంక్షేమం, ఆరోగ్య రంగంపై పని చేయాలని ఉందని కౌశిక్ తెలిపారు. వీరితో పాటు తెలుగు రాష్ట్రాల నుంచి సుమారు 50 మంది సివిల్స్‌కు ఎంపికయ్యారు.

BEFORE THE HONOURABLE DEBTS RECOVERY TRIBUNAL AT: VISAKHAPATNAM
Ground & 1st Floor, Narayana Bhawan, Sai Baba Street, Dabagardens, Visakhapatnam-530020.

Case No.: OA/684/2022

Summons under sub-section (4) of section 19 of the Act, read with sub-rule (2A) of rule 5 of the Debt Recovery Tribunal (Procedure) Rules, 1993

State Bank of India, SARB, Rep.by it's Chief Manager, Vijayawada ... Applicant

Versus:

Bavirisetty Ravikanth and 02 others ... Defendant(s)

SUBSTITUTED SERVICE OF SUMMONS BY WAY OF PAPER PUBLICATION

SUMMONS

To

Defendant No.2:- Smt. Bahujanku Shanthi, W/o. B. Venkata Ramanjaneyulu, D.No.3-2, Godavarru Village, Duggirala Mandal, Guntur District - 522212.

Defendant No.3:- Bahujanku Venkata Ramanjaneyulu, S/o. Venkata Narayana, D.No.3-2, Godavarru Village, Duggirala Mandal, Guntur District - 522212.

WHEREAS, **OA /684/2022** was listed before Hon'ble Presiding Officer/Registrar on **08/07/2024.**

WHEREAS this Hon'ble Tribunal is pleased to issue summons / notice on the said Application under Section 19(4) of the Act, (OA) filed against you for recovery of debts of **Rs.31,09,131.27 Ps** (Application along with copies of documents etc.annexed).

In accordance with sub-section (4) of section 19 of the Act, you, the defendants are directed as under : -

(i) To show cause within 30 days of the service of summons as to why relief prayed for should not be granted;

(ii) To disclose particulars of properties or assets other than properties and assets specified by the applicant under serial number 3A of the original application;

(iii) You are restrained from dealing with or disposing of secured assets or such other assets and properties disclosed under serial number 3A of the original application, pending hearing and disposal of the application for attachment of properties;

(iv) You shall not transfer by way of sale, lease or otherwise, except in the ordinary course of his business any of the assets over which security interest is created and / or other assets and properties specified or disclosed under serial number 3A of the original application without the prior approval of the Tribunal;

(v) You shall be liable to account for the sale proceeds realized by sale of secured assets or other assets and properties in the ordinary course of business and deposit such sale proceeds in the account maintained with the bank or financial institutions holding security interest over such assets.

You are also directed to file the written statement with a copy thereof furnished to the applicant and to appear before Presiding Officer/Registrar on **08-07-2024 at 10:30 A.M.** failing the application shall be heard and decided in your absence.

Given under my hand and the seal of this Tribunal on this 15th April, 2024

Sd/- Signature of the Officer
Authorised to issue summons

పంజాబ్ నేషనల్ బ్యాంక్
(భారత ప్రభుత్వ రంగ సంస్థ)
... విశ్వాశానికి మరో పేరు !

CIRCLE SASTRA CENTRE
27-33-40, 1వ ఫ్లోర్, గూడవల్లి వారి వీధి, బీసెంట్ రోడ్డు క్రాస్, గవర్నర్‌పేట, విజయవాడ - 520002.

డిమాండ్ నోటీసు

(ఋణగ్రహీత/హామీదారుకు 60 రోజుల నోటీసు)

టు: తేది.03-04-2024

మెస్సర్స్ ఎఫ్ త్రీ ఫిట్‌నెస్ సెంటర్, 18-9-10-సి, మెయిన్ రోడ్డు, కేదారేశ్వరపేట, విజయవాడ - 520003. **శ్రీ చాగలమారి నెల్సన్ కుమార్ (ప్రొప్రయిటర్),** డోర్ నెం.3-455/1, ఉండవల్లి గ్రామం, తాడేపల్లి - 522501. **శ్రీ చాగలమారి ఆశీర్వాదం (తనఖాదారు)** డోర్ నెం.3-455/1, ఉండవల్లి గ్రామం, తాడేపల్లి - 522501. **శ్రీమతి చాగలమారి సుశీల (తనఖాదారు)** డోర్ నెం.3-455/1, ఉండవల్లి గ్రామం, తాడేపల్లి - 522501. **శ్రీ చాగలమారి నెల్సన్ కుమార్ (ప్రొప్రయిటర్),** ఆర్.ఎస్.నెం.119 (క్రొత్త) మరియు 1197 (పాత), బ్లాక్ నెం.40, డోర్ నెం. 17-12-12, ఎన్‌టిఎస్ నెం.2293, రెవెన్యూ వార్డు నెం.8 మరియు మున్సిపల్ వార్డు నెం.16/1, బాప్టిస్ట్ నగర్, విజయవాడ - 520003. **శ్రీ చాగలమారి ఆశీర్వాదం (తనఖాదారు),** ఆర్.ఎస్.నెం.119 (క్రొత్త) మరియు 1197 (పాత), బ్లాక్ నెం.40, డోర్ నెం. 17-12-12, ఎన్‌టిఎస్ నెం.2293, రెవెన్యూ వార్డు నెం.8 మరియు మున్సిపల్ వార్డు నెం.16/1, బాప్టిస్ట్ నగర్, విజయవాడ - 520003. **శ్రీమతి చాగలమారి సుశీల (తనఖాదారు),** ఆర్.ఎస్.నెం.119 (క్రొత్త) మరియు 1197 (పాత), బ్లాక్ నెం.40, డోర్ నెం. 17-12-12, ఎన్‌టిఎస్ నెం.2293, రెవెన్యూ వార్డు నెం.8 మరియు మున్సిపల్ వార్డు నెం.16/1, బాప్టిస్ట్ నగర్, విజయవాడ - 520003.

డియర్ సర్ / మేడమ్,

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ **2002** (SARFAESI) యొక్క సెక్షన్ **13(2)** ప్రకారం నోటీసు.

విషయం: అకౌంట్ నెం. 057910JY00000108, ద్వారా మా యొక్క విజయవాడ **(057910)** బ్రాంచ్ నుండి లోన్ పొందియున్నారు.

మా పంజాబ్ నేషనల్ బ్యాంక్, విజయవాడ **(057910)** బ్రాంచ్ నుండి మీరు దిగువ పేర్కొన్న ఋణసౌకర్యములు పొందియున్నారు.

వ.నెం	సౌకర్యం	పరిధి (రూ.)	31-03-2024 నాటికి మొత్తం బకాయి (రూ.)
1	057910JY00000108 TLEMT - TL GENERAL	10,00,000.00	9,00,142.74
	మొత్తం	10,00,000.00	9,00,142.74

రిజర్వు బ్యాంకు వారి మార్గదర్శకాల ప్రకారం సదరు బకాయి వాయిదాలు/వడ్డీ/అసలు చెల్లించుటలో విఫలమైనందున సదరు ఖాతాను **తేది.31.03.2024**న నిరర్థక ఖాతాగా వర్గీకరించడమైనది. ఈ కారణం వలన పై ఖాతాలను కొనసాగించలేము. అందుచే మేము సదరు బకాయిలు చెల్లించవలెనని కోరుచున్నాము.

తేది.31-03-2024 నాటికి బకాయి మొత్తము **రూ.9,00,142.74/-** (అక్షరాల తొమ్మిది లక్షల నూట నలభై రెండు రూపాయల డెబ్బై నాలుగు పైసలు మాత్రమే) + **తేది.01.04.2024** నుండి వడ్డీ మరియు ఇతర ఛార్జీలు మొదలగునవి. పై సౌకర్యాల యొక్క బకాయి సెక్యూర్డ్ అయ్యేందుకు మీరు దిగువ ఆస్తులు/ఎసెట్స్ తనఖా ద్వారా సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఏర్పరచినారు.

ఆస్తి వివరములు:

ప్రైమరీ సెక్యూరిటీ-1 : **హైపోథికేషన్‌లో ఉన్న బ్యాంక్ ఫైనాన్స్ నుండి సృష్టించబడిన తనఖా ఆస్తులు**
ప్రైమరీ సెక్యూరిటీ-2 : **రిజిష్టర్డు సేల్ డీడ్ నెం.1459/2021, తేది.11.02.2021 మరియు ఎమ్‌ఓడి డాక్యుమెంట్ నెంబర్ 5229/2022, తేది.02.05.2022 ప్రకారం శ్రీ చాగలమారి ఆశీర్వాదం మరియు శ్రీమతి చాగలమారి సుశీల గార్ల పేరున గల ఆస్తి :** విజయవాడ, బాప్టిస్ట్ నగర్, అంబేద్కర్ వీధి వద్ద, వినుకొండ వారి వీధి, డోర్ నెం.17-12-12, ప్రస్తుత అసెస్మెంట్ నెం.1073043522, కొత్త అసెస్మెంట్ నెం.105123, తరువాత అసెస్మెంట్ నెం.12495/1, పాత అసెస్మెంట్ నెం.12495, ఎన్‌టిఎస్ నెం.2293, పాత ఆర్.ఎస్.నెం. 1197, బ్లాక్ నెం.40, రెవెన్యూ వార్డు నెం.8, వార్డు నెం.16, ఆర్.ఎస్.నెం.119 లోని ఎసిసి రూఫ్డ్ మొదటి ఫ్లోర్ మరియు ఆర్‌సిసి రూఫ్డ్ క్రింది అంతస్తులతో కూడిన భవనం మరియు భూమి యావత్తు ఆస్తి. **హద్దులు : తూర్పు :** రోడ్డు, **దక్షిణం :** నలుకుర్తి జోసెఫ్ గారి ఆస్తి, **పడమర :** బి. బాబురావు మరియు యోర్దాన్ కుమార్ గార్ల ఆస్తి, **ఉత్తరం :** బూత్‌పాటి అశోక్ గారి ఆస్తి.

పైన తెలిపిన నాలుగు హద్దుల మధ్య 43.40 చ॥గ॥లకు సమానమైన 36.28 చ॥మీ॥ల స్థలం అందు ఆర్‌సిసి రూఫ్డ్ క్రింది అంతస్తు మరియు ఎసిసి రూఫ్డ్ మొదటి అంతస్తులతో గల భవనం మరియు పైన తెలిపిన నిర్మాణం అన్నీ ఉమ్మడి ఈజిమెంట్ హక్కులతో కలదు.

మేము మీకు **SARFAESI** (యాక్టు 2002లోని సెక్షన్ 13(2) ప్రకారం ఈ నోటీసు జారీచేయుచూ మిమ్ములను మొత్తం బకాయి **తేది.31.03.2024** నాటికి **రూ.9,00,142.74/-** (అక్షరాల తొమ్మిది లక్షల నూట నలభై రెండు రూపాయల డెబ్బై నాలుగు పైసలు మాత్రమే) + **తేది.01.04.2024** నుండి కాంట్రాక్ట్యువల్ రేటు ప్రకారం వడ్డీ & ఇతర ఛార్జీలు పూర్తి చెల్లింపు తేదీ వరకు లెక్కించి ఈ నోటీసు తేదీ నుండి 60 రోజులలోగా చెల్లించవలెనని కోరుచున్నాము. అట్లు చేయక విఫలమైనచో చట్టబద్ధంగా బ్యాంకుకు గల ఇతర అధికారములు ఉపయోగించుటతో పాటు SARFAESI యాక్టులో సెక్షన్ 13(4) లోని ఏదైనా లేదా అన్ని హక్కులు ఉపయోగించుటకు బ్యాంకు వారు నిర్ణయించినారు.

సెక్యూర్డు బకాయి చెల్లించనట్లయిన బ్యాంకువారు చర్యలు తీసుకొనుటకు నిర్ణయించిన ఆస్తులు వివరములు పైన తెలుపబడినవి.

చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) నిబంధనల ప్రకారం తమ తనఖా ఆస్తులను విడిపించుకోవడానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించడమునకై శ్రద్ధ వహించవలెను.

దయచేసి గమనించవలసినది ఏమనగా సెక్షన్ 13(13) లోని నియమాల ప్రకారం మీరు నోటీసు స్వీకరించిన తదుపరి పై సెక్యూర్డు ఆస్తులను అమ్మకం, లీజు లేదా ఇతరములు గా బదిలీచేయరాదు. అట్లు చేయుటకు బ్యాంకు అనుమతి తప్పనిసరి, దీనికి వ్యతిరేకంగా వ్యవహరించినచో సదరు యాక్టు ప్రకారం స్టాట్యూటరీ ఇంజంక్షన్/రిస్ట్రేయింట్ ఉపయోగించబడును.

ఏదైనా కారణంగా సెక్యూర్డు ఆస్తులను సాధారణ వ్యాపారం కాక వేరే విధంగా అమ్మిన / లీజుకి ఇచ్చిన దానివల్ల పొందిన సొమ్మును లేదా ఆదాయాలను బ్యాంకు డిపాజిట్/చెల్లింపులు చేయవలెను. అట్లు రాబట్టే సొమ్ములను ప్రత్యేకంగా ఖాతా నిర్వహించవలెను.

* **మాకు ఇతర సెక్యూర్డు ఆస్తుల పైకూడా చర్య తీసికొను హక్కు కలదు.**
* **దయచేసి ఈ నోటీసులోని డిమాండ్ ప్రకారం అనుసరించి మీకు ఇబ్బందిలేకుండా చూసుకోవలెను.** ఒకవేళ మీరు దీనికి వ్యతిరేకంగా వ్యవహరించినచో, తగిన చర్యలు తీసికొని మీ వద్ద నుండి బకాయి మొత్తం ఖర్చులు అయిన ఛార్జీలు అన్నీ రాబట్టుకొనబడును. దీనికి మీరు బాధ్యులు. ఈ నోటీసును ఎటువంటి పక్షపాతం లేకుండా, బ్యాంకువారు డిఆర్‌టి/కోర్టు వారి ఎదుట చట్టబద్ధంగా చర్యలు తీసుకొనుటకు గల హక్కులకు భంగం లేకుండాను జారీచేయబడినది.

తేది : **16-04-2024** సం/- అధీకృత అధికారి
ప్రదేశం : విజయవాడ పంజాబ్ నేషనల్ బ్యాంక్

BEFORE THE HONOURABLE DEBTS RECOVERY TRIBUNAL AT: VISAKHAPATNAM
Ground & 1st Floor, Narayana Bhawan, Sai Baba Street, Dabagardens, Visakhapatnam-530020.

Case No.: OA/672/2022

Summons under sub-section (4) of section 19 of the Act, read with sub-rule (2A) of rule 5 of the Debt Recovery Tribunal (Procedure) Rules, 1993

State Bank of India, SARB, Rep.by it's Chief Manager, Vijayawada ... Applicant

Versus:

Adivi Venkata Subba Rao and 02 others ... Defendant(s)

SUBSTITUTED SERVICE OF SUMMONS BY WAY OF PAPER PUBLICATION

SUMMONS

To

Defendant No.1:- Adivi Venkata Subbarao, S/o. Kamaraju, H.No. 23-2-1/6-1, Seetha Rama Street, Satyanarayanapuram, Vijayawada - 520011. **Also at:** H.No.21-10-25B, Ground Floor, Near Drainage Office, Mutyalampadu, 2nd line, Srinagar Colony, Vijayawada - 520011.

Defendant No.2:- Smt. Bahujanku Shanthi, W/o. B. Venkata Ramanjaneyulu, D.No.3-2, Godavarru Village, Duggirala Mandal, Guntur District - 522212.

Defendant No.3:- Bahujanku Venkata Ramanjaneyulu, S/o. Venkata Narayana, D.No.3-2, Godavarru Village, Duggirala Mandal, Guntur District - 522212.

WHEREAS, **OA /672/2022** was listed before Hon'ble Presiding Officer/Registrar on **04/07/2024.**

WHEREAS this Hon'ble Tribunal is pleased to issue summons / notice on the said Application under Section 19(4) of the Act, (OA) filed against you for recovery of debts of **Rs.30,75,913.50 Ps** (Application along with copies of documents etc.annexed).

In accordance with sub-section (4) of section 19 of the Act, you, the defendants are directed as under : -

(i) To show cause within 30 days of the service of summons as to why relief prayed for should not be granted;

(ii) To disclose particulars of properties or assets other than properties and assets specified by the applicant under serial number 3A of the original application;

(iii) You are restrained from dealing with or disposing of secured assets or such other assets and properties disclosed under serial number 3A of the original application, pending hearing and disposal of the application for attachment of properties;

(iv) You shall not transfer by way of sale, lease or otherwise, except in the ordinary course of his business any of the assets over which security interest is created and / or other assets and properties specified or disclosed under serial number 3A of the original application without the prior approval of the Tribunal;

(v) You shall be liable to account for the sale proceeds realized by sale of secured assets or other assets and properties in the ordinary course of business and deposit such sale proceeds in the account maintained with the bank or financial institutions holding security interest over such assets.

You are also directed to file the written statement with a copy thereof furnished to the applicant and to appear before Presiding Officer/Registrar on **04-07-2024 at 10:30 A.M.** failing the application shall be heard and decided in your absence.

Given under my hand and the seal of this Tribunal on this 15th April, 2024

Sd/- Signature of the Officer
Authorised to issue summons

ఇండియన్ ఓవర్‌సీస్ బ్యాంక్
నరసరావుపేట బ్రాంచ్, డి.నెం.12-13ఎ/3, గొడవర్తి హైట్స్, వినుకొండ రోడ్డు, నరసరావుపేట - 522601. ఫోన్: 08647-231400, E-Mail: iob2969@iob.in

డిమాండ్ నోటీసు

1) సెక్యూరిటి ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు-2002 (రూల్సు) యొక్క 3(1) రూలుతో కూడిన సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటి ఇంటరెస్ట్ యాక్టు-2002 (SARFAESI చట్టం) యొక్క 13(2) విభాగం ప్రకారం.
2) SARFAESI చట్టం ప్రకారం క్రింది సంతకందారు **ఇండియన్ ఓవర్‌సీస్ బ్యాంక్** యొక్క అధీకృత అధికారిగా మరియు నియమావళి యొక్క 3వ నియమంతో కూడిన 13(2) విభాగం క్రింద సంక్రమించిన అధికారాలతో సదరు చట్టం 13(2) విభాగం ప్రకారం దిగువ జాబితాలో పేర్కొనబడిన ఋణగ్రహీతలు/తనఖాదారులు/హామీదారులు (ఇప్పటి నుండి ఋణగ్రహీతలుగా పరిగణింపబడతారు)లు క్రింద తెలిపిన వివరాలు ప్రకారం నోటీసులో తెలుపబడిన మొత్తములను నోటీసు స్వీకరణ తేది నుండి 60 దినములలోగా చెల్లింపు చేయవలసినదిగా డిమాండ్ నోటీసు జారీ చేసినారు.
సదరు నోటీసులు బట్వాడా కాకుండా పోస్టల్ అధారిటీ వారిచే తిరిగి వచ్చినవి లేదా ఋణగ్రహీతలు / తనఖాదారులు / హామీదారులు స్వీకరించినట్లు ధృవీకరించ లేదు. కనుక డిమాండ్ నోటీసు ప్రచురణను విస్తృతపరమైన హెచ్చరిక నిమిత్తం బ్యాంకు చేపట్టినది. సదరు చట్టం ప్రకారం సదరు ఋణగ్రహీతలు / తనఖాదారులు / హామీదారులు యొక్క చివరగా తెలిసిన చిరునామాల ఆవరణముల యందు ఈ నోటీసులను దిగువ సంతకందారు అతికించినారు. సదరు నోటీసు కాపీలు దిగువ సంతకందారుని వద్ద లభిస్తాయి మరియు ఈ నోటీసు కాపీలను పొందగోరిన సదరు ఋణగ్రహీతలు / తనఖాదారులు / హామీదారులు దిగువ సంతకందారు నుండి ఏపనిదినమునైనా సాధారణ ఆఫీసు వేళలలో పొందవచ్చును.
3) పై నేపథ్యం (అంశము) ఆధారంగా, ఈ నోటీసు ప్రచురణ తేది నుండి 60 దినములలోగా ఈ దిగువ సూచించిన మొత్తములు సదరు తేది నుండి ఋణం మరియు ఇతర డాక్యుమెంట్లు ప్రకారం చెల్లింపు చేయు తేది వరకు ఒప్పందపు రేట్ల ప్రకారం భవిష్యత్తు వడ్డీతో సహా **ఇండియన్ ఓవర్‌సీస్ బ్యాంకు** వారికి చెల్లించవలసినదిగా సదరు ఋణగ్రహీతలు / తనఖాదారులు / హామీదారులను మరొకసారి ఈప్రకటన మూలముగా కోరటమైనది. ఋణబాకాయిలు తిరిగి చెల్లింపు చేయు నిమిత్తం సెక్యూరిటీగా దిగువతెలిపిన ఆస్తులను సంబంధిత ఋణగ్రహీతలు **ఇండియన్ ఓవర్‌సీస్ బ్యాంకు** వారికి తనఖాపెట్టియున్నారు.

ఋణగ్రహీతలు / తనఖాదారులు / హామీదారుల పేర్లు మరియు చిరునామా	తేది.11.03.2024 నాటికి బకాయి మొత్తం*	సెక్యూర్డ్ ఆస్తుల వివరణ (సెక్యూరిటీ స్వభావం : హైపోథికేషన్/తనఖా)	డిమాండ్ నోటీసు తేది
ఋణగ్రహీత/తనఖాదారు : శ్రీమతి షేక్ బీబీ ఫాతిమా, భర్త : శ్రీ షేక్ జానీ బాషా, **నివాస చిరునామా :** డి.నెం.16-6-22, నిమ్మతోట, నరసరావుపేట, ఆంధ్రప్రదేశ్ - 522601. **హామీదారు : శ్రీ షేక్ జానీ బాషా,** తండ్రి : శ్రీ మహబూబ్ సుభాని, **నివాస చిరునామా :** డి.నెం.16-6-22, నిమ్మతోట, నరసరావుపేట, ఆంధ్రప్రదేశ్ - 522601. **ఎన్‌పిఏ తేది : 10.03.2024**	రూ. **3,79,886/-** + కాంట్రాక్టువల్ రేటు ప్రకారం నెలసరి వడ్డీ మరియు ఇతర ఖర్చులు.	**తనఖా : షెడ్యూలు-ఎ : ఆస్తి యజమాని పేరు : శ్రీమతి షేక్ బీబీ ఫాతిమా:** నరసరావుపేట, చిలకలూరిపేట రోడ్డు, PMAY (u)- వై ఎస్‌ఆర్ జగనన్న నగర్, మున్సిపల్ భూమి, సర్వే నెం.253 లోని 319.61 చ॥గ॥ మొత్తం బ్లాక్ ఏరియాలో 19 చ॥గ॥ల అవిభాజ్యపు మరియు అనిర్దేశ్యపు వాటా విస్తీర్ణంలో బ్లాక్ నెం.బి39, మూడవ అంతస్తు నందు 365 చ॥అ॥ల విస్తీర్ణం (ఉమ్మడి ఏరియాలలో దామాషా వాటాతో సహా) గల ఫ్లాట్ నెం.టిఎఫ్-6. **హద్దులు: ఉత్తరం :** 12.0 మీ॥ల వెడల్పు రోడ్డు, **దక్షిణం :** ఓపెన్ స్పేస్, **తూర్పు :** ఓపెన్ స్పేస్, **పడమర :** బ్లాక్ నెం.బి38. **మూడవ అంతస్తు నందు గల ఫ్లాట్ నెం.టిఎఫ్-6నకు హద్దులు: ఉత్తరం :** ఫ్లాట్ నెం.టిఎఫ్-7 (బ్లాక్ నెం.బి39), **దక్షిణం :** ఫ్లాట్ నెం.టిఎఫ్-5 (బ్లాక్ నెం.బి39), **తూర్పు :** ఫ్లాట్ నెం.టిఎఫ్-3 (బ్లాక్ నెం.బి39), **పడమర :** బ్లాక్ నెం.బి38.	12-03-2024

* పైన తెలిపిన తేది నుండి చెల్లింపుచేయు తేది వరకు అంగీకరించిన ఒప్పందపు రేట్ల ప్రకారం తదుపరి వడ్డీ / మిగిలినవి చెల్లించాలి.
4) పైన చెప్పినట్లుగా ఇండియన్ ఓవర్‌సీస్ బ్యాంక్ వారికి చెల్లింపు చేయుటలో సదరు ఋణగ్రహీతలు / తనఖాదారులు / హామీదారులు విఫలమైనచో, **SARFAESI** చట్టం 13(4) విభాగం మరియు సదరు నియమావళి ప్రకారం **ఇండియన్ ఓవర్‌సీస్ బ్యాంక్** వారు పై సెక్యూర్డ్ ఆస్తులపై తగు చర్యలు చేపట్టెదరు మరియు అందుకు ఎదురయ్యే అన్ని ఖర్చులు మరియు పరిణామములకు సదరు ఋణగ్రహీతలు / తనఖాదారులు / హామీదారులు బాధ్యులగుదురు.
5) ఇంకను తెలియపరచునది ఏమనగా, చట్టంలోని 13వ విభాగంలోని ఉపవిభాగం (8) నియమములు క్రింద లభించే సంబంధిత కాలం పరిధిలో తమ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకోవలసినదిగా ఋణగ్రహీతలకు విజ్ఞప్తి.
6) అలాగే **ఇండియన్ ఓవర్‌సీస్ బ్యాంకు** వారి ముందస్తు లిఖిత అనుమతి లేకుండా అమ్మకం, లీజు లేదా ఇతరత్రా మార్గముల ద్వారా సెక్యూర్డ్ ఆస్తులను మీరు బదిలీ చేయుట **SARFAESI** చట్టం ప్రకారం నిషేదించటమైనది. ఏ వ్యక్తి అయిన చట్టం లేదా నియమావళి లోని నియమాలను ఉల్లంఘించిన లేదా వ్యతిరేకతను ప్రోత్సహించిన సదరు చట్టంలోని 29వ విభాగం ప్రకారం జైలు శిక్ష మరియు / లేదా జరిమానా విధించబడుతుంది.

తేది : 16-04-2024, స్థలం : నరసరావుపేట సం/- అధీకృత అధికారి, ఇండియన్ ఓవర్‌సీస్ బ్యాంక్

ఇండియన్ ఓవర్‌సీస్ బ్యాంక్
నరసరావుపేట బ్రాంచ్, డి.నెం.12-13ఎ/3, గొడవర్తి హైట్స్, వినుకొండ రోడ్డు, నరసరావుపేట - 522601. ఫోన్: 08647-231400, E-Mail: iob2969@iob.in

డిమాండ్ నోటీసు

1) సెక్యూరిటి ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు-2002 (రూల్సు) యొక్క 3(1) రూలుతో కూడిన సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటి ఇంటరెస్ట్ యాక్టు-2002 (SARFAESI చట్టం) యొక్క 13(2) విభాగం ప్రకారం.
2) SARFAESI చట్టం ప్రకారం క్రింది సంతకందారు **ఇండియన్ ఓవర్‌సీస్ బ్యాంక్** యొక్క అధీకృత అధికారిగా మరియు నియమావళి యొక్క 3వ నియమంతో కూడిన 13(2) విభాగం క్రింద సంక్రమించిన అధికారాలతో సదరు చట్టం 13(2) విభాగం ప్రకారం దిగువ జాబితాలో పేర్కొనబడిన ఋణగ్రహీతలు/తనఖాదారులు/హామీదారులు (ఇప్పటి నుండి ఋణగ్రహీతలుగా పరిగణింపబడతారు)లు క్రింద తెలిపిన వివరాలు ప్రకారం నోటీసులో తెలుపబడిన మొత్తములను నోటీసు స్వీకరణ తేది నుండి 60 దినములలోగా చెల్లింపు చేయవలసినదిగా డిమాండ్ నోటీసు జారీ చేసినారు.
సదరు నోటీసులు బట్వాడా కాకుండా పోస్టల్ అధారిటీ వారిచే తిరిగి వచ్చినవి లేదా ఋణగ్రహీతలు / తనఖాదారులు / హామీదారులు స్వీకరించినట్లు ధృవీకరించ లేదు. కనుక డిమాండ్ నోటీసు ప్రచురణను విస్తృతపరమైన హెచ్చరిక నిమిత్తం బ్యాంకు చేపట్టినది. సదరు చట్టం ప్రకారం సదరు ఋణగ్రహీతలు / తనఖాదారులు / హామీదారులు యొక్క చివరగా తెలిసిన చిరునామాల ఆవరణముల యందు ఈ నోటీసులను దిగువ సంతకందారు అతికించినారు. సదరు నోటీసు కాపీలు దిగువ సంతకందారుని వద్ద లభిస్తాయి మరియు ఈ నోటీసు కాపీలను పొందగోరిన సదరు ఋణగ్రహీతలు / తనఖాదారులు / హామీదారులు దిగువ సంతకందారు నుండి ఏపనిదినమునైనా సాధారణ ఆఫీసు వేళలలో పొందవచ్చును.
3) పై నేపథ్యం (అంశము) ఆధారంగా, ఈ నోటీసు ప్రచురణ తేది నుండి 60 దినములలోగా ఈ దిగువ సూచించిన మొత్తములు సదరు తేది నుండి ఋణం మరియు ఇతర డాక్యుమెంట్లు ప్రకారం చెల్లింపు చేయు తేది వరకు ఒప్పందపు రేట్ల ప్రకారం భవిష్యత్తు వడ్డీతో సహా **ఇండియన్ ఓవర్‌సీస్ బ్యాంకు** వారికి చెల్లించవలసినదిగా సదరు ఋణగ్రహీతలు / తనఖాదారులు / హామీదారులను మరొకసారి ఈప్రకటన మూలముగా కోరటమైనది. ఋణబాకాయిలు తిరిగి చెల్లింపు చేయు నిమిత్తం సెక్యూరిటీగా దిగువతెలిపిన ఆస్తులను సంబంధిత ఋణగ్రహీతలు **ఇండియన్ ఓవర్‌సీస్ బ్యాంకు** వారికి తనఖాపెట్టియున్నారు.

ఋణగ్రహీతలు / తనఖాదారులు / హామీదారుల పేర్లు మరియు చిరునామా	తేది.11.04.2024 నాటికి బకాయి మొత్తం*	సెక్యూర్డ్ ఆస్తుల వివరణ (సెక్యూరిటీ స్వభావం : హైపోథికేషన్/తనఖా)	డిమాండ్ నోటీసు తేది
ఋణగ్రహీత/తనఖాదారు : శ్రీ తేలప్రోలు నాగార్జున, తండ్రి: చిన్న రాఘవయ్య, తేలప్రోలు, ఫ్లాట్ నెం.205, మొదటి అంతస్తు, శ్రీ గిరి ఎన్‌క్లేవ్ అపార్ట్‌మెంట్, బృందావన్ గార్డెన్స్, చిలకలూరిపేట రోడ్డు, కేశానుపల్లి గ్రామం & గ్రామ పంచాయితీ, నరసరావుపేట మండలం, పల్నాడు జిల్లా. **ఎన్‌పిఏ తేది : 10.04.2024**	రూ. **25,41,136.43** పై + కాంట్రాక్టువల్ రేటు ప్రకారం నెలసరి వడ్డీ మరియు ఇతర ఖర్చులు.	**తనఖా : షెడ్యూలు-ఎ :** నరసరావుపేట ఎస్‌ఆర్‌ఓ & డిఆర్‌ఓ, రెవెన్యూ ఏరియా పరిధి, కేశానుపల్లి గ్రామం, పుట్టా నెం.560, డి.నెం.300/ఎ-సి2ఎ లోని ఎ.1.33 సెంట్లు, 30/ఎ/సి2సి లోని ఎ.0.48 సెంట్లు, 301/ఇ/2సి లోని ఎ.0.88 సెంట్లు, మరియు 301/ఇ/2ఎ లోని ఎ.0.18 సెంట్లు, మొత్తం ఎ.2.87 సెంట్లు, దీనిలో బృందావన్ గార్డెన్స్ అను పేరుతో ఇంటి ప్లాట్లుగా కలవు, మరియు దీనిలో ప్లాట్ నెం.27,28 మరియు 29, మొత్తం 755.63 చ॥గ॥ల విస్తీర్ణం గల స్థలం మరియు 631.70 చ॥మీ॥లు మరియు అక్కడ నిర్మించిన శ్రీ గిరి ఎన్‌క్లేవ్స్ అను పేరు గల బహుళ అంతస్తుల అపార్ట్‌మెంట్ 23.5 చ॥గ॥లు లేదా 19.64 చ॥మీ॥ల అవిభాజ్యపు మరియు అనిర్దేశ్యపు వాటాతో కలదు, దీనిలో బి షెడ్యూలు ఆస్తి ప్రకారం మొదటి అంతస్తు నందు 1112 చ॥అ॥ల ప్లింత్ ఏరియా, కార్ పార్కింగ్‌తో గల ఫ్లాట్ నెం.205. **హద్దులు: తూర్పు :** గ్రౌండ్ లోని ఓపెన్ ఏరియా, **దక్షిణం :** ఫ్లాట్ నెం.206, **పడమర :** కామన్ కారిడార్, **ఉత్తరం :** ఫ్లాట్ నెం.204.	12-04-2024

* పైన తెలిపిన తేది నుండి చెల్లింపుచేయు తేది వరకు అంగీకరించిన ఒప్పందపు రేట్ల ప్రకారం తదుపరి వడ్డీ / మిగిలినవి చెల్లించాలి.
4) పైన చెప్పినట్లుగా ఇండియన్ ఓవర్‌సీస్ బ్యాంక్ వారికి చెల్లింపు చేయుటలో సదరు ఋణగ్రహీతలు / తనఖాదారులు / హామీదారులు విఫలమైనచో, **SARFAESI** చట్టం 13(4) విభాగం మరియు సదరు నియమావళి ప్రకారం **ఇండియన్ ఓవర్‌సీస్ బ్యాంక్** వారు పై సెక్యూర్డ్ ఆస్తులపై తగు చర్యలు చేపట్టెదరు మరియు అందుకు ఎదురయ్యే అన్ని ఖర్చులు మరియు పరిణామములకు సదరు ఋణగ్రహీతలు / తనఖాదారులు / హామీదారులు బాధ్యులగుదురు.
5) ఇంకను తెలియపరచునది ఏమనగా, చట్టంలోని 13వ విభాగంలోని ఉపవిభాగం (8) నియమములు క్రింద లభించే సంబంధిత కాలం పరిధిలో తమ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకోవలసినదిగా ఋణగ్రహీతలకు విజ్ఞప్తి.
6) అలాగే **ఇండియన్ ఓవర్‌సీస్ బ్యాంకు** వారి ముందస్తు లిఖిత అనుమతి లేకుండా అమ్మకం, లీజు లేదా ఇతరత్రా మార్గముల ద్వారా సెక్యూర్డ్ ఆస్తులను మీరు బదిలీ చేయుట **SARFAESI** చట్టం ప్రకారం నిషేదించటమైనది. ఏ వ్యక్తి అయిన చట్టం లేదా నియమావళి లోని నియమాలను ఉల్లంఘించిన లేదా వ్యతిరేకతను ప్రోత్సహించిన సదరు చట్టంలోని 29వ విభాగం ప్రకారం జైలు శిక్ష మరియు / లేదా జరిమానా విధించబడుతుంది.

తేది : 16-04-2024, స్థలం : నరసరావుపేట సం/- అధీకృత అధికారి, ఇండియన్ ఓవర్‌సీస్ బ్యాంక్

మీ కోసం

ఉల్లిరసంలో దూది ముంచి ముఖంపై నల్లమచ్చలు ఉన్నచోట రాసుకుంటే ఫలితం ఉంటుంది.

జీవన సౌరభం

జీవితంలో చాలామంది గురువులు తారసపడతారు. కొందరు పాఠం నేర్పుతారు. మరికొందరు గుణపాఠం నేర్పుతారు.

సభ్యత - సంస్కారం

ఇచ్చి పుచ్చుకోవడం
దయతోని మెలగటం
తోటివారితో స్నేహం
ఇదే కదా సంస్కారం!
ఇదే కదా సభ్యత!

సభ్యతగా మెలగటం
పెద్దల యెడ గౌరవం
ప్రేమను చూపించటం
ఇదే కదా సంస్కారం!
ఇదే కదా సభ్యత!

సౌమ్యత కలిగుండటం
మర్యాదతో మెలగటం
కటువుగా లేకుండటం
ఇదే కదా సంస్కారం
ఇదే కదా సభ్యత!

వినయంగా ఉండటం
అణకువగా మసలటం
సానుకూల దక్పథం
ఇదే కదా సంస్కారం!
ఇదే కదా సభ్యత!

సాయం అందించటం
దేశభక్తి నేర్పటం
బాధ్యతగా మెలగటం
ఇదే ఇదే సంస్కారం!
ఇదే ఇదే సభ్యత!

మానవతా దృక్పథం
మొరటు లేకుండటం
మమత పూయించటం
ఇదే ఇదే సంస్కారం!
ఇదే కదా సభ్యత !

- రావిపల్లి వాసుదేవరావు,
94417 13136.



ఖాళీలు పూరించండి

పిల్లలూ, ఇక్కడ కొన్ని బొమ్మలు, వాటి పక్కనే ఆంగ్లలో వాటి పేర్లు ఇచ్చాం. సరైన అర్థాలు వచ్చేలా ఖాళీ గడుల్లో అక్షరాలు మీరు నింపండి చూద్దాం.

నేను గీసిన బొమ్మ

- ఎస్‌కె. ఇందాద్, 4వ తరగతి, పిఎస్‌పిఆర్ మున్సిపల్ ప్రైమరీ స్కూలు, సాలూరు, చిత్తూరు జిల్లా.



పిల్లలూ, మీ కథలు, బొమ్మలూ పంపండి. ఇదిగో మెయిల్ ఐడీ: chinnaarips@gmail.com

పులి తిరిగే అడవిలో పూట గడవని బతుకులు

పూట గడవడం కోసం, పిల్లలకు రెండు పూటలా తిండి పెట్టడం కోసం ఎంతోమంది రెక్కలు ముక్కలు చేసుకుని కష్టపడుతుంటారు. ప్రాణాలను పణంగా పెట్టి మరీ పనిచేసే వారూ ఉంటారు. సాధారణంగా అలాంటి ప్రమాదకర పనుల్లో పురుషులే ముందుంటారని చాలామంది భావిస్తారు. కానీ, ఉత్తరాఖండ్ నైనితాల్ పర్వతశ్రేణిని ఆనుకుని ఉన్న భిమ్‌తాల్ బ్లాక్‌లోని ఓ గ్రామంలోని మహిళలు ఆ పనుల్లో ముందుంటూ ప్రతి రోజూ ప్రాణాలతో పోరాడుతున్నారు. కట్టెల కోసం అడవికి వెళ్లిన వారు, పులుల దాడిలో ప్రాణాలు కోల్పోవడం అక్కడ సర్వ సాధారణం. వెళ్లినవారు తిరిగి వస్తారన్న నమ్మకం ఉండదు. అయినా వారికి మరో దారి లేదు. అప్పటివరకు తమతో తిరిగిన మహిళ దారుణంగా చంపబడినా, మరుసటి రోజు మళ్లీ అడవికి వెళ్లాల్సిందే. వేరే గత్యంతరం లేదు. అయితే ఈ పరిస్థితికి కారణం పులులే అంటే ఒప్పుకోవడం లేదు పరిశోధకులు. దీనంతటికీ వాతావరణ మార్పులే కారణమని వారు అభిప్రాయపడుతున్నారు.



గతేడాది డిసెంబరు 19న గ్రామం నుంచి కొంతమంది మహిళలు కట్టెల కోసం అడవికి వెళ్లారు. ఎంత దూరం వెళ్లినా వారికి కావాల్సిన ఎండు కట్టెలు దొరకలేదు. దీంతో ఒక్కొక్కరిగా విడిపోయి వెతుకులాట ప్రారంభించారు. ఇంతలో అప్పటివరకు వారితో పాటే ఉన్న 22 ఏళ్ల నిఖితని ఓ పులి అమాంతం పొదల్లోకి లాక్కెళ్లిపోయింది. ఆ హఠాత్ పరిణామానికి భయపడిపోయిన ఆ మహిళలంతా అక్కడి నుంచి తలో దిక్కు పారిపోయారు. ఆ ప్రాంతం నిఖిత ఉంటున్న గ్రామానికి అర కిలోమీటరు దూరంలో ఉంది. ఓ మహిళ పరుగు పరుగున నిఖిత ఇంటికి వచ్చి ఈ విషయాన్ని ఆమె తండ్రి విపిన్‌చంద్ శర్మకి తెలియజేసింది. లబోదిబో మంటూ విపిన్ అటువైపు పరుగులంకించుకున్నాడు. అయితే కూతురును కాపాడుకోవాలన్న అతని తనప ఫలించలేదు. అప్పటికే పులి దాడిలో నిఖిత ప్రాణాలు కోల్పోయింది. రక్తం మడుగులో తడిసిన నిఖిత మృత శరీరాన్ని ఆ తండ్రే తన భుజాలపై మోసుకుని గ్రామానికి తీసుకొచ్చాడు. ఏ తండ్రికీ ఇంతటి కష్టం రాకూడదని ఆ దృశ్యం చూసిన గ్రామస్తులు కన్నీటిపర్యంతమయ్యారు.

ఆ గ్రామంలోని గ్రామస్తులంతా వ్యవసాయం తరువాత పశుపోషణ మీదే ఎక్కువ ఆధారపడతారు. ఉపాధి కోసం పురుషులు వేరే ఊళ్లకి తరలిపోతే, ఇంటిడి చాకిరి ఇల్లాళ్లే చూసుకుంటారు. కొన్ని కుటుంబాల్లో పొలం పనుల్లో పురుషులు నిమగ్నమై ఉంటే, ఆ ఇంటి మహిళలే అడవులకు వెళతారు. 'వ్యవసాయానికి కావాల్సిన ఎరువుల కోసం, పశుగ్రాసం కోసం, వంట చెరకు కోసం మేము అడవికి వెళ్లాల్సిందే. ఈ ప్రయాణంలో కొండలు, గుట్టలు, వాగులు, వంకలు దాటాలి. ఒకప్పుడైతే కొంతదూరం వెళ్లేసరికే కావాల్సినవి దొరికేవి. కానీ వర్షాభావ పరిస్థితుల వల్ల పచ్చని మొక్కలు కనపడడం లేదు. వన్యప్రాణుల భయం ఉన్నా తప్పక అడవి మధ్యలోకి వెళ్లాల్సి వస్తోంది. ఎప్పుడు పులులకు బలవుతామేమోనని చాలా భయపడతాం. కానీ తప్పడం లేదు' అని ఎంతో ఆవేదనగా చెబుతోంది హేమా జోషి.

'అడవంతా ఎండిపోయింది. ఎక్కడా పచ్చని చెట్టు కనిపించడం లేదు. నిఖిత మరణం పది రోజుల వ్యవధిలో మూడవది. గతేడాది మొత్తం మీద ఐదుగురు మహిళలు చనిపోతే ఈ ఏడాది ప్రారంభంలోనే ముగ్గురు మృత్యువాత పడ్డారు. పరిస్థితులు చాలా దారుణంగా తయారయ్యాయని' హేమ భావోద్వేగ స్వరంతో చెబుతున్నారు.

'వాతావరణంలో గణనీయమైన మార్పులు సంభవిస్తున్నాయి. ఈ ప్రభావంతోనే అడవుల్లో వృక్ష సంపద తరిగిపోతోంది. ఫలితంగా ఈ మహిళలు అడవిలో ఎక్కువ దూరం ప్రయాణిస్తున్నారు. పులులున్నాయనే హెచ్చరికలు జారీ చేసినా, ఆంక్షలు పెట్టినా బతుకుదెరువు కోసం తప్పక వెళుతున్నారు. వాతావరణంలో మార్పులు, పేదరికం వారి ప్రాణాలతో చెలగాటమాడుతోంది' అంటున్నారు ఎర్త్ సైన్స్ అండ్ క్లైమేట్ ఛేంజ్ డైరెక్టర్ సురుచి భద్వాల్.

'నిఖిత మరణం తరువాత, అటవీశాఖ మమ్మల్ని అడవిలోకి వెళ్లకుండా ఆంక్షలు పెట్టింది. పశువుల మేతను డెయిరీ ఫార్మ్స్ ద్వారా అందిస్తామని చెప్పారు. మేము అది నిజమే అని నమ్మాం. కానీ డెయిరీ ఫారం మా బకాయి సొమ్ముకు బదులుగానే గడ్డిని సరఫరా చేసింది. మేతని కొని పశువులను పెంచుకునే స్థోమత మాకు లేదు. అందుకనే మళ్లీ మళ్లీ అడవిలోకే వెళుతున్నాం' అంటూ కూతురుపోయిన దు:ఖాన్ని దిగమింగుకుంటూ విపిన్ చంద్ చెబుతున్నాడు.

'ప్రతి నెలా గ్యాస్ సిలిండర్ కొనుక్కుని వంట చేసుకునే ఆర్థిక స్థోమత మాకు లేదు. ఎరువులు కొని పంట పండించుకునే స్థితిలో కూడా లేం. ఇలాంటి పరిస్థితుల్లో మా ఇల్లు ఎలా నడపగలం? అడవి ఒక్కటే మమ్మల్ని ఆదరిస్తుంది. అందుకే క్రూర జంతువులు ఉంటాయనితెలిసినా అడవి మధ్యలోకి వెళుతున్నాం' అని చెబుతోంది 54 ఏళ్ల లీలా భట్.

'ఇక్కడి వాతావరణం చల్లగా ఉంటుంది. కాబట్టి పశుపోషణలో వేడి నీళ్లనే ఉపయోగిస్తాం. వంట చెరకుకు కూడా కలప అవసరమౌతుంది. మా ఉనికి, ఉపాధి అంతా అడవిలోనే ఉంది. అందుకే ప్రాణాలకు ప్రమాదముందని తెలిసినా వెళుతున్నాం' అని చెబుతోంది లీల.

కట్టెల కోసం అడవికి వెళుతున్న ఈ మహిళల మాదిరిగానే ఎంతోమంది మహిళలు చాలీచాలని జీతాల కోసం ప్రాణాపాయ పరిస్థితుల్లో పనిచేస్తున్నారు. మండుటెండలో, జోరువానలో, గజగజ వణికే చలిలో ప్రకృతి ప్రకోపాలకు తలొగ్గకుండా పనిచేసే ఎంతోమంది మహిళలు నిత్యం తారసపడతారు. భగభగ మండే కొలిమిల దగ్గర, చేతులు, కాళ్లు బొబ్బలెక్కే వాతావరణంలో కూడా పనిచేస్తారు చాలామంది. అనారోగ్యంతో కుదేలౌతున్నా, ఒక్కరోజు పని ఆపితే జీతం రాదని, బాధనంతా పంటి బిగువున భరించి, పనిచేస్తారు ఎంతోమంది. ఇలా ప్రతి రోజూ జీవన్మరణ సమస్యలతో పోరాడుతూ అహర్నిశలు శ్రమిస్తున్న శ్రామిక మహిళలందరికీ ఈ బాధలు తీరేదెన్నడో.. !

'కన్నప్ప'లో అక్షయ్‌కుమార్

మంచు విష్ణు ప్రధాన పాత్రలో తెరకెక్కుతున్న 'కన్నప్ప' చిత్రం సెట్‌లోకి బాలీవుడ్ నటుడు అక్షయ్ కుమార్ అడుగు పెట్టారు. మోహన్ బాబు నిర్మాణంలో వస్తున్న ఈ చిత్రానికి మహాభారతం సీరియల్ ఫేమ్ ముఖేష్ కుమార్ సింగ్ దర్శకత్వం వహిస్తున్నారు. అత్యంత భారీ బడ్జెట్‌తో ఈ చిత్రం రూపొందుతోంది. 'కన్నప్ప' పాత్రలో మంచు విష్ణు నటిస్తుండగా ప్రభాస్, మోహన్ బాబు, మోహన్ లాల్, శివ రాజకుమార్, నయనతార, మధుబాల తదితరులు ఇతర కీలక పాత్రల్లో కనిపించనున్నారు. ఈ చిత్రంతో అక్షయ్ కుమార్ తెలుగు పరిశ్రమలోకి తొలిసారి అడుగుపెట్టబోతున్నారు.

ఎసి రూముల్లో కూర్చుని నిర్ణయిస్తారా?

విశాల్

'సినిమాలు ఏ తేదీన విడుదల కావాలి? ఎప్పుడు విడుదల కావాలి? ఎన్ని థియేటర్లు ఇవ్వాలో రెడ్ జెయింట్ డిసైడ్ చేస్తోంది. మేం ఎక్కడెక్కడి నుంచో వడ్డీలకు డబ్బులు తీసుకొచ్చి, కష్టపడి సినిమాలు తీస్తుంటే.. ఎవరో ఒకరు ఏసీ రూంలో కూర్చుని నిర్ణయిస్తారా? అసలు మీరెవరు అలా చెప్పడానికి? మీకా అధికారం, హక్కు ఎవరిచ్చారు' అని తమిళ హీరో విశాల్ మండిపడ్డారు. 'రత్నం' సినిమా ప్రమోషన్స్ కార్యక్రమాల్లో భాగంగా ఆయన ఓ ఇంటర్వ్యూలో మాట్లాడారు. ప్రముఖ నిర్మాణ సంస్థ రెడ్ జెయింట్ పిక్చర్స్ తీరుపై మండిపడ్డారు. విశాల్ గత చిత్రాలు 'ఎనిమీ', 'మార్క్ ఆంటోని' సినిమాలని వేరే సంస్థ విడుదల చేసింది. దీంతో వీటికి థియేటర్ల కొరత ఏర్పడేలా రెడ్ జెయింట్ పిక్చర్స్ వ్యవహరించింది. చాలామంది నిర్మాతలు ఎందుకులే అని ఊరుకోగా, విశాల్ మాత్రం బహిరంగంగానే విమర్శలు చేశారు.

'ద గోట్'లో విజయ్‌కాంత్

కోలీవుడ్ నటుడు విజయ్ నటిస్తున్న కొత్త ప్రాజెక్టు 'దళపతి 68'. వెంకట్ ప్రభు డైరెక్ట్ చేస్తున్న ఈ సినిమా 'ద గోట్' టైటిల్‌తో వస్తోంది. ఈ చిత్రంలో మీనాక్షి చౌదరి ఫీమేల్ లీడ్ రోల్‌లో నటిస్తున్నారు. సెప్టెంబర్ 5న ఈ చిత్రం విడుదల కానుంది. ఈ చిత్రంలో ఇటీవల మరణించిన నటుడు విజయ్‌కాంత్ కీలకపాత్రలో కనిపించనున్నారు. ఏఐ టెక్నాలజీ సాయంతో విజయ్ కాంత్‌ను చూపించబోతున్నారు. 'ఈ విషయంలో తన అనుమతి కోసం వెంకట్ ప్రభు తన ఇంటికి పలుసార్లు వచ్చార'ని విజయ్ కాంత్ సతీమణి ప్రేమలత ఇటీవల ఓ ఇంటర్వ్యూలో చెప్పారు. పొలిటికల్ థ్రిల్లర్ జోనర్‌లో వస్తోన్న ఈ మూవీలో కన్నడ నటుడు కిచ్చా సుదీప్, ప్రశాంత్, ప్రభుదేవా, స్నేహ, లైలా, యోగిబాబు మిక్ మోహన్, జయరాం ఇతర కీలక పాత్రలు పోషిస్తున్నారు.

కన్నడ నిర్మాత ద్వారకీష్ మృతి

కన్నడ చిత్రసీమకు చెందిన ప్రముఖ నటుడు, నిర్మాత ద్వారకీష్ (81) గుండెపోటుతో మంగళవారం మృతి చెందారు. 1963లో నటుడిగా చిత్ర సీమలో అడుగుపెట్టిన ఆయన 150కి పైగా సినిమాల్లో నటించారు. నిర్మాతగా కూడా 50కి పైగా చిత్రాలను నిర్మించారు. పరమానందయ్య శిష్యుల కథ, రామాయణంలో పిడకల వేట వంటి తెలుగు సినిమాలను నిర్మాతగా ఆయన కన్నడలో రీమేక్ చేశారు. బాలీవుడ్ స్టార్ హీరో కిషోర్ కుమార్‌ని కూడా కన్నడ చిత్ర సీమకు పరిచయం చేసింది ఆయనే. నిర్మాతగా ఎంతో మంది కొత్తవాళ్లను సినిమాల్లోకి తీసుకొచ్చారు. నటులు, నటీమణులకే కాదు-కొత్త దర్శకులకు, ఇతర సాంకేతిక నిపుణులకు కూడా అవకాశాలు ఇచ్చారు. కన్నడ సీమలో చాలామంది ఆయనను తమ 'గాడ్ ఫాదర్'గా భావిస్తారు. కన్నడ సినిమా పరిశ్రమకు అందించిన సేవలకు గాను ఎన్టీఆర్ అవార్డు ద్వారకీష్‌ను వరించింది. ద్వారకీష్ మరణంతో కన్నడ చిత్ర సీమలో విషాదం నెలకొంది.

వికలాంగుడిగా నటిస్తా : రాఘవ లారెన్స్

సామాజిక సేవలో ఎప్పుడూ ముందుండే రాఘవ లారెన్స్ చాలా కాలం క్రితమే అనాథలు, దివ్యాంగులని ఆదుకునేందుకు ఓ ట్రస్టు ఏర్పాటు చేశారు. దాని ద్వారా ఎందరికో ఎన్నో విధాలుగా సాయం చేస్తున్నారు. తన చిత్రాల్లో వికలాంగులకు అవకాశం ఇస్తున్నారు. అలాగే తమిళ పారంపర్య కళ అయిన మల్లర్ కంబం అనే విలువిద్యలో శిక్షణ ఇప్పిస్తున్నారు. కై కొడుక్కుమ్ కై' అనే దివ్యాంగుల బందం ఈ సాహస కళను పలు వేదికలపై ప్రదర్శించి ప్రశంసలు అందుకుంటోంది. తాజాగా చెన్నైలోని ప్రసాద్ ల్యాబ్‌లో ఈ సాహస కళను ప్రదర్శించారు. ఈ సందర్భంగా రాఘవ లారెన్స్ మాట్లాడుతూ, ఇలాంటి టీమ్‌కు అవకాశం కల్పించి ప్రోత్సహించాలని కోరారు. ఈ బందంలోని ప్రతి ఒక్కరికీ ఒక స్కూటీని ఇవ్వనున్నానని చెప్పారు. అలాగే దివ్యాంగుల ఇతివృత్తంతో ఒక చిత్రం చేయబోతున్నానని, తాను వికలాంగుడి పాత్రలో నటిస్తానని చెప్పారు. ఈ చిత్రం ద్వారా వచ్చిన లాభాలతో వారికి ఇళ్లు కట్టిస్తానని రాఘవ లారెన్స్ పేర్కొన్నారు.

100 రోజుల్లో పారిస్ ఒలింపిక్స్

- వెలిగిన విశ్వక్రీడల టార్చ్
- కౌంట్‌డౌన్ షురూ
- 26న నిర్వాహకులకు అందజేత

ఏథెన్స్: పారిస్ ఒలింపిక్స్-2024 క్రీడా జ్యోతిని ఒలింపిక్స్ పుట్టినిల్లు గ్రీస్‌లోని ఒలింపియాలో మంగళవారం ప్రారంభించారు. క్రీడా జ్యోతిని గ్రీస్ నటి మేరీ మీనా వెలిగించి ఫ్లేమ్ లైటింగ్‌తో ఈ జ్యోతిని ఈనెలాఖరులో పారిస్‌కు తీసుకెళ్లనున్నారు. జ్యోతి ప్రజ్వలన కార్యక్రమం పూర్తయిన అనంతరం అంతర్జాతీయ ఒలింపిక్ కమిటీ (ఐఓసి) అధ్యక్షులు థామస్ బాచ్ మాట్లాడుతూ... ఇటీవలికాలంలో యుద్ధ వాతావరణం పెరిగి.. ద్వేషాలు, దూకుడు స్వభావాలతో ప్రజలు విసిగిపోతున్నారన్నారు. వాటన్నింటి నుంచి ప్రజలు బయటపడేందుకు విశ్వ క్రీడలు దోహదపడతాయని ఆకాంక్షించారు. అలాగే అందరినీ ఏకతాటిపై తీసుకురావడానికి ఈ క్రీడలు ఉపయోగపడతాయని, ఈ జ్యోతి వారి ఆశలకు ప్రతీక అని పేర్కొన్నారు. మరోవైపు 100రోజుల్లో ఒలింపిక్స్ ప్రారంభం కానున్న దృష్ట్యా కౌంట్‌డౌన్‌ను పారిస్ ప్రారంభించింది. జులై 26నుంచి ఆగస్టు 11వరకు ఫ్రాన్స్ రాజధాని పారిస్ వేదికగా ఈ ఏడాది ఒలింపిక్స్ ప్రారంభం కానున్నాయి. 2020 ఒలింపిక్స్ జపాన్‌లోని టోక్యో వేదికగా 2021లో జరిగిన సంగతి తెలిసిందే. అలాగే గత రెండు (రియో, లండన్) ఒలింపిక్స్ కంటే ఈసారి తక్కువ బడ్జెట్‌తో వేసవి క్రీడల నిర్వహణకు ఫ్రాన్స్ సిద్ధమవుతోంది. ఈ జ్యోతి గ్రీస్‌లో 11రోజులు తిరిగి 26న ఏథెన్స్‌లోని పానాథెనిక్ స్టేడియంకు చేరుకోనుంది.

పారిస్ ఒలింపిక్స్ క్రీడాజ్యోతితో గ్రీస్ నటి మేరీ మీనా

ఆ తర్వాత పారిస్ క్రీడల నిర్వాహకులకు జ్యోతి అందజేయడం జరుగుతుంది. పారిస్‌లో ఒలింపిక్స్ ప్రారంభ రోజైన జులై 26న క్రీడాజ్యోతిని వెలిగించడంతో ఈ కార్యక్రమం ముగుస్తుంది. ఫ్రాన్స్ ఇంతకు ముందు 1900, 1924 ఒలింపిక్స్‌కు ఆతిథ్యమివ్వగా పారిస్‌లో మాత్ర శతాబ్దం తర్వాత రెండో సారి ఒలింపిక్స్ జరుగు తున్నాయి. మొత్తమ్మీద ఫ్రాన్స్ మూడోసారి ఒలింపిక్స్ ఆతిథ్యమిస్తోంది. 32 క్రీడల కుగాను 329ఈవెంట్స్‌లో మొత్తం 10,500మంది అథ్లెట్లు పతకాలకు పోటీపడనున్నారు. కమ్యూనిస్టు దేశాలైన రష్యా, బెలారస్‌తోపాటు యుద్ధాలకు కాలుదువ్వుతున్న ఉక్రెయిన్ తటస్థ వేదిక ఐఓసి జెండాతో ఒలింపిక్ క్రీడల బరిలోకి దిగనున్నాయి.

బాదేసిన బట్లర్

ఐపిఎల్‌లో భారీ లక్ష్యాన్ని ఛేదించిన రాజస్తాన్
కోల్‌కతాపై రెండు వికెట్ల తేడాతో గెలుపు

బట్లర్ (107నాటౌట్)

కోల్‌కతా: ఈడెన్ గార్డెన్స్‌లో పరుగుల మోత మోగింది. కోల్‌కతా నిర్దేశించిన 224పరుగుల లక్షాన్ని రాజస్తాన్ జట్టు చివరి బంతికి ఛేదించింది. దీంతో రాజస్తాన్ ఐపిఎల్ చరిత్రలో రెండోసారి రికార్డు ఛేదన చేసిన జట్టుగా రికార్డుపుటల్లోకెక్కింది. మంగళవారం కోల్‌కతా నైట్‌రైడర్స్ నిర్దేశించిన 224పరుగుల లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో రాజస్తాన్ ఓపెనర్ బట్లర్(107నాటౌట్; 60బంతుల్లో 9ఫోర్లు, 6సిక్సర్లు) కీలకపాత్ర పోషించాడు. బట్లర్‌కు తోడు రియాన్ పరాగ్(34), రువన్ పావెల్(26) సహకారం అందించారు. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ బట్లర్‌కు లభించింది. అంతకుముందు కోల్‌కతా నైట్‌రైడర్స్ ఓపెనర్ సునీల్ నరైన్(109) సెంచరీ కదం తొక్కాడు. దీంతో తొలిగా బ్యాటింగ్‌కు దిగిన కోల్‌కతా జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 6వికెట్ల నష్టానికి 223పరుగులు చేసింది. తొలుత ఫిలిప్ సాల్ట్(10)ను అవేశ్ ఖాన్ వెనక్కి పంపడంతో 21 పరుగుల వద్ద కోల్‌కతా మొదటి వికెట్ కోల్పోయింది. ఆ తర్వాత యువకెరటం అంగ్‌క్రిష్ రఘువంశీ(30) క్రీజ్‌లో వచ్చీ రావడంతోనే ధనాధన్ బ్యాటింగ్‌లో చెలరేగాడు. అయితే.. కుల్దీప్ సేన్ ఓవర్లో అశ్విన్ చేతికి చిక్కాడు. ఆ తర్వాత వచ్చిన అయ్యర్(11) మళ్లీ త్వరగా వికెట్ పారేసుకున్నాడు. ఆ దశలో క్రీజులోకి వచ్చిన ఆండ్రూ రస్సెల్(13) అండతో నరైన్ మరింత రెచ్చిపోయాడు. చాహల్ బౌలింగ్‌లో రెండు సిక్స్‌లు, రెండు ఫోర్లతో 49 బంతుల్లోనే సెంచరీ పూర్తి చేసుకున్నాడు. శతకంతో జోరు మీదున్న నరైన్‌ను బౌల్ట్ సూపర్ యార్కర్‌తో బౌల్డ్ చేశాడు. ఆ తర్వాత రింకూ సింగ్(20నాటౌట్), వెంకటేశ్ అయ్యర్(8)లు ధాటిగా ఆడి కోల్‌కతాకు భారీ స్కోర్ అందించారు. రాజస్థాన్ బౌలర్లలో అవేశ్ ఖాన్, కుల్దీప్ సేన్‌లు తలా రెండేసి వికెట్లు పడగొట్టారు.

మూడో కోల్‌కతా ప్లేయర్

ఐపిఎల్‌లో వంద కొట్టిన మూడో కోల్‌కతా ఆటగాడిగా నరైన్ రికార్డు సృష్టించాడు. అతడి కంటే ముందు బ్రెండన్ మెక్‌కల్లమ్, వెంకటేశ్ అయ్యర్‌లు కేకేఆర్ తరపున సెంచరీలు బాదారు. ఐపిఎల్ ఆరంభ సీజన్‌లో మెక్‌కల్లమ్ రాయల్ చాలెంజర్స్ బెంగళూరుపై సెంచరీతో చెలరేగాడు. ఆ మ్యాచ్‌లో బ్రెండన్ 158నాటౌట్‌గా నిలిచాడు. నిరుడు సీజన్‌లో వెంకటేశ్ అయ్యర్ ముంబయి ఇండియన్స్‌పై శతకం(104) సాధించాడు. ఆ జాబితాలో నేడు సునీల్ నరైన్(109) చేరాడు.

ఛేదనలో జైస్వాల్(19) మరోసారి నిరాశపరిచాడు. కెప్టెన్ సంజు(12), జురెల్(2), అశ్విన్(8), హెట్‌మైర్(0) ఘోరంగా విఫలమయ్యారు. అయినా ఓపెనర్ బట్లర్ సెంచరీతో కదం తొక్కి పట్టువదలని విక్రమార్కుడిలా చివరి బంతి వరకు క్రీజ్‌లో నిలిచిన రాజస్తాన్ గెలుపులో కీలకపాత్ర పోషించాడు.

టాప్‌లోనే గుకేశ్

క్యాండిడేట్ ఛెస్ టోర్నీ

న్యూఢిల్లీ: క్యాండిడేట్ ఛెస్ టోర్నీలో భారత గ్రాండ్‌మాస్టర్ డి. గుకేశ్ తన హవా కొనసాగిస్తున్నాడు. మంగళవారం 10వ రౌండ్ ముగిసే సరికి గుకేశ్, నెపోనిచ్ 6పాయింట్లతో సంయుక్తంగా అగ్రస్థానంలో ఉన్నారు. ఆర్. ప్రజ్ఞానంద, ఫాబినో కరునా, హికారు నకమురా 5.5పాయింట్లతో 2వ స్థానంలో కొనసాగుతున్నారు. ఇక భారత్‌కు చెందిన విదిత్ గుజరాతీ 5పాయింట్లతో 6వ స్థానంలో ఉన్నాడు. మంగళవారం జరిగిన 10వ రౌండ్ పోటీలోగుకేశ్, నెపోనిచ్ ప్రత్యర్థులతో మ్యాచ్‌లను డ్రాగా ముగించారు.

ఐపిఎల్‌లో నేడు

గుజరాత్ × ఢిల్లీ

వేదిక: అహ్మదాబాద్; రా.7.30గం॥లకు

పాయింట్ల పట్టిక

జట్టు	మ్యా	గె	ఓ	పా	నె.ర.
రాజస్తాన్	7	6	1	12	0.67
కోల్‌కతా	6	4	2	8	1.39
చెన్నై	6	4	2	8	0.72
సన్‌రైజర్స్	6	4	2	8	0.50
లక్నో	6	3	3	6	0.03
గుజరాత్	6	3	3	6	-0.63
పంజాబ్‌కింగ్స్	6	2	4	4	-0.23
ముంబయి	6	2	4	4	-0.23
ఢిల్లీ క్యాపిటల్స్	6	2	4	4	-1.12
బెంగళూరు	7	1	6	2	-1.18

మ్యా:మ్యాచ్‌లు; గె:గెలుపు; ఓ:ఓటమి; పా:పాయింట్లు; నె.ర.:నెట్‌రన్‌రేట్

Published and Printed by Mallajosyula Venkata Subrahmanya Sarma on behalf of Prajasakti Printers & Publishers Private Limited from D.No.27-30-4,Akulavari Street,Governorpet, Vijayawada, Krishna Dt., and Printed at Prajasakti Printers & Publishers Private Limited, D.No.14-12-19, Krishna Nagar, Tadepalli (M), Guntur Dt., Editor : Bendi Tulasi Das, Ph : 9490099275, email:editorprajasakthi@gmail.com, RNI Regd.No. 15795/68

బ్యాలెట్ ఓటింగ్‌కు మళ్లీ వెళ్లలేం : సుప్రీంకోర్టు

న్యూఢిల్లీ : బ్యాలెట్ ఓటింగ్‌కు మళ్లీ వెళ్లలేమని సుప్రీంకోర్టు మంగళవారం స్పష్టం చేసింది. ఓట్ల లెక్కింపు సమయంలో ఇవిఎం ఓట్లతో ఓటర్ వెరిఫయబుల్ పేపర్ ఆడిట్ ట్రయల్ (వివిపిఎటి) స్లిప్‌లను క్రాస్ వెరిఫికేషన్ జరపాలని కోరుతూ దాఖలైన పిటిషన్లపై సుప్రీంకోర్టు మంగళవారం విచారణ జరిపింది. ఈ సందర్భంగా బ్యాలెట్ ఓటింగ్ విధానంలో నెలకొన్న సమస్యలను ప్రస్తావించింది. 'బ్యాలెట్ పేపర్ల సమయంలో ఏం జరిగిందో మనందరికీ తెలుసు. మీరు మరిచిపోయినా.. మేము మరిచిపోలేదు" అని జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ దీపాంకర్ దత్తాలతో కూడిన ధర్మాసనం వ్యాఖ్యానించింది. బ్యాలెట్ ఓటింగ్‌కు మళ్లీ వెళ్లలేమని పేర్కొంది. యూరోపియన్ దేశాలు ఇవిఎంలను పక్కనపెట్టి బ్యాలెట్ పేపర్లకు తిరిగి వచ్చాయని పిటిషన్‌దారులల్లో ఒకరు, న్యాయవాది ప్రశాంత్ భూషణ్ కోర్టుకు గుర్తుచేయగా, జర్మనీలో ఓటర్లు 6 కోట్లు అని, మన దేశంలో ఓటర్లు 97 కోట్ల మంది ఉన్నారని, బ్యాలెట్ పేపర్లను తీసుకువస్తే ఏమవుతుందో అందరికీ తెలుసునని ధర్మాసనం స్పందించింది. తదుపరి విచారణను ఈ నెల 18కి వాయిదా వేసింది. ఎన్‌జిఒ అసోసియేషన్ ఫర్ డెమోక్రటిక్ రిఫార్మ్స్ (ఎడిఆర్) సహా పలువురు ప్రముఖ న్యాయవాదులు ఈ పిటిషన్‌లను దాఖలు చేశారు.

రణదీప్ సూర్జేవాలేపై 48 గంటల పాటు నిషేధం

న్యూఢిల్లీ : కాంగ్రెస్ నాయకులు రణదీప్ సూర్జేవాలేపై 48 గంటల పాటు ఎన్నికల ప్రచారంలో పాల్గొనకుండా కేంద్ర ఎన్నికల సంఘం మంగళవారం నిషేధం విధించింది. బిజెపి ఎంపి హేమమాలినిపై అవమానకర వ్యాఖ్యలు చేసినట్లు ఫిర్యాదు అందిన నేపథ్యంలో ఇసి ఈ నిర్ణయం తీసుకుంది. ప్రస్తుత లోక్‌సభ ఎన్నికల్లో ప్రచారంలో పాల్గొనకుండా ఒక వ్యక్తిపై ఇసి నిషేధం విధించడం ఇదే తొలిసారి. హేమమాలినిపై చేసిన వ్యాఖ్యలకు సంబంధించి వివరణ కోరుతూ ఈ నెల 9న రణదీప్‌కు ఇసి షోకాజ్ నోటీసు జారీ చేసింది. అయితే రణదీప్ ఇచ్చిన వివరణ సంతృప్తికరంగా లేకపోవడంతో ఆయనపై ప్రచారంలో పాల్గొనకుండా నిషేధం విధించింది.

సోరేన్ కేసులో మరొకరు అరెస్టు

రాంచీ : జార్ఖండ్ మాజీ ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్‌కు వ్యతిరేకంగా మనీలాండరింగ్ కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఇడి) మరొకరిని అరెస్ట్ చేసింది. లాండ్ స్కాంకి సంబంధించిన మరో మనీలాండరింగ్ కేసులో అఫ్షర్ అలీ అనే వ్యక్తిని అరెస్ట్ చేసినట్లు సంబంధిత అధికారులు మంగళవారం తెలిపారు. కోర్టు అనుమతితో ఇడి అతనిని కస్టడీలోకి తీసుకుందని పేర్కొన్నాయి. ప్రధాన నిందితుడు సోరెన్, మాజీ రెవెన్యూ డిపార్ట్‌మెంట్ సబ్ ఇన్స్‌పెక్టర్ భాను ప్రతాప్ ప్రసాద్ పట్ల అండదండలతో భూమిని ఆక్రమించుకునేందుకు అఫ్షర్ అలీ ఫోర్జరీకి పాల్పడ్డారని ఇడి పేర్కొంది. ఈ కేసులో ఇది నాలుగవ అరెస్ట్. రాంచీలో అంటు టిర్కీ అనే వ్యక్తికి చెందిన పలు ప్రాంతాల్లో సోదాలు కూడా జరిపినట్లు ఆ అధికారులు తెలిపారు. జెఎంఎం అధినేత, జార్ఖండ్ మాజీ సిఎం హేమంత్ సోరెన్‌ను ఈ ఏడాది జనవరిలో ఇడి అరెస్ట్ చేసిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం ఆయన రాంచీలోని బిర్సా ముండా జైలులో జ్యుడీషియల్ కస్టడీలో ఉన్నారు. ఇదే కేసులో అరెస్టయిన భాను ప్రతాప్ ప్రసాద్, మహమ్మద్ సద్దామ్ హుస్సేన్ కూడా ఇదే జైలులో ఉన్నారు.

కవిత బెయిల్ పిటిషన్‌పై విచారణ వాయిదా

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

ఢిల్లీ లిక్కర్ స్కాం మనీలాండరింగ్ కేసులో రెగ్యులర్ బెయిల్ కోసం బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత దాఖలు చేసిన బెయిల్ పిటిషన్‌పై విచారణ వాయిదా పడింది. లిక్కర్ స్కాం కేసును విచారిస్తోన్న రౌస్ అవెన్యూ కోర్టు స్పెషల్ జడ్జ్ కావేరి బవేజా మంగళవారం సెలవులో వెళ్లారు. దీంతో ఈ పిటిషన్ విచారణను ఈ నెల 22కు వాయిదా వేస్తున్నట్లు కోర్టు వెల్లడించింది. సిబిఐ కేసులో తాజాగా కవిత దాఖలు చేసిన రెగ్యులర్ బెయిల్ పిటిషన్‌తో కలిపి ఈ పిటిషన్‌ను విచారించనున్నట్లు స్పష్టం చేసింది. గత నెల 26న ఆ కస్టడీ ముగియడంతో ట్రయల్ కోర్టు కవితకు 14 రోజుల కస్టడీ విధించింది. ఈ కేసులో రెగ్యులర్ బెయిల్ విచారణకు అనుమతించిన కోర్టు.. ఆ పిటిషన్‌పై విచారణను ఈ నెల 22కు వాయిదా వేసింది.

విద్వేషాలు రెచ్చగొడుతున్నారు

- మోడీపై చర్యలు తీసుకోండి
- ఎన్నికల సంఘానికి ఏచూరి లేఖ

న్యూఢిల్లీ : దేశంలో విద్వేషాలు, వైషమ్యాలు రెచ్చగొట్టేలా ప్రధాని నరేంద్ర మోడీ ఎన్నికల ప్రసంగాలు చేస్తున్నారని, ఇందుకుగాను ఆయనపై చర్య తీసుకోవాలని సిపిఎం డిమాండ్ చేసింది. ఆ పార్టీ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి ఈ మేరకు ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీవ్ కుమార్‌కు రెండు రోజుల క్రితం ఒక లేఖ రాశారు. ప్రధాని మోడీ ఎన్నికల ప్రసంగాలపై ఆయన తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు.అయోధ్యలో రామాలయంలో జనవరి 22న జరిగిన ప్రాణ ప్రతిష్ట కార్యక్రమాన్ని గురించి ఆయన దాదాపు తన ప్రతి ప్రసంగంలోనూ ప్రస్తావిస్తూనే వున్నారని, ఈ విషయమై కొన్ని ప్రతిపక్ష పార్టీలపై బురద చల్లే యత్నం చేస్తున్నారని ఏచూరి ఆ లేఖలో పేర్కొన్నారు.

ప్రతిపక్ష నేతలను రామాలయ వ్యతిరేకులుగా చిత్రించడం, రాముడికి వారు వ్యతిరేకులని, రాముడిని అవమానిస్తున్నారని అవాకులు చవాకులు పేలుతున్నారని అన్నార,.ఈ నెల 7న బీహార్‌లోని నవడాలో, 9న యుపిలోని ఫిలిబిత్‌లో మోడీ చేసిన ప్రసంగాలను, సంబంధిత వీడియో లింక్‌లను రెండు భాగాలుగా ఈ లేఖతో జతచేసి పంపామని ఏచూరి తెలిపారు.

రాజస్థాన్‌లోని అజ్మీర్‌లో ఈ నెల 6న మోడీ ప్రసంగిస్తూ, రామాలయంలో ప్రాణ ప్రతిష్ట కార్యక్రమాలను ఎవరైతే వ్యతిరేకిస్తున్నారో వారు వచ్చే రామనవమి ఉత్సవాలను కూడా వ్యతిరేకిస్తారని వ్యాఖ్యానించారు. రాజకీయ ప్రత్యర్థులకు వ్యతిరేకంగా మత భావాలను రెచ్చగొట్టే యత్నం తప్ప ఇది మరొకటి కాదని ఏచూరి పేర్కొన్నారు. (ఈ ప్రసంగానికి సంబంధించి ముఖ్య భాగాలు మొదటి అనుబంధంలో జోడించారు).

మోడీ చేసిన ఈ ప్రసంగాలు ఎన్నికల నియమావళిని బాహాటంగా ఉల్లంఘించేలా ఉన్నాయి. జనరల్ కండక్ట్ సెక్షన్‌లోక్లాజ్ 1, 3లను కూడా ఇవి అతిక్రమిస్తున్నాయి. బిజెపికి మద్దతును సమీకరించడానికి లేదా ప్రతిపక్షాలకు వ్యతిరేకంగా విద్వేషాలను రెచ్చగొట్టడానికి రామాలయాన్ని, రాముడిని ఉపయోగించడమనేది ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఉల్లంఘన కిందికే వస్తుందని ఆ లేఖ పేర్కొంది. మార్చి 1న రాజకీయ పార్టీలకు సూచనలు చేస్తూ ఎన్నికల కమిషన్ జారీ చేసిన మార్గదర్శకాలను కూడా మోడీ ఖాతరు చేయడం లేదని ఏచూరి విమర్శించారు.

'రామాలయాన్ని ద్వేషించే వారికి ఆశ్రయం ఇస్తున్నాయి', 'రాముడిని అవమానిస్తున్నారు', రామనవమి ఉత్సవాలను వ్యతిరేకించే వారిని హెచ్చరిక అంటూ మోడీ కొన్ని ప్రతిపక్షాలను దృష్టిలో పెట్టుకుని చేస్తున్న వ్యాఖ్యలు, ఉద్దేశిత లక్ష్యానికి వ్యతిరేకంగా మత విద్వేషాలను రెచ్చగొట్టడానికి ఉద్దేశించబడ్డాయని స్పష్టమవుతోంది. అలాగే ఈ చర్యలు చట్టానికి విరుద్ధంగా వుంటున్నాయి.

పైగా ఐపిసిలోని సెక్షన్ 153ఎ, సబ్ క్లాజ్ (ఎ), (బి), ఐపిసి సెక్షన్ 505, సబ్ సెక్షన్ 2 నిబంధనలు వర్తిస్తాయి. అలాగే, ప్రజా ప్రాతినిధ్య చట్టంలోని 123వ సెక్షన్ క్లాజ్ 3, 3ఎ నిబంధనలు కూడా ఈ ప్రసంగాలకు వర్తిస్తాయి.

అత్యున్నత పదవిలో వున్న వ్యక్తి, పైగా పాలక పార్టీ ఉన్నత స్థాయి నేత ఇటువంటి విచ్ఛిన్నకరమైన, నిరాధారమైన ప్రసంగాలు చేయడం తీవ్ర దురదృష్టకరమని ఏచూరి ఆ లేఖలో పేర్కొన్నారు.

ఈ పరిస్థితుల నేపథ్యంలో తక్షణమే ఈ విషయంలో జోక్యం చేసుకుని, ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించకుండా చర్యలు తీసుకోవాలని ఎన్నికల కమిషన్‌ను సిపిఎం కోరుతోంది. దీనితో ప్రమేయం వున్న వ్యక్తి హెూదాతో సంబంధం లేకుండా నిష్పక్షపాతంగా చట్టాన్ని వర్తింపచేయాలని కోరింది. ఎన్నికల వాతావరణాన్ని మరింత విషపూరితం చేయకుండా నిలువరించేందుకు ఎన్నికల కమిషన్ తక్షణమే స్పందించి కఠిన చర్యలు తీసుకోవాలని ఏచూరి ఆ లేఖలో కోరారు.

ఆయనో 'వసూల్ రాజ్'

- బాండ్లతో వేల కోట్లు దండుకున్నారు
- బిజెపి మ్యానిఫెస్టో పౌరుల పాలిట విలన్
- ప్రధాని మోడీపై స్టాలిన్ ఆగ్రహం

చెన్నయ్ : ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఓ 'వసూల్ రాజ్' అని తమిళనాడు ముఖ్యమంత్రి, డిఎంకె అధ్యక్షులు ఎంకె స్టాలిన్ విమర్శించారు. ఎన్నికల బాండ్ల ద్వారా మోడీ కోట్లాది రూపాయలు దోచుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బిజెపి ప్రయోజనాల కోసం కేంద్ర దర్యాప్తు సంస్థలను ప్రయోగిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. చెన్నయ్‌లో సోమవారం జరిగిన ఎన్నికల ప్రచార సభలో స్టాలిన్ ప్రసంగిస్తూ దేశం అనేకమంది ప్రధానులను చూసిందని, అయితే రాజకీయ పార్టీలను చీల్చేందుకు, ఎమ్మెల్యేలు, ఎంపీలను కొనుగోలు చేసేందుకు, ముఖ్యమంత్రులను అరెస్ట్ చేసేందుకు నరేంద్ర మోడీ మాత్రమే ఇడి, సిబిఐ, ఆదాయపన్ను వంటి కేంద్ర దర్యాప్తు సంస్థలను దుర్వినియోగం చేస్తున్నారని తప్పుబట్టారు.

వ్యాపార సంస్థలను బెదిరించడానికి దర్యాప్తు సంస్థలను మోడీ వాడుకుంటున్నారని, ఎన్నికల బాండ్ల ద్వారా డబ్బు దండుకున్నారని, పీఎం కేర్స్ ఫండ్ ద్వారా డబ్బు పొందేందుకు ప్రత్యేకంగా ఓ ట్రస్టును ఏర్పాటు చేశారని స్టాలిన్ దుయ్యబట్టారు. బిజెపి ఎన్నికల ప్రణాళికపై కూడా ఆయన విమర్శనాస్త్రాలు సంధిస్తూ అది దేశం, పౌరుల పాలిట 'విలన్' అని వ్యాఖ్యానించారు. బిజెపి మ్యానిఫెస్టోలో వాస్తవికత లేదని ఆయన చెప్పారు. 'అది కేవలం ప్రజలను విభజించేది మాత్రమే కాదు. వారిని వెర్రివాళ్లను చేసేందుకు ప్రయత్నించింది. 2019లో మాదిరిగా ఇప్పుడు కూడా తన హామీలను పునరుద్ఘాటించింది. రూపాయికే శానిటరీ నాప్‌కిన్స్‌ను అందజేస్తానని అప్పుడు చెప్పింది. అయితే వాస్తవమేమంటే వాటి పైన కూడా జీఎస్టీ విధించింది' అని ఎద్దేవా చేశారు.

జిఎస్‌టిని పేదలను దోచుకునే సాధనంగా అంతకుముందు స్టాలిన్ సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో అభివర్ణించారు. రాబోయే కాలంలో సెల్ఫీ తీసుకున్నా జీఎస్టీ విధిస్తారని వ్యంగ్యంగా అన్నారు. ద్విచక్ర వాహనానికి మరమ్మతు చేసే సమయంలో హోటల్ నుండి తెచ్చుకునే ఆహార పదార్థాలపై సైతం పన్ను వడ్డిస్తారేమోనని ఆశ్చర్యం వ్యక్తం చేశారు. 'రెస్టారెంట్లలో ఆహార బిల్లుల్లో జిఎస్‌టిని చూస్తున్న మధ్యతరగతి కుటుంబాలు గబ్బర్‌సింగ్ పన్నుతో విలవిలలాడుతున్నారు. తర్వాత ఏమిటి? సెల్ఫీకి కూడా జీఎస్టీ వర్తిస్తుందా? రూ.1.45 లక్షల కోట్ల కార్పొరేట్ పన్నును రద్దు చేసిన బిజెపి ప్రభుత్వం పేదలపై కనికరం చూపలేదా?' అని స్టాలిన్ ప్రశ్నించారు.

కార్పొరేట్ల సాధనంగా మారి పోయారు

- మోడీపై రాహుల్ వ్యంగ్యాస్త్రాలు

కోజికోడ్ : దేశంలోని కొందరు శతకోటీశ్వర్లు అయిన కార్పొరేట్ అధిపతులకు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఒక సాధనంలా మారినట్లు కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ తీవ్ర స్థాయిలో విమర్శించారు. కోజికోడ్‌లోని కొడియత్తూర్‌లో మంగళవారం నిర్వహించిన కాంగ్రెస్ ఎన్నికల ప్రచార సభలో రాహుల్ ప్రసంగించారు. దేశంలోని ప్రధాన సమస్యల నుండి ప్రజల దృష్టి మళ్లించడం, ధనవంతులైన వ్యాపారులకు భద్రత కల్పించడం మోడీ ప్రధాన కర్తవ్యాలని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. వ్యాపారవేత్తల బ్యాంకు రుణాలను మాఫీ చేయించారని ధ్వజమెత్తారు. దేశంలోని ఐదు, ఆరుగురు అత్యంత ధనవంతులైన వ్యాపారవేత్తలకు మోడీ ఒక సాధనమన్నారు. ఇప్పటి వరకు 20-25 మందికి సుమారు రూ.16 లక్షల కోట్లు దోచిపెట్టారని ఆరోపించారు. అసలు దేశంలో రైతుల సమస్యల ఊసే మోడీ ఎత్తరని ఆందోళన వ్యక్తం చేశారు. నిరుద్యోగం, ధరల పెరుగుదల వంటి అంశాలను పట్టించుకోరని తప్పుబట్టారు. ఎలక్టోరల్ బాండ్లు ప్రధాని మోడీ దోపిడీకి ఓ రూపమని విమర్శించారు. వీటి ద్వారా వేల కోట్లను దోచుకున్నారని ఆరోపించారు. భారత రాజ్యాంగాన్ని మార్చేందుకు కేంద్రంలోని బిజెపి, ఆర్ఎస్ఎస్ తీవ్రంగా కుట్రలు పన్నుతున్నాయని విమర్శించారు.

తీరుమారని ఇజ్రాయిల్

- యుద్ధోన్మాదంతో రెచ్చగొట్టే వ్యాఖ్యలు
- ఇరాన్‌కు దీటుగా బదులిస్తామన్న ఆర్మీ చీఫ్

టెల్అవీవ్ : శాంతి, సంయమనం పాటించాలని ప్రపంచమంతా పదేపదే విన్నవిస్తున్నా ఇజ్రాయిల్ తీరు మారడం లేదు. గాజాలో పాలస్తీనీయన్లపై యుద్ధనేరాలకు పాల్పడటమే గాకుండా ఇప్పుడు ఇరాన్‌పైనా పదేపదే కాలుదువ్వుతోంది. గత వారాంతంలో ఇరాన్ జరిపిన క్షిపణుల దాడికి తమ దేశం కూడా దీటుగా స్పందిస్తుందని ఇజ్రాయిల్ మిలటరీ చీఫ్ యుద్ధోన్మాదంతో ఊగిపోతూ ప్రకటించారు. మధ్యప్రాచ్యంలో ఘర్షణలు, ఉద్రిక్తతలు పెచ్చరిల్లకుండా నివారించాల్సిందిగా పలు పశ్చిమ దేశాలు ఇజ్రాయిల్‌ను కోరుతున్నా..ఆ మాటలను అది చెవికెక్కించుకోవడం లేదు. మిలటరీ చీఫ్ ప్రకటన తర్వాత 24 గంటల్లో ఇజ్రాయిల్ వార్ కేబినెట్‌ను ప్రధాని నెతన్యాహు సమావేశపరిచారు. అయితే ఇరాన్ జరిపిన దాడికి తమ దేశం బదులిస్తుందని మాత్రమే మిలటరీ చీఫ్ చెప్పారు కానీ వివరాలు వెల్లడించలేదు. దక్షిణ ఇజ్రాయిల్‌లో నెవటిమ్ ఎయిర్ బేస్ వద్ద ఆయన మాట్లాడారు. డమాస్కస్‌లో ఇరాన్ ఎంబసీపై దాడికి ప్రతిగా ఇరాన్ దాడిచేయడంతో ఇజ్రాయిల్, ఇరాన్ మధ్య యుద్ధం చెలరేగే భయాందోళనలు ఎక్కువయ్యాయి. 'మనం ప్రమాదపుటంచుల్లో వున్నాం. ఇక్కడ నుండి దూరంగా వెళ్ళాల్సి వుంది' అని యురోపియన్ యూనియన్ విదేశీ వ్యవహారాలు, భద్రతా విధాన ప్రతినిధి జోసెఫ్ బోరెల్ వ్యాఖ్యానించారు. ఫ్రాన్స్ అధ్యక్షులు మేక్రాన్, జర్మనీ ఛాన్సలర్ ఓల్ఫ్ షుల్జ్, బ్రిటన్ విదేశాంగ మంత్రి డేవిడ్ కామెరూన్ ప్రభృతులు కూడా ఇదే తరహాలో హితవు పలికారు. అమెరికా అధ్యక్షుడు బైడెన్, ఐక్యరాజ్య సమితి ప్రధాన కార్యదర్శి ఆంటానియో గుటెరస్ కూడా సంయమనం పాటించాలంటూ పిలుపిచ్చారు. మరిన్ని యుద్ధాలను ఇక ప్రపంచం గానీ ఈ ప్రాంతం గానీ భరించలేదని గుటెరస్ వ్యాఖ్యానించారు. ఇక ఉద్రికత్తల నివారణకు కృషి చేయాల్సిన సమయం ఆసన్నమైందని అన్నారు. ఉద్రికత్తలు పెచ్చరిల్లడం ఎవరి ప్రయోజనాలకు మంచిదికాదని క్రెమ్లిన్ ప్రతినిధి దిమిత్రి పెస్కోవ్ పేర్కొన్నారు.

ఎగ్జిబిషన్‌లో ఇజ్రాయిల్ పెవిలియన్ మూసివేత

- కళాకారుల నిర్ణయం

గాజాలో కాల్పుల విరమణ జరిగి, బందీలందరినీ విడిచిపెట్టేంతవరకు వెనిస్ నగరంలోని అంతర్జాతీయ ఎగ్జిబిషన్‌లో ఇజ్రాయిల్ పెవిలియన్‌ను, అందులోని తమ ఎగ్జిబిషన్‌ను ప్రారంభించేది లేదని ఇజ్రాయిల్ కళాకారుల సంఘం ప్రకటించింది. ఈ మేరకు ఆర్టిస్ట్ రూథ్ పాటిర్ తన వెబ్‌సైట్‌లో తెలిపారు. అంతర్జాతీయ ఆర్ట్ ఎగ్జిబిషన్‌లో తమ ఎగ్జిబిషన్ గత శనివారం ప్రారంభించాల్సి ఉంది. అయితే, గాజాలో రక్తపాతానికి నిరసనగా తాము ఈ చర్య తీసుకున్నామని ఆయన అన్నారు.. ఇజ్రాయిల్ పెవిలియన్ కళాకారులు, క్యురేటర్లు అందరూ ఈ మేరకు ఒక అంగీకారానికి వచ్చినట్లు తెలియచేసే ఒక బోర్డును మంగళవారం ఎగ్జిబిషన్ ముందు వుంచారు. వెనిస్ నగరంలో ఈ ఎగ్జిబిషన్ నవంబరు 24వరకు కొనసాగుతుంది. సమకాలీన కళారూపాలను ప్రదర్శించే అత్యంత ముఖ్యమైన ఎగ్జిబిషన్లలో ఇదొకటి..

బిజెపితో రహస్య ఒప్పందాలు చేసుకునే రాజకీయ మూర్ఖత్వం సిపిఎంకు లేదు

- కేరళ సిఎం పినరయి విజయన్

త్రిస్సూర్ : ప్రస్తుత లోక్‌సభ ఎన్నికల్లో సిపిఎం, బిజెపి రహస్య ఒప్పందాలను కుదుర్చుకున్నాయని కాంగ్రెస్ చేస్తున్న ఆరోపణలను కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ తీవ్రంగా కొట్టిపారేశారు. ఇటువంటి రాజకీయ మూర్ఖత్వాలకు పాల్పడే పార్టీ సిపిఎం కాదని స్పష్టం చేశారు. మంగళవారం త్రిస్సూర్‌లో మీడియానుద్దేశించి ముఖ్యమంత్రి ప్రసంగించారు. 'వడకర అభ్యర్థి కె.కె.శైలజతో సహ ఎల్‌డిఎఫ్ నేతలపై కాంగ్రెస్ సైబర్ దాడికి పాల్పడుతోంది. అది కాంగ్రెస్ స్టైల్‌గా మారింది.' అని విజయన్ విమర్శించారు. 'కేవలం కార్పొరేట్లకు మాత్రమే మోడీ హామీలిస్తున్నారు. కోట్లాది రూపాయిల కార్పొరేట్ల రుణాలను బిజెపి ప్రభుత్వం రద్దు చేసింది. సంఘ పరివార్ మతోన్మాద ఎజెండా ఎన్‌డిఎ మేనిఫెస్టోలో కనబడుతోంది. గత పదేళ్ళలో చేసిన వాగ్దానాలను నెరవేర్చలేనివారు ఇప్పుడు ప్రజలను మతం పేరుతో చీల్చడానికి సిఎఎ, ఉమ్మడి పౌర స్మృతి, అయోధ్య రామాయంతో వస్తున్నారు. ప్రతి ఏటా రెండు కోట్ల ఉద్యోగాలను సృష్టిస్తామని హామీ ఇచ్చిన బిజెపి లక్షలాది నియామకాలను స్తంభింపచేసింది. శాశ్వత ఉద్యోగాలనేవి ఇప్పుడు కలగా మారాయి. చివరకు మిలటరీలో కూడా శాశ్వత ఉద్యోగమంటూ లేదు." అని విజయన్ విమర్శించారు.

బిజెపిపై బహిరంగ విచారణ

మతోన్మాద ఎజెండాతో ప్రజలను విభజించడానికి ప్రయత్నిస్తున్న బిజెపి ప్రభుత్వానికి రాబోయే లోక్‌సభ ఎన్నికలు 'పబ్లిక్ ట్రయల్' వంటివని విజయన్ వ్యాఖ్యానించారు. రుణాల విషయంలో సుప్రీం కోర్టులో కేరళకు ఎదురు దెబ్బ తగిలిందని ప్రధాని మోడీ అంటున్నారు, ఆ అంశాన్ని రాజ్యాంగ ధర్మాసనానికి నివేదించడం ఎదురు దెబ్బ ఎలా అవుతుంది? అని ప్రశ్నించారు. పైగా రాష్ట్రాలతో ఘర్షణ పడవద్దంటూ కేంద్రానికి సుప్రీం కోర్టు సూచించిందన్నారు.

కరువన్నూర్ బ్యాంక్ కుంభకోణం పేరుతో కేరళలోని సహకార రంగం పేరు ప్రతిష్టలను దెబ్బతీసేందుకు బిజెపి ప్రయత్నిస్తోందని విజయన్ విమర్శించారు. ఈ కుంభకోణంలో దోషులపై కఠిన చర్యలు తీసుకున్నాం. పెట్టుబడిదారులు భయపడాల్సిన అవసరమే లేదు. బ్యాంక్ తిరిగి సాధారణ పరిస్థితికి వచ్చింది. సిపిఎం ఖాతాను స్తంభింపచేయడం వల్ల త్రిస్సూర్‌నుండి పోటీ చేస్తున్న బిజెపి అభ్యర్థి సురేష్ గోపీకి లాభిస్తుందని బిజెపి భావిస్తోంది. కానీ ప్రజల మద్దతే మాకు అండదండలని విజయన్ పేర్కొన్నారు. "కేరళలో ఎల్‌డిఎఫ్‌కి అనుకూలంగా బలమైన గాలులు వీస్తున్నాయని కనిపిస్తోంది. ఎన్‌డిఎ అభ్యర్థులు మూడో స్థానానికి నెట్టివేయబడతారు. బిజెపితో పాటూ కేరళ వ్యతిరేక వైఖరి తీసుకుంటున్న యుడిఎఫ్‌కు ప్రజలు తగిన గుణపాఠం చెబుతారు." అని అన్నారు.

రాందేవ్ బాబాకు 'సుప్రీం' మళ్లీ మొట్టికాయలు

న్యూఢిల్లీ: కోర్టు ధిక్కరణ కేసులో యోగా గురు రాందేవ్ బాబాపైనా, ఆయన అనుచరుడు, పతంజలి ఆయుర్వేద సంస్థ అధినేత బాలకృష్ణపైనా సుప్రీంకోర్టు మరోసారి ఆగ్రహాన్ని వ్యక్తం చేసింది. బాబా రాందేవ్ అంత అమాయకుడేం కాదనీ, ఆయనది బాధ్యత రాహిత్యమైన ప్రవర్తన అని ద్విసభ్య ధర్మాసనం తప్పుబట్టింది. పతంజలి ఆయుర్వేద ఔషధాలకు సంబంధించి తప్పుదోవ పట్టించే ప్రకటనల కేసును జస్టిస్ హిమా కోహ్లి, జస్టిస్ ఎ. అమానుల్లాతో కూడిన సుప్రీకోర్టు ధర్మాసనం విచారణ చేపట్టింది. బాబా రాందేవ్, బాలకృష్ణ ఇద్దరూ సుప్రీకోర్టు విచారణకు ప్రత్యక్షంగా హాజరయ్యారు. "మేము చేసిన తప్పిదాలకు బేషరతుగా క్షమాపణలు తెలియజేస్తున్నాం. ఆ సమయంలో మేము చేసింది సరైంది కాదు. మేము చేసిన తప్పును భవిష్యత్తులో కూడా మళ్లీ జగరకుండా గుర్తు పెట్టుకుంటాం" అని బాబా రాందేవ్ కోర్టుకు విన్నవించారు. దీనిపై స్పందించిన ధర్మాసనం.. "చట్టం అందరికీ ఒకేలా ఉంటుంది. మీరు ఏమి చేసినా.. అది మీ బాధ్యత మాత్రమే. మా ఆదేశాలను అనుసరించి క్షమాపణలు చెప్పారు. నయం చేయలేని వ్యాధుల గురించి ప్రచారం చేయలేరని మీకు తెలియదా?' అని ప్రశ్నించింది. దానికి రాందేవ్ స్పందిస్తూ.. " మేము అనేక పరీక్షలు చేశాం" అని కోర్టుకు తెలిపారు. "మీది చాలా బాధ్యత రాహిత్యమైన ప్రవర్తన. మీ క్షమాపణలు ఆమోదించాలా? వద్దా? అనే అంశంపై మేము ఆలోచిస్తాం. మీరు పదేపదే మా ఆదేశాలు ఉల్లంఘించారు" అని జస్టిస్ హిమా కోహ్లి ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. మీ క్షమాపక్షణలు హృదయం నుంచి రావటం లేదనీ అని మరో న్యాయమూర్తి జస్టిస్ ఎ. అమానుల్లా అన్నారు. కాగా, ఈ కేసు తదుపరి విచారణను సుప్రీంకోర్టు ధర్మాసనం ఈనెల 23కు వాయిదా వేసింది.

పోలీస్ సేవా యాప్ పనిచేస్తోంది

- పోలీస్‌శాఖ సాంకేతిక విభాగం

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ప్రజల నుంచి ఫిర్యాదులను నేరుగా తీసుకునేలా రాష్ట్ర పోలీస్‌శాఖ రూపొందించిన పోలీస్ సేవా యాప్ పనిచేయడం లేదనడం సమంజసం కాదని పోలీస్‌శాఖలోని సాంకేతిక విభాగం మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొంది. రాష్ట్రంలో ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చాక కొన్ని మార్పులు చేర్పులు చేసేందుకు గానూ పోలీస్ సేవా యాప్‌లో సమస్య వచ్చింది తప్ప శాశ్వతంగా మూసివేయడం లేదని పేర్కొంది. పోలీస్ సేవా యాప్ యథావిధిగా పనిచేస్తుందని తెలిపింది.

ఇపిఎఫ్ పెన్షన్‌దారులను విస్మరించిన బిజెపిని ఓడించాలి : ఎపిఆర్‌పిఎ

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

దేశంలోని కోట్లాది మంది రిటైర్డు ఉద్యోగుల చిరకాల కోరికైన ఇపిఎఫ్ పెన్షన్‌ను పెంచాలన్న డిమాండ్‌ను విస్మరించిన కేంద్రంలోని బిజెపి ప్రభుత్వాన్ని ఓడించాలని ఎపిఆర్‌పిఎ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు ఎన్ఎ శాస్త్రి, కె సత్తిరాజు కోరారు. ఈ మేరకు మంగళవారం వారు ఒక ప్రకటన విడుదల చేశారు. ఇటీవల బిజెపి విడుదల చేసిన మేనిఫెస్టోలో పెన్షనర్ల సమస్యలను ఏమాత్రం ప్రస్తావించకపోవడం సరైంది కాదన్నారు. కోట్లాది మంది రిటైర్డు ఉద్యోగులు కేవలం రూ.వెయ్యి ఇపిఎఫ్ పెన్షన్‌తో ఎలా జీవిస్తారో చెప్పాలని ప్రశ్నించారు. ఇపిఎఫ్ పెన్షన్ పెంచాలని కోరారు.

సిఇఒకు జనసేన వినతి

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిపై దాడి ఘటనకు సంబంధించి బాధ్యులైన పోలీస్ అధికారులపై చర్యలు తీసుకోవాలని జనసేన పిఎసి సభ్యులు కొన తాతారావు, పార్టీ చేనేత వికాస విభాగం ఛైర్మన్ చిల్లపల్లి శ్రీనివాసరావు, ఉమ్మడి ప్రకాశం జిల్లా అధ్యక్షులు షేక్ రియాజ్ డిమాండ్ చేశారు. డిజిపి, ఇంటెలిజెన్స్ చీఫ్, విజయవాడ సిపిలను తక్షణమే బదిలీ చేసి నిష్పాక్షిక విచారణ జరిపించాలని కోరారు. ఈ మేరకు సిఇఒ ముఖేష్‌కుమార్ మీనాను మంగళవారం కలిసి వినతిపత్రం అందజేశారు.

పాక్, ఆఫ్ఘన్‌ల్లో భారీ వర్షాలు

- వందమంది పైగా మృతి

ఇస్లామాబాద్ : పాకిస్తాన్‌లో భారీ వర్షాల కారణంగా 50మంది మరణించారని అధికారులు మంగళవారం తెలిపారు. అత్యవసర సేవల బృందాలన్నీ అప్రమత్తం చేసినట్లు చెప్పారు. మరోవైపు ఆఫ్ఘనిస్తాన్‌లో కూడా భారీ వర్షాల కారణంగా 50మంది చనిపోయారు. పాక్‌లోని ఖైబర్ ఫక్తువా ప్రావిన్స్‌లో ఎక్కువగా మరణాలు సంభవించాయి. ఇక్కడ మొత్తంగా 21మంది చనిపోయారు. రాజధాని ఇస్లామాబాద్‌ను భారీ వర్షాలు ముంచెత్తాయి. బలూచిస్తాన్ ప్రావిన్స్‌లో ఏడుగురు మరణించారు. పెషావర్, క్వెట్టాల్లో వీధుల్లో వరద నీరు పారుతోంది. బాధితులకు అవసరమైన సాయాన్ని అందించాల్సిందిగా ఆదేశాలు జారీ చేసినట్లు ప్రధాని షెహబాజ్ షరీఫ్ తెలిపారు. దేశంలోని వాయవ్య ప్రాంతంలో అత్యవసర పరిస్థితి విధించినట్లు అధికారులు తెలిపారు. భారీ వర్షాలు, వరదల కారణంగా కొండచరియలు విరిగిపడ్డాయి. డజన్ల సంఖ్యలో ఇళ్ళు నేలమట్టమయ్యాయి.

మరోవైపు ఆఫ్ఘనిస్తాన్‌లో కూడా భారీ వర్షాలకు 50మంది మరణించగా, 36మంది గాయపడ్డారు. 600కి పైగా గృహాలు ధ్వంసమయ్యాయి. 200కి పైగా ప శువులు మరణించాయి. వరదలకారణంగా వందల కిలోమీటర్ల మేరా రోడ్లు దెబ్బతిన్నాయి. దాదాపు 23వేల కుటుంబాలకు ప్రభుత్వం ఆశ్రయం కల్పించింది. మొత్తంగా 34 ప్రావిన్స్‌ల్లో 20ప్రావిన్స్‌లు వరదలకు దెబ్బతిన్నాయి.

సభలకు వచ్చే ప్రజలను కూలీలనడం తగదు

- మంత్రి మేరుగ నాగార్జున

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

వైసిపి సభలకు ప్రజలు తరలి వస్తుండటంతో టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు జీర్ణించుకోలేక వారిని కూలీలు అని అవమానించడం తగదని సాంఘిక సంక్షేమశాఖ మంత్రి మేరుగ నాగార్జున అన్నారు. తాడేపల్లిలోని వైసిపి కేంద్ర కార్యాలయంలో మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడారు. వైసిపి సభలకు వచ్చే ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనార్టీలు కూలీ జనం అయితే, టిడిపి సభలకు వచ్చే వారు పెత్తందారులా? అని ప్రశ్నించారు. రాష్ట్రంలో దళితులు, బిసిలను ఓటు అడిగే హక్కును చంద్రబాబు కోల్పోయారని అన్నారు. కూటమి కుట్రలను రాష్ట్ర ప్రజలు తిప్పికొట్టనున్నారని పేర్కొన్నారు.

ఓర్వలేకే దుష్ప్రచారం : సుధాకర్‌బాబు

జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం పేద ప్రజలకు రూ 2.75 లక్షల కోట్లను నేరుగా ప్రజలకు అందిస్తుంటే టిడిపి ఓర్వలేక సిటిజన్స్ ఫర్ డెమోక్రసి ఏర్పాటుచేసి దుష్ప్రచారం చేయిస్తోందని వైసిపి ఎమ్మెల్యే టిజెఆర్ సుధాకర్‌బాబు విమర్శించారు. చంద్రబాబు అధికారంలో వుంటే తమ అక్రమాలు బయటకు రావనే వారంతా జగన్ ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నారని విమర్శించారు. పదవిలో వున్నపుడు ఐఎఎస్ అధికారిగా పివి రమేష్ ప్రజలకు ఏం చేశారో చెప్పాలని డిమాండ్ చేశారు.

'ఉపాధి' బకాయిలు చెల్లించాలి

- పిఆర్ కమిషనరుకు వ్యకాస వినతి

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

ఉపాధి హామీ కూలీల పెండింగ్ బకాయిలను వెంటనే చెల్లించాలని, మున్సిపాలిటీల్లో కొత్తగా విలీనం చేసిన గ్రామాల్లో పనులు కల్పించాలని ప్రభుత్వాన్ని ఎపి వ్యవసాయ కార్మిక సంఘం డిమాండ్ చేసింది. ఈ మేరకు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి వెంకటేశ్వర్లు నేతృత్వంలోని ప్రతినిధుల బృందం పంచాయతీరాజ్ కమిషనరు కన్నబాబును కలిసి మంగళవారం వినతిపత్రం సమర్పించారు. మార్చి, ఏప్రిల్ నెలలకు సంబంధించి సుమారు రూ.208 కోట్లు ఉపాధి హామీ బకాయిలున్నాయని పేర్కొన్నారు. వేసవిలో 40 శాతం వేసవి అలవెన్స్ ఇవ్వాలని, ఏజెన్సీ గిరిజనులకు ఐటిడిఎ ద్వారా అదనపు పనిదినాలు, వేతనాలివ్వాలని కోరారు. భూగర్భ జలాలు పెంచే పనులకు, చెరువులు, పంట కాల్వలు పూడిక తీసే పనులకు ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వాలని, చిన్న, సన్నకారు రైతుల భూముల అభివృద్ధి కోసం, ఉపాధి కూలీల ద్వారా చేయించే పనులకు ప్రాధాన్యతనివ్వాలని, క్షేత్రస్థాయి మేట్లకు స్మార్ట్ ఫోన్, రూ.5 వేలు పారితోషికం ఇవ్వాలని, యంత్రాలు, కాంట్రాక్టు పద్ధతి రద్దు చేయాలని కోరారు. పనిచేసే చోట కనీస సౌకర్యాలైన టెంటు, నీళ్లు, మెడికల్ కిట్ ఇవ్వాలని, పని ప్రదేశంలో చనిపోయిన వారికి రూ.10 లక్షలు ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని వినతిపత్రం ద్వారా విజ్ఞప్తి చేశారు. ఆన్‌లైన్ మస్టర్ రద్దు చేసి, పాత పద్ధతిని అమలు చేయాలని, ప్రతివారం పే స్లిప్స్ ఇవ్వాలని కోరారు.

అడ్డం తిరిగిన జగన్ గులకరాయి కథ

- టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు వర్ల రామయ్య

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

సిఎం జగన్‌మోహన్‌రెడ్డి గులకరాయి కథ అడ్డం తిరిగిందని, ఆయన ఆడే డ్రామా పూర్తికాకముందే ఎదురుతిరిగి, అందులోని నటులు అభాసుపాలయ్యారని టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు వర్ల రామయ్య ఎద్దేవా చేశారు. మంగళగిరిలోని టిడిపి కార్యాలయంలో మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. వైసిపి ఆడిన డ్రామా వారికే ఎదురుతిరిగిందన్నారు. ఇద్దరికీ తగిలిన ఒకే రాయి.. కింద పడకుండా ఎటోపోవడం ఆశ్చర్యంగా ఉందన్నారు. గతంలో చిన్న కోడి కత్తితో గుచ్చారని ఐదేళ్లపాటు ఒక అమాయకుడిని జైల్లో పెట్టించిన ఘనత జగన్‌దేనని విమర్శించారు. ఈ గులకరాయి డ్రామాలో విజయవాడ సిపి క్రాంతి రాణా టాటా ఒక అమాయకుడిని బలి చేయబోతున్నారని, జగన్ అధికార దాహానికి మరో అమాయకుడు జైలుపాలు కాబోతున్నారని ఆరోపించారు.

తీర ప్రాంతాన్ని దోచుకుంటోన్న వైసిపి : ఆనం

ఆంధ్రప్రదేశ్‌లో 974 కిలోమీటర్ల మేర ఉన్న సువిశాలమైన సముద్ర తీరాన్ని రాష్ట్ర అభివృద్ధికి ఉపయోగించి గేట్ వే ఆఫ్ ఇండియాగా మార్చడానికి టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు కృషి చేస్తే.. జె గ్యాంగ్ దాన్ని గేట్ వే ఆఫ్ జగన్‌గా మార్చారని టిడిపి అధికార ప్రతినిధి ఆనం వెంకట రమణారెడ్డి ఆరోపించారు. జగన్ ఆ సీ పోర్టులో షేర్లు కొట్టేసేందుకు కుట్రలు చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అత్యంత కీలకమైన పోర్టులను విజయసాయిరెడ్డికి అప్పగించడం దేశ రహస్యాలను 420 చేతిలో పెట్టడం అవుతుందని, ఇది దేశ భద్రతకు సంబంధించిన అంశమని అన్నారు.

కొత్త సర్వీస్‌కు స్వాగతం పలుకుతున్న అధికారులు

గన్నవరం- హైదరాబాద్‌కు ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్ సర్వీసు ప్రారంభం

ప్రజాశక్తి-గన్నవరం

గన్నవరం నుంచి హైదరాబాద్‌కు ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్ నూతన సర్వీసు మంగళవారం ప్రారంభమైంది. 178 సీట్ల సామర్థ్యం కలిగిన బోయింగ్ 737-800 విమానం ఇక నుంచి ప్రతి రోజూ హైదరాబాద్ నుంచి ఉదయం 6:30 గంటలకు బయలుదేరి 7:25 గంటలకు గన్నవరం చేరుతుంది. 8.30 గంటలకు గన్నవరం నుంచి బయలుదేరి హైదరాబాద్ వెళుతుంది. ఈ నూతన సర్వీస్‌కు ఎయిర్ పోర్ట్ డైరెక్టర్ యం.లక్ష్మీకాంతరెడ్డి, ఎయిర్ ఇండియా స్టేషన్ మేనేజర్ పార్థసారథి, ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్ మేనేజర్ సుబ్రహ్మణ్యేశ్వర్, పోలీస్ అధికారులు స్వాగతం పలికారు. ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్ ఆఫీసులో కేక్ కట్ చేసి ప్రయాణికులకు టికెట్లు అందజేశారు. ఈ సందర్భంగా లక్ష్మీకాంత రెడ్డి మాట్లాడుతూ విమానాశ్రయానికి మరిన్ని నూతన సర్వీసులు రావడానికి అవకాశం ఉందని తెలిపారు. న్యూ టెర్మినల్ ప్రారంభమైన తర్వాత ఇతర దేశాలకు సర్వీసులు వస్తాయన్నారు. ప్రయాణికుల ఆదరణ ఎంతో మెండుగా ఉంటుందని తెలిపారు.

గిరిజన హక్కులను కాలరాస్తున్న మోడీ

- జిఒ 3పై వైసిపి ప్రభుత్వం నిర్లక్ష్యం
- ఇండియా వేదిక అభ్యర్థులను గెలిపించండి
- సిపిఎం అరకు ఎంపి అభ్యర్థి అప్పలనర్స
- ర్యాలీలో పాల్గొన్న సిపిఎం, సిపిఐ, కాంగ్రెస్ నాయకులు

సాలూరులో ర్యాలీ నిర్వహిస్తున్న సిపిఎం అభ్యర్థి అప్పలనర్స, సిపిఐ, కాంగ్రెస్ నాయకులు, గిరిజనులు

ప్రజాశక్తి-సాలూరు, బలిజిపేట (పార్వతీపురం మన్యం జిల్లా)

కేంద్రంలోని మోడీ ప్రభుత్వం గిరిజన హక్కులను కాలరాస్తుంటే రాష్ట్రంలోని అధికార, ప్రతిపక్ష పార్టీలు దానికి మద్దతునిస్తున్నాయని సిపిఎం అరకు పార్లమెంట్ అభ్యర్థి పాచిపెంట అప్పలనర్స అన్నారు. పార్వతీపురం మన్యం జిల్లాలోని సాలూరు, బలిజిపేటలో మంగళవారం ఆయన ఎన్నికల ప్రచారం చేశారు. సాలూరులో సిపిఎం, సిపిఐ, కాంగ్రెస్ నాయకులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. గాంధీనగర్‌లో అప్పలనర్సకు మహిళలు హారతి ఇచ్చి స్వాగతం పలికారు. అనంతరం సాలూరు రాజేశ్వరరావు పార్కులో గిరిజన సంఘం జిల్లా గౌరవాధ్యక్షులు సీదరపు అప్పారావు అధ్యక్షతన జరిగిన సభలో అప్పలనర్స మాట్లాడారు. రాష్ట్రంలో, దేశంలో అతిపెద్ద నియోజకవర్గమైన అరకు గత 70 ఏళ్లగా వెనుకబడి ఉందన్నారు. ఈ నియోజకవర్గం పట్ల ఇంతవరకు ఎన్నికైన ఎంపిలు, ఎమ్మెల్యేలు తీవ్ర నిర్లక్ష్యం చేశారని తెలిపారు. గిరిజన యూనివర్సిటీని ఏజెన్సీ ప్రాంతంలో ఏర్పాటు చేస్తామని చెప్పి మైదానం ప్రాంతంలో ఏర్పాటు చేయడమంటే గిరిజనులకు ఉన్నత విద్యను దూరం చేయడమేనని అన్నారు. సాలూరులో ఉన్న ప్రభుత్వ ఐటిఐ కళాశాలకు సొంత భవనం లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. పట్టణంలో గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలను ఏర్పాటు చేయకపోవడం అన్యాయమన్నారు. పార్వతీపురం, అరకులో వైద్య కళాశాలలను నెలకొల్పాలని డిమాండ్ చేశారు. గిరిజనాభివృద్ధికి వైసిపి ప్రభుత్వ హయాంలో ఏ విధమైన ప్రణాళికా లేదని విమర్శించారు. జిఒ 3ను కేంద్ర ప్రభుత్వం రద్దు చేస్తే వైసిపి గిరిజన ఎమ్మెల్యేలు అసెంబ్లీలో నోరుమెదపకపోవడం దారుణమన్నారు. నా ఆదివాసీలంటూ సంబోధిస్తోన్న ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి గిరిజనులకు డిప్యూటీ సిఎం, ఎస్‌టి కమిషన్ చైర్మన్ పదవులివ్వడం తప్ప ఏం చేశారని ప్రశ్నించారు. సంక్షేమం పేరుతో అభివృద్ధి పనులను పూర్తిగా నిర్లక్ష్యం చేశారన్నారు. ఆంధ్ర, ఒడిశా రాష్ట్రాల మధ్య నలుగుతున్న కొటియా గ్రామాల వ్యవహారంలో రెండు రాష్ట్రాల ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని వివరించారు. రానున్న ఎన్నికల్లో ఇండియా వేదిక ఎంపి, ఎమ్మెల్యే అభ్యర్థులను గెలిపించాలని కోరారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కె.సుబ్బరావమ్మ మాట్లాడుతూ మాజీ సిఎం చంద్రబాబు నాయుడు తనపై ఉన్న కేసుల నుంచి బయటపడేందుకు బిజెపి పొత్తు కోసం పాకులాడారని విమర్శించారు. బ్యాంకులను మోసం చేసిన మాజీ ఎంపి కొత్తపల్లి గీత అరకు ఎంపి అభ్యర్థిగా పోటీ చేస్తున్నారని తెలిపారు. ఉన్నత విద్యావంతుడు, యువకుడైన అప్పలనర్సను ఎంపిగా గెలిపించాలని కోరారు. కురుపాం మండలంలోని ఏగులవాడ, నీలకంఠాపురం, పొడి పంచాయతీల్లో సిపిఎం అభ్యర్థి మండంగి రమణ, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కోలక అవినాష్ ప్రచారం చేపట్టారు. గిరిజనులను కలిసి సిపిఎంను గెలిపించుకోవాల్సిన ప్రాధాన్యతను వివరించారు.

ఘోర రోడ్డు ప్రమాదం

- ఐదుగురు వలస కార్మికులు దుర్మరణం

ప్రజాశక్తి-బిట్రగుంట

శ్రీరామనవమి సామగ్రి కొనేందుకు వెళుతుండగా ఐదుగురు వలస కార్మికులు దుర్మరణం చెందారు. ఆగి ఉన్న లారీని కారు ఢీకొట్టడంతో ఈ ఘోర ప్రమాదం జరిగింది. ఈ ఘటన నెల్లూరు జిల్లా బోగోలు మండలం మంగమూరు రోడ్డులో జాతీయ రహదారిపై మంగళవారం చోటుచేసుకుంది. పోలీసుల తెలిపిన వివరాల మేరకు.. నెల్లూరు జిల్లా జలదంకి మండలం చామదల గ్రామ ఎస్‌సి కాలనీకి చెందిన ఒకే కుటుంబ సభ్యులు గంట రమణమ్మ, దావులూరి శ్రీనివాసులు, దావులూరి వరలక్ష్మి, గంటా నీలిమ, గంట నందూరు వలస కార్మికులుగా హైదరాబాద్‌లో ఉంటున్నారు. శ్రీరామనవమి పండుగ సందర్భంగా సొంత ఊరు చామదలకు వచ్చారు. పండగ సామగ్రి కొనేందుకు వారు కారులో కావలికి బయలుదేరారు. బోగోలు నుంచి కావలికి వెళుతుండగా ముంగమూరు రోడ్డు వద్ద ఆగి ఉన్న లారీని కారు అతివేగంగా ఢీకొంది. దీంతో కారు ముందు భాగం లారీ వెనక భాగంలో ఇరుక్కుపోయింది. కారులో ఉన్న ఐదుగురి తలలకు తీవ్ర గాయాలవడంతో అక్కడికక్కడే వారు మృతి చెందారు. సంఘటన స్థలానికి కావలి డిఎస్‌పి వెంకటరమణ, రూరల్ సిఐ నాగభూషణం, శ్రీనివాసులు చేరుకొని పరిశీలించారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం కావలి ప్రభుత్వాస్పత్రికి తరలించారు. కేసు దర్యాప్తు చేస్తున్నారు.

కారులో ఇరుక్కుపోయిన మృతదేహాలను తీస్తున్న దృశ్యం

ధర్నా చేస్తున్న బిఎస్ఎన్ఎల్ ఉద్యోగులు

బిఎస్ఎన్ఎల్‌ను నీరుగార్చే కుట్ర

- ఉద్యోగుల ధర్నా

ప్రజాశక్తి - శ్రీకాకుళం అర్బన్

బిఎస్ఎన్ఎల్‌ను నీరుగార్చేందుకు కేంద్రం ప్రభుత్వం కుట్ర చేస్తోందని, సంస్థను పరిరక్షించాలని డిమాండ్ చేస్తూ బిఎస్ఎన్ఎల్ ఎంప్లాయీస్ యూనియన్ ఆధ్వర్యంలో మంగళవారం శ్రీకాకుళం సంచార భవన్ వద్ద ఉద్యోగులు ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా యూనియన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మాతల గోవర్ధనరావు, పోలాకి వెంకటరావు మాట్లాడుతూ కార్పొరేట్, ప్రయివేటు కంపెనీలు దేశవ్యాప్తంగా 5జి సేవలతో పెద్దఎత్తున వ్యాపారాభివృద్ధిని పెంచుకుంటున్నా, బిఎస్ఎన్ఎల్ యాజమాన్యం మాత్రం నాలుగేళ్లుగా అందుబాటులోకి తెచ్చిన 4జి సేవలను విస్తృతం చేయడంలేదని విమర్శించారు. వినియోగదారులకు పూర్తిస్థాయిలో సేవలందించే సామర్థ్యం ఉన్నా అందించకపోవడంతో ప్రతినెలా లక్షలాది కనెక్షన్లు జియో, ఎయిర్‌టెల్ ఇతర సంస్థలకు వెళ్తున్నాయని తెలిపారు. బిఎస్ఎన్ఎల్ సంస్థకు 4జి, 5జి సేవలు అందించేందుకు అవసరమైన యాంత్రీకరణ చేపట్టాలని డిమాండ్ చేశారు. లేకుంటే రానున్న రోజుల్లో ఆందోళన తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు అభిమన్యు, లక్ష్మి, అరుణ, చరణ్, ఢిల్లీశ్వరరావు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

బాలికపై సామూహిక అత్యాచారం

ప్రజాశక్తి - అవనిగడ్డ (కృష్ణా జిల్లా)

కృష్ణా జిల్లా అవనిగడ్డలో దారుణం చోటుచేసుకుంది. కబడ్డీ క్రీడలో మెలకువలు నేర్పుతామని చెప్పి ఓ దళిత బాలికపై ముగ్గురు దుండగులు సామూహిక అత్యాచారానికి పాల్పడ్డారు. ఈ సంఘటన మంగళవారం ఆలస్యంగా వెలుగు చూసింది. అవనిగడ్డ 8వ వార్డుకు చెందిన బాలిక (16) ప్రభుత్వ ఉన్నత బాలికల పాఠశాలలో పదో తరగతి పూర్తి చేసింది. కబడ్డీపై మక్కువతో ప్రాక్టీస్ చేస్తూ ఉండేది. ఈ నేపథ్యంలో ఆటల్లో శిక్షణ ఇచ్చే పేరుతో అవనిగడ్డకు చెందిన తోకల పవన్ కుమార్ (ఆర్నాల్డ్), దోజేంద్ర విష్ణు, పడమటి కొండలరావు ఆ బాలికకు మాయమాటలు చెప్పారు. ఆమెను గదికి తీసుకెళ్లి మూడు రోజులపాటు అత్యాచారానికి పాల్పడ్డారు. అత్యాచారం సమయంలో వీడియోలు తీసి ఎవరికైనా చెబితే వీటిని బయటపెడతామని బాలికను భయపెట్టారు. ఈ విషయాన్ని బాధితురాలు తన తల్లి దృష్టికి తీసుకెళ్లింది. బాలిక కుటుంబ సభ్యులు అవనిగడ్డ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. డిఎస్‌పి పి.మురళీధర్ ఆదేశాల మేరకు సిఐ త్రినాథ్, ఎస్ఐ రమేష్ బాబు నిందితులను అదుపులోకి తీసుకున్నారు. బాలికను వైద్య పరీక్షల నిమిత్తం మచిలీపట్నం ప్రభుత్వాస్పత్రికి తరలించారు. కేసు విచారణలో ఉందని పోలీసులు తెలిపారు.

'వివేకా' హత్య కేసులో నా పాత్ర లేదు

- న్యాయవ్యవస్థపై విశ్వాసం ఉంది : ఎంపి అవినాష్

ప్రజాశక్తి - కడప

మాట్లాడుతున్న ఎంపి వైఎస్ అవినాష్ రెడ్డి

వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసులో తన పాత్ర లేదని కడప ఎంపి వైఎస్ అవినాష్‌రెడ్డి అన్నారు. కడప జిల్లా ఆలంఖాన్‌పల్లిలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. న్యాయవ్యవస్థపై తనకు సంపూర్ణ విశ్వాసం ఉందని చెప్పారు. ఎవరు ఎన్ని అసత్య ఆరోపణలు చేసినా, నిందారోపణలు మోపినా నిజం నిలకడ మీద తెలుస్తుందన్నారు. తన సోదరీమణులు సునీత, షర్మిలాలు ఏ విధంగా తనపై నిందలు మోపుతారని ప్రశ్నించారు. చంద్రబాబు కుట్రల్లో పడి వారు ఇలా ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు. వివేకా హత్య కేసులో పూర్తిగా తప్పుడు విచారణ జరుగుతోందని ఆరోపించారు. హత్య జరిగిన రోజు లోకల్ సిఐకు తానే ఫోన్ చేసి చెప్పానన్నారు. నలుగురు నిందితులూ వివేకాకు సన్నిహితులే అని చెప్పారు. గూగుల్ టెక్ ఓవర్‌పై గూగులే నిర్ధారణ చేయలేకపోతోందని తెలిపారు. దస్తగిరి ఎవరో చెప్పిన నిందలను నమ్మి తమపై ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు.

బిజెపికి ఒకరు తొత్తు.. మరొకరు పొత్తు

- హోదా, పోలవరం, ఉక్కు కర్మాగారం ఊసే లేదు
- బస్సుయాత్రలో వైఎస్.షర్మిల

పీలేరులో బస్సుయాత్రలో మాట్లాడుతున్న వైఎస్.షర్మిల

ప్రజాశక్తి-పీలేరు/మదనపల్లె (అన్నమయ్య జిల్లా)

రాష్ట్రంలో వైసిపి, టిడిపిలు తమ స్వలాభం కోసం బిజెపికి ఒకరు తొత్తుగా మారితే, మరొకరు పొత్తుగా నడుపుతున్నారని జగన్, చంద్రబాబులను ఉద్దేశించి పిసిసి అధ్యక్షులు వైఎస్ షర్మిల విమర్శించారు. అన్నమయ్య జిల్లా పీలేరు, వాల్మీకిపురం, మదనపల్లె, తంబళ్లపల్లెలో మంగళవారం ఆమె బస్సుయాత్ర చేపట్టారు. ఈ సందర్భంగా పలుచోట్ల షర్మిల మాట్లాడుతూ.. అన్నదాతలు అతివృష్టి, అనావృష్టితో అల్లాడుతున్నారన్నారు. రాష్ట్ర విభజన తర్వాత ముఖ్యమంత్రిగా అధికారం చేపట్టిన చంద్రబాబునాయుడు.. అమరావతిని సింగపూర్ స్థాయిలో రాజధానిగా తీర్చిదిద్దుతానని చెప్పారని, తరువాత అధికారంలోకి వచ్చిన జగన్ మూడు రాజధానులు పెడతామంటూ రాజధాని లేని రాష్ట్రంగా చేశారని విమర్శించారు. ఫలితంగా రాష్ట్రం అన్ని రంగాల్లోనూ వెనుకబడిందని తెలిపారు. మాజీ ముఖ్యమంత్రి రాజశేఖర్‌రెడ్డి.. చౌక దుకాణాల ద్వారా ప్రజలకు 11 రకాల నిత్యావసర సరుకులు ఇస్తే, ప్రస్తుత ప్రభుత్వం బియ్యం, చక్కెర మాత్రం ఇస్తూ చేతులు దులుపుకుంటోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. నాలుగుసార్లు ఆర్‌టిసి ఛార్జీలు, ఏడుసార్లు విద్యుత్ ఛార్జీలు పెంచి సామాన్య ప్రజల బతుకులను భారంగా మార్చిందని మండిపడ్డారు. ఐదేళ్ల వైసిపి పాలనలో పోలవరం కానీ, కడప స్టీల్ ప్లాంట్ గురించి కానీ పట్టించుకోలేదని వివరించారు. గత ఎన్నికల్లో వైసిపి ఇచ్చిన హామీ మేరకు పీలేరులో కోల్డ్‌స్టోరేజ్ కానీ, టమోటా ప్రాసెసింగ్ యూనిట్ కానీ ఏర్పాటు చేయలేదని విమర్శించారు. ఈ ఎన్నికల్లో ప్రజలు ఆలోచించి ఓటు వేయాలని కోరారు. సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు నజీర్ అహ్మద్, గాజుల భాస్కర్, శ్రీ వర్ధన్ చౌదరి, అమృత తేజ పాల్గొన్నారు.

మీ ఓటు ఐదేళ్ల భవిష్యత్తు

- బాబు అభివృద్ధి బోగస్... ఆయన వస్తే వ్యవస్థలు, సంక్షేమం రద్దు
- పవన్ పెళ్లిళ్లపై మరోసారి విమర్శలు
- చంద్రబాబు మోసాలు, పేదల మధ్య సాగుతున్న యుద్ధమే ఈ ఎన్నికలు
- భీమవరం 'మేమంతా సిద్ధం' సభలో సిఎం జగన్

రోడ్‌షోలో ప్రజలకు అభివాదం చేస్తున్న జగన్‌మోహన్‌రెడ్డి

ప్రజాశక్తి - ఏలూరు ప్రతినిధి

ప్రస్తుత ఎన్నికలు ఎంపి, ఎమ్మెల్యేల ఎన్నికలే కాదని, మీ తలరాతను మారుస్తూ ఐదేళ్ల భవిష్యత్‌ను నిర్ణయించే ఎన్నికలని ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి అన్నారు. ఏలూరు, పశ్చిమ గోదావరి జిల్లాల్లో జగన్ బస్సు యాత్ర మంగళవారం కొనసాగింది. ఏలూరు జిల్లా ఉంగుటూరు మండలం నారాయణపురం నుంచి పశ్చిమగోదావరి జిల్లా భీమవరం వరకు దాదాపు 37 కిలో మీటర్లు బస్సు యాత్ర కొనసాగింది. అనంతరం భీమవరంలో జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ పేదల రాజ్యాన్ని ధ్వంసం చేసేందుకు మోసాలు, కుట్రలతో చంద్రబాబు కూటమి ఎన్నికల్లోకి దిగిందని, అడ్డుకునేందుకు మీరు సిద్ధమా అంటూ జనాలను ప్రశ్నించారు. చంద్రబాబు అధికారంలోకి వస్తే సచివాలయ వ్యవస్థ, విలేజ్ క్లినిక్‌లు, రైతు భరోసా కేంద్రాలు వంటి వ్యవస్థలతోపాటు అవ్వాతాతలకు ఇచ్చే పెన్షన్, రైతులకు అందించే రైతు భరోసా, అక్కాచెల్లెమ్మల అభున్నతి కోసం ప్రవేశపెట్టిన ఎన్నో పథకాలు నిలిచిపోతాయన్నారు. 58 నెలల పాలనలో రూ.2.75 లక్షల కోట్లు వివిధ పథకాలు, స్కీమ్‌ల పేరుతో అందుకున్న కుటుంబాలన్నీ ఆలోచించి ఓటు వేయాలని కోరారు. ఇద్దరు వ్యక్తులు, రెండు పార్టీల మధ్య జరుగుతున్న ఎన్నికలు కాదని, పేదల ప్రయోజనాలకు, పెత్తందార్లకు మధ్య జరుగుతున్న యుద్ధమని అన్నారు. జగన్ ఒక్కడే అని, బాబు పది మంది సేనలతో వస్తున్నారని తెలిపారు. వారు ఎక్కుపెట్టే బాణాలు తగిలేది జగన్‌కు కాదని, పేదలకిచ్చే పథకాలపైనని ఆలోచన చేయాలన్నారు. 2014 ఎన్నికల్లో చంద్రబాబు ఇచ్చిన ఏ ఒక్క హామీ అమలు కాలేదంటూ చదివి వినిపించారు. 58 నెలల పాలనలో 17 మెడికల్ కాలేజీలు, 4 సి పోర్టులు, 10 ఫిషింగ్ హార్బర్లు, 6 ఫిష్ ల్యాండ్స్, 26 జిల్లాల ఏర్పాటు, నాడు-నేడు వంటి అనేక పనులు జరిగాయని, జరుగుతున్నాయని తెలిపారు. దేశంలో అభివృద్ధి చెందిన రాష్ట్రంగా మనం ఐదవ స్థానంలో ఉందని వివరించారు. బాబు అభివృద్ధి అంతా బోగస్ గ్రాఫిక్స్ అని ఎద్దేవా చేశారు. 2014లో ఇదే కూటమి పోటీ చేసి ప్రత్యేక హోదా ఇచ్చిందా, తెచ్చిందా? అంటూ ప్రశ్నించారు. చంద్రబాబు పేరు చెబితే అబద్ధాలు, కుట్రలు గుర్తుకొస్తాయన్నారు. దత్తపుత్రుడు ముందు నాలుగైదేళ్లకు ఒకసారి కార్లు మార్చినట్లు భార్యలు మారుస్తారని, ఇప్పుడే అదే రీతిలో నియోజకవర్గాలు మార్చేస్తున్నారని, అడిగితే ఆయనకు బిపి పెరుగుతుందని విమర్శించారు. వాళ్ల తప్పులను ప్రశ్నిస్తే చంద్రబాబుకు, దత్తపుత్రుడికి, చంద్రబాబు వదినకు, ఆయన బాజాభజంత్రీలు పూనకం వచ్చినట్లు రెచ్చిపోతారన్నారు. పశ్చిమ గోదావరి జిల్లాలోని ఎంపి, ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల అభ్యర్థులను పరిచయం చేసి అందరికి ఓటు వేయాలంటూ జనాలను జగన్ అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు కొట్టు సత్యనారాయణ, కారుమూరి నాగేశ్వరరావు, మాజీ మంత్రి రంగనాథరాజు, నేతలు, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం రోడ్‌షోగా పిప్పర, దువ్వ మీదుగా తేతలి చేరుకుని రాత్రి బస చేశారు. బుధవారం శ్రీరామ నవమి కావడంతో బస్సు యాత్రకు విరామం ప్రకటించారు. గురువారం ఉదయం యాత్ర మళ్లీ ప్రారంభం కానుంది. అయితే, షెడ్యూల్ ప్రకారం జగన్ తణుకు, పెరవలి మీదుగా తూర్పుగోదావరి జిల్లా ఈతకోట చేరుకుని రాత్రి బస చేయాల్సి ఉంది. తణుకు నియోజకవర్గంలో కొందరు ముఖ్య నేతలు వైసిపిని వీడి టిడిపిలో చేరేందుకు సిద్ధమయ్యారనే సమాచారంతో వారిని బుజ్జగించేందుకు జగన్ తణుకు శివారులోని తేతలిలో బస చేసినట్లు ప్రచారం సాగింది.

చమురు ధరల మంట..!

- 90 డాలర్లు దాటిన బ్యారెల్ ధర
- పశ్చిమాసియాలో యుద్ధ ఆందోళనల ఎఫెక్ట్
- 100కు చేరొచ్చని అంచనా

న్యూఢిల్లీ : పశ్చిమాసియాలో నెలకొన్న యుద్ధ ఆందోళనలు చమురు ధరలకు ఆజ్యం పోస్తోంది. ఈ ఉద్రిక్తతల ప్రభావం భారత్‌పై భారీగానే ఉండొచ్చని తెలుస్తోంది. ఫ్యూచర్ మార్కెట్‌లో మంగళవారం బ్యారెల్ చమురుపై 0.5 శాతం పెరిగి 90.58 డాలర్లకు చేరింది. ఇరాన్-ఇజ్రాయెల్ మధ్య నెలకొన్న ఆందోళనతో భారత్‌లో పెట్రోల్, డీజిల్, వంటగ్యాస్ ఇతరత్రా ఇంధనాల ధరలు పెరగొచ్చని నిపుణులు అంచనా వేస్తున్నారు. దేశ ఇంధన అవసరాలు దాదాపు 80 శాతం దిగుమతుల ద్వారానే సమకూర్చుకుంటున్న విషయం తెలిసిందే.

ప్రస్తుతం ఇరాన్, ఇజ్రాయెల్ మధ్య పెరుగుతున్న ఆందోళనలు గ్లోబల్ మార్కెట్‌లో చమురు ధరల పెరుగుదలకు కారణం కానుందని నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దేశీయంగా ఇంధన ధరలు ఎగిసిపడనున్నాయని హెచ్చరిస్తున్నారు. ఇజ్రాయెల్‌పై ఇరాన్ ప్రతీకార దాడులు చేసింది. దీనికి ఇజ్రాయెల్ స్పందించే తీరును బట్టి గ్లోబల్ మార్కెట్లు నడుస్తాయని అంటున్నారు. యుద్ధ మేఘాలతో రెండేళ్లలో ఎప్పుడూ లేనంతగా ముడి చమురు ధరలు పెరిగాయి.

హార్మూజ్ జలసంధి ద్వారా జరిగే రవాణాకు అంతరాయం ఏర్పడితే గ్లోబల్ మార్కెట్‌లో చమురు ధరలు మరింత ఎగిసిపడొచ్చని అంచనా వేస్తున్నారు. ఒమన్, ఇరాన్ మధ్య ఉన్న ఈ జలసంధి ద్వారానే 20 శాతం ప్రపంచ ముడి చమురు సరఫరా అవుతుంది. ఇప్పటికే ఇజ్రాయెల్‌తో సంబంధాలున్న ఓ వాణిజ్య నౌకను ఈ జలసంధిలో ఇరాన్ అడ్డుకున్న విషయం తెలిసిందే. ఒపెక్ కూటమి సభ్యదేశాలైన సౌదీ అరేబియా, ఇరాన్, యుఎఇ, కువైట్ ,ఇరాక్‌ల నుంచి ఈ జలసంధి ద్వారానే పెద్ద ఎత్తున చమురు రవాణా జరుగుతుంది. మిడిల్ ఈస్ట్ దేశాల నుంచి అధిక చమురును దిగుమతి చేసుకుంటున్న దేశాల్లో భారత్ టాప్‌లో ఉంది. ఇరాన్, ఇజ్రాయెల్ మధ్య ఉద్రిక్తతలు ఇలాగే కొనసాగితే బ్యారెల్ ముడి చమురు ధర 100 డాలర్లకు చేరొచ్చని నిపుణులు అంచనా వేస్తున్నారు. ఎన్నికల నేపథ్యంలో గత కొన్ని నెలలుగా మోడీ సర్కార్ చమురు ధరల పెంపును నిలిపివేసిందనే బహిరంగ విమర్శలున్నాయి. ప్రస్తుత లోకసభ ఎన్నికల్లో మళ్లీ బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వస్తే పెట్రోల్, డీజిల్, వంటగ్యాస్ ధరలు పెరగడం ఖాయమేనని నిపుణులు భావిస్తున్నారు.

బంగారం కొనలేరు..!

- రూ.74వేలు దాటిన పసిడి

న్యూఢిల్లీ : వరుసగా అమాంతం పెరుగుతున్న బంగారం ధరలతో సామాన్యులు కొనలేని పరిస్థితి నెలకొంది. మంగళవారం న్యూఢిల్లీ బులియన్ మార్కెట్‌లో 24 క్యారెట్ల స్వచ్ఛత కలిగిన 10 గ్రాముల బంగారంపై రూ.980 ఎగిసి రూ.74,280కి చేరింది. దీనికి మూడు శాతం జిఎస్‌టి అదనం. గుడ్ రిటర్న్ ప్రకారం.. 22 క్యారెట్లపై రూ.900 పెరిగి రూ.68,100గా చోటు చేసుకుంది. కిలో వెండిపై రూ.1,000 పెరిగి రూ.87వేలుగా పలికింది. హైదరాబాద్ మార్కెట్‌లో 24 క్యారెట్ల పసిడి ధర రూ.74,100గా, 22 క్యారెట్ల ధర రూ.67,950గా నమోదయ్యింది. పసిడి ధర రోజు రోజుకు సరికొత్త రికార్డులను నమోదు చేస్తోంది. అంతర్జాతీయ మార్కెట్లలో డిమాండ్ నేపథ్యంలో దేశీయ మార్కెట్లలో తీవ్ర ప్రభావం పడుతుంది. ఇజ్రాయెల్-ఇరాన్ మధ్య పెరుగుతున్న భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతల నేపథ్యంలో ప్రపంచవ్యాప్తంగా మదుపరులు బంగారంపై పెట్టుబడులకు ఆసక్తి చూపడంతో ఆ లోహానికి డిమాండ్ నెలకొంది. అంతర్జాతీయ మార్కెట్‌లో స్పాట్ బంగారం ఔన్స్‌కు 2,385.35 డాలర్లుగా నమోదవుతోంది. రాబోయే ఆరు నెలల నుంచి ఏడాదిన్నర వరకు బంగారం ఔన్స్‌కు 3వేల డాలర్ల మార్క్‌ను దాట వచ్చని మార్కెట్ వర్గాలు అంచనా వేస్తున్నాయి.

మార్కెట్లకు మూడో రోజూ నష్టాలు

ముంబయి : దేశీయ స్టాక్ మార్కెట్లు వరుసగా మూడో రోజూ నష్టాలు చవి చూశాయి. అమ్మకాల ఒత్తిడితో సెన్సెక్స్ 73వేల దిగువకు పడిపోయింది. గతవారం రికార్డు స్థాయిలో 75వేల మార్క్‌ను దాటిన విషయం తెలిసిందే. ఇజ్రాయెల్-ఇరాన్ మధ్య నెలకొన్న యుద్ధ ఆందోళనలు.. ప్రపంచ మార్కెట్లను ప్రభావితం చేస్తున్నాయి. ఈ క్రమంలోనే మంగళవారం బిఎస్ఇ సెన్సెక్స్ 456 పాయింట్ల నష్టంతో 72,944కు పరిమితమయ్యింది. ఎన్ఎస్ఇ నిఫ్టీ 125 పాయింట్లు పతనమై 22,148 వద్ద ముగిసింది. సెన్సెక్స్‌లో ఇన్ఫోసిస్, ఇండస్ ఇండ్ బ్యాంక్, విప్రో, బజాజ్ ఫిన్‌సర్వ్, హెచ్‌సిఎల్ టెక్నాలజీ షేర్లు ప్రధానంగా నష్టపోయాయి. టైటాన్, హిందుస్థాన్ యూనిలీవర్, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్, మారుతీ సుజుకీ, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్ లాభపడ్డాయి.

వైసిపి పాలనలో రాష్ట్రం అప్పులపాలు

'స్వర్ణాంధ్ర సాధికార యాత్ర'లో బాలకృష్ణ

ఎమ్మిగనూరులో మాట్లాడుతున్న బాలకృష్ణ

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు రూరల్ (కర్నూలు)

ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి రూ.పది లక్షల కోట్ల అప్పులు చేసి, రాష్ట్రాన్ని అప్పులపాలు చేశారని టిడిపి నాయకులు, హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ విమర్శించారు. ఓటు అనే ఆయుధంతో ఈ పాలనను సాగనంపాలని కోరారు. కర్నూలు జిల్లా ఎమ్మిగనూరు ప్రజలను తాను ఎప్పటికీ మర్చిపోలేనని, ఇక్కడ తన సినిమాలు అత్యధిక రోజులు ఆడాయని తెలిపారు. ఆయన చేపట్టిన 'స్వర్ణాంధ్ర సాధికార యాత్ర' ఎమ్మిగనూరు మండలం ఎర్రకోట, శివ సర్కిల్, సోమప్ప సర్కిల్, మార్కెట్ కమిటీ వరకూ సాగింది. ఆయా చోట్ల బాలకృష్ణ మాట్లాడుతూ.. నాడు తన తండ్రి ఎన్‌టి.రామారావు టిడిపిని స్థాపించి ప్రజలకు ఎన్నో సంక్షేమ పథకాలు అందించారని, తర్వాత చంద్రబాబు నాయుడు ఎన్నో సంస్కరణలు తెచ్చి గొప్ప పరిపాలన అందించారని అన్నారు. వైసిపి పాలనలో అందరూ కష్టాలు అనుభవించారని, ఈ పాలన పోవాలంటే ఓటు అనే ఆయుధాన్ని ఉపయోగించాలని ప్రజలను కోరారు. టిడిపి ఎమ్మిగనూరు ఎమ్మెల్యే అభ్యర్థి జయనాగేశ్వరరెడ్డి, కర్నూలు ఎంపి అభ్యర్థి పంచలింగాల నాగరాజును గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా అధ్యక్షులు పాలకుర్తి తిక్కారెడ్డి, ఎంపి సంజీవ్ కుమార్ పాల్గొన్నారు.

ధర్మవరంలో డ్రైవర్ దారుణహత్య

- ఆటో కిరాయి విషయంలో ఘర్షణ

ప్రజాశక్తి-ధర్మవరం టౌన్

శ్రీనివాసరెడ్డి (ఫైల్)

శ్రీ సత్యసాయి జిల్లా ధర్మవరం పట్టణ రైల్వే స్టేషన్ సమీపంలో డ్రైవర్ దారుణహత్యకు గుర య్యారు. ఇందుకు సంబంధించిన రెండవ పట్టణ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... ధర్మవరం పట్టణం తారకరామాపురానికి చెందిన శ్రీనివాసరెడ్డి (55) కారు డ్రైవర్‌గా వెళ్తూ కుటుంబాన్ని పోషిస్తున్నారు. ఈ నెల 14న మదనపల్లిలో ఉన్న తన కుమారుడు వద్దకు వెళ్లారు. తిరిగి 15న రాత్రి మదనపల్లి నుంచి రైలులో బయలుదేరారు. మంగళవారం తెల్లవారుజామున ధర్మవరం చేరుకున్నారు. రైల్వే స్టేషన్ నుంచి ఇంటికి వెళ్లేందుకు ఆటో కిరాయి మాట్లాడే క్రమంలో ఆటో డ్రైవర్ లోకేంద్రతో వాగ్వాదం చోటు చేసుకుంది. ఈ క్రమంలో లోకేంద్ర, అతని మిత్రుడు విష్ణువర్ధన్ కలిసి రాళ్లు, కర్రలతో పట్టణంలోని అంకాలమ్మ గుడి వద్ద శ్రీనివాసరెడ్డిపై దాడి చేశారు. దీంతో అతను మరణించారు. స్థానికులు గమనించి పోలీసులకు సమాచారం ఇచ్చారు. దర్యాప్తు చేపట్టిన పోలీసులు నిందితులిద్దరిని పట్టణంలోని కెహెచ్ డిగ్రీ కళాశాల వద్ద అదుపులోకి తీసుకున్నారు. హత్యకు ఉపయోగించిన రాళ్లు, కర్రలను స్వాధీనం చేసుకున్నారు. నిందితులిద్దరినీ రిమాండ్‌కు

తెలుగు రాష్ట్రాల్లో స్టోర్లను రెట్టింపు చేస్తాం

- ది స్లీప్ కో-ఫౌండర్ ప్రియాంక సలోట్ వెల్లడి
- హైదరాబాద్‌లో 75వ అవుట్‌లెట్ ప్రారంభం

హైదరాబాద్ : పరుపుల స్టార్టప్ కంపెనీ, కంఫర్ట్ టెక్ బ్రాండ్ ది స్లీప్ 2025 మార్చి ముగింపు నాటికి తెలుగు రాష్ట్రాల్లో రెట్టింపు స్టోర్లను ఏర్పాటు చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఆ సంస్థ 75వ నూతన అవుట్‌లెట్‌ను హైదరాబాద్‌లోని హిమాయత్‌నగర్‌లో ప్రారంభించింది. ఈ సందర్భంగా ది స్లీప్ కో-ఫౌండర్ ప్రియాంక సలోట్ మీడియాతో మాట్లాడుతూ.. ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో తమకు ప్రస్తుతం 12 స్టోర్లు ఉన్నాయన్నారు. ఏడాదిలో రెట్టింపు చేయాలని నిర్దేశించుకున్నామన్నారు. గతేడాది రూ.350 కోట్ల టర్నోవర్ సాధించామన్నారు. వచ్చే రెండు, మూడేళ్లలో రూ.1,000 కోట్ల రెవెన్యూ అంచనా వేస్తున్నామన్నారు. భారత్‌లో పరుపుల వ్యాపార మార్కెట్ రూ.16వేల కోట్లుగా ఉందని.. ఇందులో 6-7వేల కోట్లు సంఘటిత మార్కెట్ కలిగి ఉందన్నారు. కేవలం రెండు సంవత్సరాలలో ఆరు రెట్ల వృద్ధిని సాధించామన్నారు. 2024 చివరి నాటికి దేశవ్యాప్తంగా 150 పైగా స్టోర్‌లను ప్రారంభించాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. ఇప్పటి వరకు మూడు దఫాల్లో రూ.374 కోట్ల నిధులు సమీకరించామన్నారు.